అనియిట్లు సకలగుణాభిరామునకు

గురుతరరాజిల్ల కులభూషణునకు
ధరనెన్నఁదగు లింగధారుణీపతికి
నంకిత బుగను నే నార్యులు మెచ్చ
పొంకించి రచియింపఁ బూనినయట్టి
పరమసౌగంధిక పసవాపహరణ
సరససత్కృతికథా సరణి యొల్లసిన

End

విన్నవారల కెల్ల విభవసంపదలు
సన్నుతవస్త్రభూషణములుగల్గు
నెలమూఁడువానలు నెలకొని కురియు
బలుసస్యసంఘముల్ ఫలియించు నెపుడు
సురచిరకల్యాణశోభితంబగుచు
ధరణీజనము లెల్లఁ దనరుచుండుదురు.

(వి.వి.)—

సమగ్రము. వ్రాత తిన్ననిది తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు గ్రంథపాతము లక్కడక్కడ కలవు

ఇది క్రై 173 రున వర్ణితమైన గ్రంథమే. కృతిపతి వంశవిస్తార మిక్కడ సరిగాఁ జూపఁబడినది

R No 729

Paper 10¾ × 9¾ inches Foll 200 Lines, 20 in a page. Mode of writing, not good, full of mistakes and breaks off in many places' Good

Restored in 1924-25 from a MS of the Government Oriental MSS Library, Madras

Bound in two volumes Foll 154*b*, 136*b* and 200 are left blank

సురతాణీపరిణయము

SURATĀNĪPARINAYAMU

Same work as that described under R No 473 ante, from which the MS under notice was recopied For other particulars see under R No 473 ante

Complete

(వి-వి.)—

రెండు సంపుటములుగాఁ గలదు సమగ్రము వ్రాత మంచిది గాదు తప్పులు గ్రంథపాతములు గలవు శైథిల్యము లేదు

ఇది ఆర్ నె 473 రున వర్ణిత మయినదే. దానికిది ప్రతిక.

R No 730.

Paper $10\frac{3}{4} \times 9\frac{1}{4}$ inches Foll 72 Lines, 20 in a page Mode of writing, bad. Full of mistakes and breaks off in many places Good

Transcribed in 1924-25 from a MS of the Raja of Venkatagiri, Nellore district

కృష్ణార్జునసంవాదము.

KRSNĀRJUNASAMVĀDAMU

A Prabandha narrating the story of Gaya who offended Lord Krsna but sought protection from Arjuna As the MS under notice breaks off in many places and is without beginning or end, it is not possible to trace out the name of the author and the extent of the work

Incomplete

Beginning.

క. శ్రీ గంగాధరసన్నుత
సాగరజాహృదయ సదన సారస నయనా

End:

క. నా నేరము మది నెంచక
దానవమదభేది నీవు దయతోఁ గయుఁడౌ
ప్రాణములు కాచి ప్రోచితి
శ్రీనాథా పరమపురుష చిత్తజజనకా!

వ. అని బహుప్రకారంబుల నుతిచేసి తదనంతరంబు

(వి వి) —

అసమగ్రము వ్రాంత మంచిదిగాదు. తప్పులెక్కువ గ్రంథ పాతము లమితముగా నున్నవి శైథిల్యము లేదు.

గ్రంథపాతము లమితమగుటచేతను ఆద్యంతములు లేకపోవుటచేతను గ్రంథమాశ్వాసబంధము గలదిగాఁ గానరాకుండుటచేతను, కర్తృత్వాదికము గుర్తింపరాకున్నది గయోపాఖ్యానము కథ యిందు వర్ణితమయినది

R No 731

Paper 10¾ × 9¾ inches Foll 28 Lines, 20 in a page Mode of writing, not bad and free from mistakes and omissions Good

Restored in 1924–25 from a MS of the Government Oriental MSS Library, Madras

Fol 28 is left blank

నంజరాజచరిత్రము

NAÑJARĀJACARITRAMU

A prose rendering in Telugu of the Sanskrit work on poetics Nañjarajayasōbhūsana attributed to Nrsimhakavi alias Abhinava-kāldāsa of Ālūr The work is written in glorification of the Kannada king Nañjarāja (son of Vīrarāja) who was ruling at West Srirangam, now called by the name Seringapatam, situated on the banks of the river Kāvēri, near Mysore

Contains the Nātakōdāharana complete

Beginning:

శ్రీరంగపట్టణము ప్రభుత్వముచేసిన నంజరాజు చరిత్రము. శ్రీరంగపట్టణమని యొకపట్టణమనాదియమై కావేరితీరమందు ఉండెను. ఆ పట్టణమందు అనేకదినములనుండి బహుభాగ్యవంతుడున్ను భగవదనుగ్రహమునకు పాత్రుడున్ను అయిన నంజరాజనే రాజు ప్రభుత్వము చేస్తూ

R No 732.

Paper 10⅝ × 9¼ inches. Foll 52 Lines, 20 in a page Mode of writing, not good and not free from mistakes Breaks off in one place Good

Restored in 1924–25 from a MS of the Government Oriental MSS Library Madras

Foll 50*b*—52*b* are left blank

పలుకనిపద్మావతికథలు.

PALUKANIPADMĀVATIKATHALU

A story relating to the princess Palukani Padmākshi or Padmavati who was out-witted by the well-known king Vikramāditya and was given by him in marriage to a prince The story contains several minor stories and is written in homely Telugu

Complete

Beginning:

ఉజ్జయిని మహాకాళి అనేపట్నం వకటి ఇటువంటిపట్నం యేలే టటువంటి విక్రమార్క మహారాజు ఆరాజుకు భట్టియనే మంత్రి. రాజు నకు ప్రాణముగా ఉండబడ్డటువంటి బేతాళుడు ఇట్లా రాజ్యము చేసు కొనియుండగా ఆ పట్టణములో నారాయణ దీక్షితులనే బ్రాహ్మణుడు ఆ బ్రాహ్మణుడు కాశీయాత్రకుపోయి గంగా కావడి కట్టుకొని రాగాను విక్రమార్క మహారాజా కని ఆ బ్రాహ్మణునికి దండప్రణామములు చేసి అయ్యా నీవు పోయినటువంటి దేశములలో ఏమేమి దృశ్యములు కనివచ్చి తిరి అని రాజడుగగా ఆ బ్రాహ్మణుడు రాజుతో నిట్లనియె.

End

ఆ చిన్నదానికి నాకు వివాహము చేయిస్తే సరి, లేకపోతే నేను ప్రాణత్యాగము చేసెదనని చెప్పెను అప్పుడు విక్రమార్క మహారాజు పద్మాక్షినిచూచి ఈ రాజకొమారుని నీవు వివాహము చేసుకొనెదవా అని అడిగెను. మంచిది మీ మనస్సునకు సంతోషమైన ప్రకారము సేయు మని చెప్పెను. అప్పుడు విక్రమార్క మహారాజు ఆ శృంగారమన్మథు డనే రాజుకు వివాహముచేయవలెనని సకలమైన బంధువర్గాలను పిలి పించి మహా ఉచితముగా పందిలివేయించి ముత్యములు నవరత్నములతో శృంగారించి పలుకని పద్మాక్షి తల్లిదండ్రిని పిలిపించి వారికి సమ్మతిచేసి శృంగారమన్మథునికి పలుకనిపద్మాక్షికి నలుగు పెట్టి నడిపించే కృత్యములన్ని

నడిపించి శుభలగ్నమయిన వేళచూచి రాజు వివాహముహూర్తము సేయించి సకలమయిన రాజులకున్ను మహా ఉచితముగా విందులు సేయించి పంపిరి

(వి-వి)—

సముగ్రము. వ్రాంత మంచిదిగాదు తప్పులంతగా లేవు. శైథిల్యము లేదు గ్రంధపాత మొకటిచోటమాత్రము కలదు

పలుకని పద్మాక్షియను రాజకన్యను విక్రమార్కు మహారాజోడించి సేవకురాలినిగాఁజేసికొని యొక రాచకొమరునకిచ్చి వివాహాము చేయుటయను ప్రధానకధలో వింతలయిన యవాంతర కథలు గొన్ని యిందుఁ గలవు ఈ గ్రంధము వాడుక భాషలోనున్నది. కర్త తెలియరాఁడు.

R No 733.

Paper $10\frac{3}{4} \times 9\frac{3}{4}$ inches Foll 20 Lines, 20 in a page Mode of writing, good, but not free from mistakes Good

Transcribed in 1919–20 from a MS of M R Ry Kotikalapūdi Śivarāmadāsa Pantulugāru, Bobbili

Foll 19*b* and 20 are left blank

లోకచంద్రికటీక.

LŌKACANDRIKATĪKA

A commentary in Telugu on the Sanskrit work Lōkacandrikā dealing with astrology by Tātā Jagannāthasūri who has written the Telugu commentary on his own Sanskrit work The work is divided into four Adhyāyas, i e, (1) Bhavasādhanādhyāya, (2) Drstisadhanādhyāya, (3) Balasādhanādhyāya, and (4) Āyurdāyādhyāya

Contains the Jātakabhāga only

Beginning

శ్లో. విష్ణుం నత్వావిధిహారముఖైర్వందితం దేవబృందై
ర్నానాపద్ధత్యుదితమఖిలం జాతకార్థం విలోక్య
సర్వోపాయైరతిమతిమతాం ప్రీతయే హోరికాణాం
వక్ష్యే హోరాగణిత సరణిం లోకనాథస్సమాసాత్॥

* * * *

గ్రంథకర్త ఇష్టదేవతా నమస్కారంచేసి జాతకానయనం చెప్పు చున్నాడు జాతకమునకు జన్మకాలము ప్రధానము గనుక జన్మసమయమును దెలిసికొనేలక్షణం, సమముగానున్నపుగచ్ఛుఅయిన భూమియందు ద్వాదశాంగుళ శంకుస్థాపనచేసి దాని ఛాయాంగుళములవల్లగాని ఇతర యంత్రములవల్లగాని స్పష్టంగా తెలిసికొని జాతకం నిర్ణయించునది

End

ఈలాగునసే అన్ని గ్రహాలకు తిరుగా ఆర శుద్ధిచేసేది ఇది జీవశర్మాయుర్దాయమగును ఈలాగుననే దేవలుడు శ్రీధరాచార్యులు మొదలయినవారు

శ్లో॥ యే ధర్మే నిరతా జితేంద్రియవయా యే పథ్యమేవాశినో
యే దేవద్విజపూజకా జగతి యే సర్వప్రియా నిత్యశః
తేషామాయురిదం మయా నిగదితం యే పాపలుబ్ధాః ఖలా
దేవబ్రాహ్మణనిందకా బహుభుజస్తేషామకాలే మృతిః ॥

స్పష్టోర్థః

Colophon:

ఇతి శ్రీతాతాజగన్నాథసూరివిరచితాయాం లోకచంద్రికాంధ్రభాషాటీకాయాం ఆయుర్దాయాధ్యాయశ్చతుర్థః

(వి-వి)—

సమగ్రము వ్రాత చక్కనిది తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు

తాతా జగన్నాథసూరియను విద్వాంసుఁడు సంస్కృతమున రచియించిన లోకచంద్రికయను జ్యోతిషగ్రంథమునకిది యాతఁడే రచియించిన తెలుఁగు టీక. ఇందుమూలముగూడఁగలదు భావసాధనాధ్యాయము, దృష్టిసాధనాధ్యాయము, బలసాధనాధ్యాయము, ఆయుర్దాయాధ్యాయము నని యీ గ్రంథము నాల్గధ్యాయములు గలది. జాతకభాగవిషయములిందు వివరింపఁబడినవి.

R No 734.

Paper $10\frac{3}{8} \times 9\frac{3}{8}$ inches Foll 85 Lines, 20 in a page Mode of writing, good, but not free from mistakes Good

Transcribed in 1920–21 from a MS of M R Ry A Lakṣmīvaraprasāda Pantulugāru, Clerk, Taluk office, Tenali.

Fol. 85*b* is left blank

రఘుపతిరాయవ్యము

RAGHUPATIRĀYAVYAMU

A treatise on Advaita-Vēdānta in Telugu The author Raghupati rāyakavi has dedicated this work to god Rāma and was an Amildar in the court of Vijayarāmarāja of the Vijayanagara kingdom For other particulars see the extracts given below

Contains the first Āsvāsa only

Beginning

శా. శ్రీకళ్యాణగుణాశ్రయంబు విజయశ్రీదేవికిం బ్రాపు శ్రీ
కాకుత్స్థాన్వయదుగ్ధవారిధికి రాకాపూర్ణచంద్రోదయం
బాకైవల్యసుఖంబు నిచ్చుటకు నుద్యద్దేశికోత్తంసమై
సాకేతంబున నొప్పు దాశరది శశ్వత్ప్రేమ నన్ బ్రోవుతన్

* * * *

మ ధర మున్నంగికులాంబురాశివిధునిన్ దైవజ్ఞచూడామణిన్
హరితత్త్వామృతపానచిత్తయుతునిన్ హంసప్రభాభాసునిన్
వరరామాయణకావ్యబోధగురునిన్ వైరాగ్యశుద్ధాత్మునిన్
గరుణాంభోనిధి నాత్మలోఁదలఁతు వేడ్కన్ వేంకటాచార్యునిన్

క శ్రీవిష్ణువరాత్మత్వము
శ్రీవిభవముఁ దెల్పినట్టి చిద్బోధగురున్
శ్రీవత్స చిహ్నభట్టరు
శ్రీవనితావరకుమారశేఖరుఁ దలఁతున్.

* * * *

క. శ్రీసురభికులపవిత్రుని
శ్రీసచ్చిత్సుఖపరాత్ముఁ జిద్బోధకరున్
శ్రీసౌశీల్యుని సాక్షా
త్కోసలవిభు రామచంద్రగురుమణిఁ దలఁతున్.

* * * *

గీ ఆంధ్రులయి యాంధ్రభాషచే నఖిలవేద
శాస్త్రతత్త్వార్థబోధసంసక్తి నలరి
కడకునయ్యాంధ్రమును దూలకరణిఁ దలఁతు
రరయ నిట్టిగురుద్రోహు లవనిఁగలరె?

* * * *

సీ. వారికి శ్రీహరివంశాయుధాంశజు
లో యన రఘుపతిరాయసూరి
యనఘుడు రామయ్య యతివర్యాన్వితుండగు
లక్ష్మీనృసింహుండు లలితగుణుడు
వెంకటచలమయ్య వెంకటకృష్ణయ్య
లనువారు గల్గి రందగ్రజుండు
శ్రీరామభగవదర్పితచిత్తకమలుండు
మనవిశుద్ధజ్ఞాన జనహితుండు
విజయనగరావనీంద్రుండౌ విజయరామ
రాజగజాధినాధుని రాజ్యమందు
ఘనులు మెచ్చనమల్దారి పని యొనర్చి
సాధులనుగొల్చి చిత్తవిశ్రాంతి గంటి

End:

అజహరహరిగూపా వ్యర్థదైత్యేంద్రకోపా
భుజగరమణశాయీ భూరిసౌఖ్యప్రదాయీ
గజవరపరిపాలా కాంచనోదారచేలా
సుజనహృదయఖేలా సోమసౌందర్యశాలా

Colophon:

ఇది శ్రీమద్రఘురామచరణారవిందవందనసమాసాదిత కవితాధారేయ, అత్తోటకులసాగరాత్రేయ రఘుపతిరాయామాత్యప్రణీతంబైన రఘుపతిరాయవ్యాసంబను వేదాంతకావ్యంబునందు కృత్యాదియును, గురుపరిచర్యావిధానఘట్టంబును గురుకృపాలబ్ధిఘట్టంబును, అసద్గురువ్యాపారలక్షణఘట్టంబును, గురుబోధాలోచనఘట్టంబును బోధార్థప్రమేయఘట్టంబును గురుబోధారంభఘట్టంబును . . .
అనన్యశరణ్య భక్తజనప్రచారఘట్టంబు నను నిరువదియారు ఘట్టంబులతోడంగూడి యీ ప్రథమాశ్వాసము ప్రకాశించెడిని.

(వి-వి)—

అసమగ్రము ప్రథమాశ్వాసము మాత్రము గలదు. వ్రాఁత చక్కనిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు

రఘుపతిరాయవ్యాసమని పేరుగల యీ వేదాంతగ్రంథమత్తోట [illegible] ఇందుఁ బదములకు వచనరూపము

వివరణముగూడఁగలదు ఒకటియాశ్వాసమాత్రమేయుండుటచే స్పష్టము గాఁజెప్పఁ గుదురదుగాని యిది యద్వైతవేదాంతమును నిరూపించునది గాఁ గానవచ్చుచున్నది గ్రంథకర్త ఆపస్తంబసూత్రుఁడు అతని వంశ వృక్షమిది

ఆత్రోటు వెంకటపతి
|
వెంగళ
|
వెంకటపతి
|
గోవింద శాస్త్రి
|
రామ మంత్రి
|
వెంకయ్య
|
*రఘుపతిరాయ | రామయ్య | లక్ష్మీనృసింహ | వెంకటాచలమయ్య | వెంకటకృష్ణయ్య

* గ్రంథకర్త విజయనగర మహారాజగు విజయరామ రాజు కాలమున నారాజ్యమున 'సమల్‌దార్' పనిచేసినాఁడు అతని గురువులను గూర్చి యుదాహృత పద్యములఁ జూచునది ఈ గ్రంథము శ్రీరామ దేవున కర్పితము.

R No 725

Paper 10 × 9¾ inches Foll 68 Lines, 20 in a page. Mode of writing, good but not free from mistakes Good

Transcribed in 1920–21 from a MS of M R Ry Kotikalapūdi Yajñēsagāri Narasimhasiddhântigaru, Bobbili

Foll 66b—68b are left blank

నక్షత్రవివరణము.

NAKSATRAVIVARANAMU

An astrological treatise in Telugu, narrating the nature and characteristics of the 27 Naksatras (constellations) The work also contains some Sanskrit verses and is written after consulting a number of works such as the Sūryasiddhānta, Siddhāntasirōmani, etc

Incomplete

Beginning

శ్లో॥ రాకాసుధాంశుద్యుతిమచ్ఛరీరాం
రాజీవగర్భాననసౌధసంస్థామ్।
రామామణిం రంజితభక్తలోకాం
నమామి దేవీం నతదేవదేవీమ్

శ్లో॥ కొటికలపూండికులీనః
కోదండరామాహ్వయో మహీవిబుధః।
నక్షత్రవివరణాఖ్యం
వక్ష్యే గ్రంథం హితాయ లోకానామ్॥

శ్లో॥ సగ్రంథత్రితయే యద్య
తత్కథితం మయయవనశక్తిముఖపూర్వైః।
నక్షత్రవిషయ మఖిలం
తత్తత్సర్వం వివృణ్మహే బుద్ధ్యా॥

శ్రీసూర్యసిద్ధాంతమతమును అవలంబించి సోమసిద్ధాంత బ్రహ్మసిద్ధాంతార్యభటసిద్ధాంత గౌరీసిద్ధాంత సిద్ధాంతశిరోమణి ప్రముఖ గ్రంథంబులయందు చెప్పబడ్డ తదవిరోధవాక్యములను నిలుపుకొని శ్రీకూర్మక్షేత్రానకు పశ్చిమంగా సమీపమందువున్న బొబ్బిలి పట్టణానకు విశేషోపయోగంగా ధనాయనాంశలు ౨౧।౧।౦ అయివర్ధిల్లుతూ ఉన్న సమయమందు, కొటికలపూండి కోదండరామయ్య అనే వక బ్రాహ్మణుడు ఈ గ్రంథమును ఆంధ్రగీర్వాణభాషలచేత రచిస్తూఉన్నాడు

End

శ్లో॥ కృత్తికాదీని ఋక్షాణి గణ్యంతే సప్తభాగినః।
సింహం క్రోడం గిరిం కక్షం కూల మక్షం చ పర్వతాః॥

ఫలమ్—

పర్వతేషు త్వనావృష్టి స్స్వవృష్టిః కక్షక్రోడయోః।
కూలేషు చిత్రవృష్టిస్స్యాదతివృష్టిస్సముద్రగా॥

రోగారికి నక్షత్రపాదభేదాలు—

అశ్వని. ౯।౧౦।౯।౧౦
భరణి - ౧౯।౧౪।౧౩।౨౦.

ఇత్యాది.

(వి-వి)—

అసమగ్రము. కడపట కొంచెము కొఱఁతయయి యుండును. వ్రాఁత చక్కనిది తప్పులున్నవి శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు

నక్షత్ర వివరణమని పేరుగల యీ జ్యోతిష గ్రంథమున సూర్యసిద్ధాంతము ననుసరించి తక్కిన సిద్ధాంతములందును సిద్ధాంత శిరోమణ్యాదులందును ఇంకను జాతక ముహూర్త గ్రంథములందును, నక్షత్రములనుగూర్చి కల విషయము లెల్ల సంగ్రహింపఁబడినవి. ఒక్కొక్క కారికారూపముగా సంస్కృత శ్లోకములు గలవు పదకములు పెక్కులు గలవు.

R No 726.

Paper 10¾ × 9¾ inches Foll 70 Lines, 20 in a page Mode of writing, first vol good and free from mistakes, second vol not good and full of mistakes Good

Restored in 1920-21 from a MS of the Government Oriental MSS Library, Madras

Foll 17b—18, 69 and 70 are left blank

Bound in two volumes

హరవిలాసము.

HARAVILĀSAMU

Same work as that described under R No 104 ante, from which the MS under notice was restored

Incomplete

(వి-వి)—

అసమగ్రము. ఆదినుండి దారుకావనవిహారకథవఱకుఁ గలదు. రెండు సంపుటములుగా నున్నది ఒక సంపుటమున వ్రాఁత మంచిది. రెండవ సంపుటము వ్రాఁత మంచిదిగాదు. రెండవ సంపుటము తప్పుల మయము

ఇది ఆర్ నె 104 దున వరితమొనదే గాని [illegible]

R No 737

Paper 10⅜ × 8⅜ inches Foll 28 Lines 20 in a page Mode of writing, bad, full of mistakes and breaks off in some places Good

Transcribed in 1920–21 from a MS of M R Ry Kotikalapūdi Yajñēśagāru Narasimhasiddhantigāru Bobbili

Foll 27b–28b are left blank

ఆర్యభటీయటీక.

ĀRYABHAṬĪYAṬĪKA

Same work as that described under R No 624 ante, which is a portion of the work under notice

Incomplete

Beginning:

శ్లో॥ శ్రీరామం రణజితభృగు
రామం రఘుకులేంద్రమానసారామమ్ ।
జగదభిరామం ధ్యాత్వా
రామం రామం నమామి సద్భక్త్యా ॥

* * *

శ్లో॥ కోటికలపూండికులీనో
బొబ్బిలిపురసంస్థితో హరితగోత్రః ।
కోదండరామసుకవిః
కరోతి టీకాం తృతీయపాదస్య ॥

శ్లో॥ సూత్రార్థం గణితోదా
హరణం గోళద్వయోపపత్తిం చ ।
అనతిక్రమ్యార్యభట
స్యాశయ మాంధ్రోక్తిభిః కరిష్యేఽహమ్॥

ఈ భూ(భాగము) గోళములయందు దేశకాలభేదములవల్ల వచ్చే నానావిధ ఫలభేదములను తెలుపుడు చేసేది గనుక గోళపాదమనిపించు కుంటుంది. సువర్ణమయ కటాహద్వయసంపుటీ కృతానంతయోజన వ్యాసాన్వితఘనగోళాకారమైన బ్రహ్మాండంయొక్క లోపల ఉన్న ఆకాశంపేరు క్షేత్రమనిపించుకుంటుంది ఈ ఆకాశంయొక్క విభాగం క్షేత్ర గణితములచే సాధ్యం కాబట్టి క్షేత్రమని అనబడెను ఈ క్షేత్రముయొ క్క మధ్యభాగమందు పంచభూతమయమై జలకటాహార్ధస్థలకటాహార్ధసం

గృషి! యోజనములయొక్క వ్యాసం కలదై సర్వేశ్వరునియొక్క ధార
ణాశక్తి అయ్యేవే ఆధారంగాకలదై అరవైఘడియలకు ఒక పర్యాయం
చొప్పున అనవరతప్రాగ్భ్రమణం కలదై భూగోళం ఉన్నది

End

ముప్పైఒకటోసూత్రంచేతను మధ్యాహ్నశంకును చెబుతున్నాడు.

శ్లో. క్షితిజాదున్నతభాగా
నాం యా జ్యా సా పరో భవేచ్ఛయః ।
మధ్యాహ్నతః భాగజ్యా
ఛాయా శంకోశ్చ తస్యైవ ॥

స్వదేశక్షితిజకక్షయొక్క దక్షిణోత్తర కక్షమీఁదికి మధ్యాహ్నకాల
మందు సూర్యుడు వస్తాడుగనుక ఆరోజు అంతకంటె ఉన్నతమైన శంకు
ఉండకపోబట్టి అది గొప్పశంకు అనిపించుకుంటుంది ఆ శంకు ప్రమా
ణం యెట్లా వస్తుందంటే

ఇది ఏకత్రింశత్సూత్రం

(వి-వి)—

అసమగ్రము వ్రాఁత మంచిదిగాదు తప్పుల కుప్ప శైథిల్యము
లేదుగాని మాతృకలోఁగొన్ని పత్రములు కొఱఁతగానుండుటచే నడుమ
నడుమ గ్రంథపాతములు గలవు

ఆర్యభటసిద్ధాంతమందలి గోళపాదమున కిది తెలుఁగుటీక కొటి
కలపూఁడి కోదండరామ సిద్ధాంతి దీని రచియించెను ఈ గ్రంథమందలి
దేయగు కాలక్రియాపాదమునకుటీక ఆర్ నె 587 రున గలదు ఆర్.
నె 524 రు కూడ నేతద్గ్రంథైకదేశమే.

R No 738

Palm-leaf 18 × 1¼ inches Foll 6 Lines, 6 in a page Mode of writing, good, contains mistakes and breaks off in some places Injured

Presented in 1920-21 by M R Ry. Dūpagunda Akṣaya Lingamagāru, Tāṭikonda, Guntur district

వేంకటేశశతకము.

VĒNKATĒŚAŚATAKAMU

A centum of anthological stanzas in the Kanda metre, addressed to god Vēnkatēśa worshipped in the sacred shrine at Tirupati

Beginning.

క. శ్రీమానినీమనోహర
చామీకరదివ్యవసనసనకాదిముని
స్తోమనుతనామసద్గుణ
దామా శ్రీవేంకటేశ దైత్యవినాశా!

End.

క పరులకు . చు
పరసంపదఁ జూచిమిగులఁ బ్రమదముతోఁ గ
బరగినవాఁ డిమ్మహిస
త్పురు . . .

క పరులహితముఁ జేయఁ జూడక
నిరతము . . .

(వి-వి.)—

అసమగ్రము ౭౬ పద్యములు మాత్రమున్నవి వ్రాఁత మంచిది. శైథిల్యము, గ్రంథపాతములు గలవు

స్తుతి, నీతి విషయములుగల యీ వేంకటేశశతమునకుఁ గర్తయెవరో తెలియరాదు

R. No 739

Palm-leaf 13¾ × 1¼ inches Foll 19 Lines, 6 in a page Mode of writing, good, not free from mistakes and breaks off in some places. Good

Presented in 1920–21 by M R Ry. Dūpagunda Aksaya Lingama gāru, Tātikonda, Guntur district

కుచేలోపాఖ్యానము

KUCĒLŌPĀKHYĀNAMU.

A Prabandha narrating the story of Kucēla (co-pupil with Lord Krsna) who, having been afflicted with great poverty, approached Lord Kṛṣna and became prosperous Apparently by Gattuprabhu

Incomplete

Beginning

క. శ్రీమద్భాగవతార్థ
ప్రామాణంబులు దెలుప నెడల శుకయోగీంద్రుం
డా మోదమునం బరీక్షి
ద్భూమీశునకనిరె వాక్ప్రౌ కన

End

ఒరయ నాడంబరాణి పూజ్యాని యనుచుం
జాటుచుం డెడు నీతిశాస్త్రంబు నిజము

(వి-వి)—

అసమగ్రము అవతరణిక లేదు అవసానము లేదు వ్రాఁత మంచిది తప్పు లంతగా లేవు శైథిల్యము గలదు గ్రంథపాతము లల్పముగాఁ గలవు

అవతరణిక, ఆశ్వాసాంతగద్యము, మొదలగునవి లేవుగాన కర్తపే రెఱుఁగరాదు గట్టు ప్రభు వయియుండవచ్చును. శ్రీకృష్ణుని సతీర్థ్యుఁడగు కుచేలునిచరిత్ర మిందు వర్ణింపఁబడినది.

R. No 740.

Palm leaf 16 × 1½ inches Foll 18 Lines, 5 in a page Mode of writing, not bad, not free from mistakes and breaks off in many places. Injured

Presented in 1920-21 by M R Ry M Pērayyagāru, Ivani, Pedda-vadlapūdi, Tenali taluk

గణేశచరిత్రము.

GANĒSACARITRAMU

A Prabandha in three Āsvāsas narrating the story of god Ganēśa by Subrahmanyakavi of Mēdavaram who belonged to Kāmakāyana-Visvāmitragōtra For other particulars see the extracts given below Complete

Beginning

ఉ. శ్రీరఘువంశవారినిధిశీతమయూఖ దయాలవాల పం
కేరుహపత్త్రనేత్ర సురగేయచరిత్ర ధరాత్మజామన
స్సారసమిత్ర వారిధరచారుశరీర సురారిభీకర యం
భోరుహసంభవాదిసురపూజిత రామనృపాలశేఖరా

* * *

క పున్నమరాజు సువంశో
త్పన్నుఁడు రామన్న నాకుఁ బ్రాణసఖుండై
యెన్నఁడు గృతిగాంకించిన
మన్నామం బెందు నిల్పుమనె నను భక్తిన్.

క మును వాల్మీకుని వ్యాసుని
ఘనుఁడగు శ్రీకాళిదాసకవి నన్నయభ
ట్టును వేడవరపు హేమా
ద్రిని సర్వకవిందలంతుఁ దేజమెలర్పన్.

* * * *

క. శివపూజాసక్తుఁడు వే
డవరపువంశాబ్ధిశీతధాముఁడు ధరణీ
దివిజానందకరుండై
భువిలో బ్రహ్మన్న వెలసె బుధవందితుఁడై.

గీ. ఆమహాత్ముఁడు గనెను లింగాంబయందు
ఘనచరితలను గామాంబగంగమయను
పుత్త్రిలను గీర్తిమంతులఁ బుణ్యాయుతులఁ
బంతులును గురునాథుఁ డన్ భవ్యమతుల.

గీ అగ్రజుండైన పంతు లుదగ్రకీర్తి

* * * *

క. సుతులనుగనెఁ గవిబుధస
న్నుతచారిత్రులను భానుతుల్యద్యుతులన్
సతతమహేశ్వరపూజా
రతులను గౌతమమునీశ్వరాహ్వయుని ననున్.

క. ధరలో సుబ్రహ్మణ్యే
శ్వరుఁ డనునే విఘ్నరాజచరితము వేడ్కన్
విరచించి రెండవదియా
వరకృతి యర్పింతు రామవసుధేశునకున్

* * * *

వ సమర్పితంబుగా నారచియింపంబూనిన విఘ్నరాజచరిత్రంబను
ప్రబంధంబునకు.

End

మ ధరణింగన్గిన శాలివాహనశకాబ్దంబుల్ కరాద్ర్యశ్వముల్
స్మరస . షడ్ సాధారణాబ్దాశ్వయు
గ్వరశుద్ధాష్టమిని సువాసరమునన్ గంజాక్షు . సుం
దరు మానూనికులాబ్ధిశీతకరుఁడౌ వాసన్నుఁబ్రో

Colophon .

. . కరుణాకటాక్షలబ్ధకవిత్వ కామకాయనసవిశ్వా
మిత్రగోత్రపవిత్ర మేడపరపు బ్రహ్మాన్వార్యపౌత్ర పంతులునామ
సుబ్రహ్మణ్యేశ్వర ప్రణీతంబైన విఘ్నరాజచరిత్రంబను
ప్రబంధంబునందు సర్వంబను దృతీయాశ్వాసము

(వి-వి)—

సమగ్రము వ్రాంత యొకమాదిరిగానున్నది తప్పులంతగా లేవు
శైథిల్యము గ్రంథపాతములు మిక్కిలి గలవు

విఘ్నేశ్వరుని చరిత్రమిందు వర్ణింపఁబడినది గ్రంథకర్త మేడవరపు
సుబ్రహ్మణ్యేశ్వరకవి కామకాయనసవిశ్వామిత్రగోత్రుఁడు పంతులు
కొడుకు. విశేషముల కుదాహృత పద్యములఁ జూచునది

R No 741.

Palm-leaf 16⅝ × 1½ inches Foll 47 Lines, 5 in a page Mode of writing, good and free from mistakes. Injured and wants many leaves in the middle

Presented in 1921-22 by M R Ry Kanuparti Mārkandēya Śarmagāru, Brndāvanam, Kilpauk, Madras

ద్విపదభారతము

DVIPADABHĀRATAMU

A Prabandha in Dvipada metre narrating the story of the Mahābhārata by Timmaya, son of Vallabhasūri It is supposed that Tirumalabhatta of Bhattipādu is the same as Timmaya, the author of the work under notice As the MS is very much injured and as it contains neither the beginning nor the end it is not possible to give further details about him

Contains the Āśvāsas 2 and 3 only

Beginning

శ్రీకరశుభనామ శ్రితజనస్తోమ
సాకేతపురధామ సంగ్రామభీమ
రహిఁ జెలంగఁగఁ గవిరాజును బ్రోచి
మహిమ దీపించు రామా చిత్తగింపు
వపలక మూఁడుపర్వములైనవెనుక
చదరొప్పనలియె వైశంపాయనునకు
చనుదెంచి పండ్రెండు సంవత్సరములు
వనవాసముననుండి వరుసఁ బాండవులు.

Colophon

జానకీహృదయకంజాతమార్తాండ
దానవపతిగర్వదళితోరుకాండ

* * *

ఇది సదాహరిభక్తహితగుణాసక్త
సదయస్వరూప కాశ్యపగోత్రదీప
శ్రుతిపాత్రవల్లభసూరిసత్పుత్త్ర
మతిమద్విధేయ తిమ్మయనామధేయ
రచిత విరాటపర్వమున నాశ్వాస
ముచితార్థయుతముగా నొప్పె రెండవది.

(వి-వి)—

అసమగ్రము. అనేక పత్రములు పోయినవి. ఉన్నవికూడ వరుసగా లేవు వ్రాఁత తిన్ననిది. తప్పు లంతగా లేవు శైథిల్యము గలదు గ్రంథపాతములు కడు హెచ్చు

ఈ ద్విపద విరాటపర్వము, వల్లభసూరి కుమారుఁడయిన తిమ్మయ రచియించినది. గ్రంథభాగము ఆనుపూర్వితో లేక తునుకలు తునుకలుగా నున్నది గాన విశేషములు తెలియరాకున్నవి ఇక్కడనున్న గ్రంథభాగమున 2, 3 ఆశ్వాసముల ముగింపులున్నవి. ఇది శ్రీరామాంకితము. ఐట్టేపాటి తిరుమలభట్టీతఁడే.

R No 742.

Paper 10⅜ × 9⅜ inches Foll 104 Lines, 20 in a page Mode of writing, fair but contains mistakes Good

Transcribed in 1920–21 from a MS of M R Ry Venkatanarasimha

సీతావిజయము
SĪTĀVIJAYAMU

Slightly different from the work described under R No 625 ante Though the stanzas are the same as those contained in the work described under R No 625 ante, the prose versions are altogether different This MS contains the introductory portion and is by Lingakavi, while the other is by Maidayakavi This MS states that the work is dedicated to Bhōgama Reddi, while it is stated in the other MS that the work has been dedicated to Pōcama Reddi There is however sufficient reason to state that the dedicatee was Pōcama Reddi and not Bhōgama Reddi

Complete

Beginning

ఉ. శ్రీవనితాలలామమును శిష్టజనస్తుతశీలయైన భూ
దేవతపాదపద్మము లతిప్రియ మేర్పడ నొత్తి శేషమూ
ర్ధావళిఁగల్గు రత్ననివహద్యుతియంగములన్ వెలుంగునా
క్ష్మావిభుఁ డాదరించి యతిసౌఖ్యపరంపరమిఱుఁ బ్రోవుతన్.

*   *   *   *

వ. గొబ్బూరి వంశసుధాంబోధి హిమకరుండును
. పొమ్నూరి పట్టణాధ్యక్షుండును నగు భోగన్నపాలుం డీకృతికి
నధిపతిగాఁదగునని యుంటి

*   *   *   *

చ. ఎల సతిలింగసత్కవి సురేంద్రఫణీంద్రవచోవిలాస నీ
పలుకులు తాండవేశ్వరకపర్దలురద్గగనాపగాచల
చ్చలదురుయంత్రతరంగచయసంకషజాతనిరర్గళాతివి
ర్మల విలసత్ప్యతి మామఖ(?)సమానవిజృంభణముల్ దలంపఁగన్.

End:

ఉ శ్రీరమణీయవైభవ విశిష్టగుణాకరదీనలోకమం
దారగభీరధీరసముదారసుకీర్తివిహారశత్రుసం
హారయఘప్రహారణదయాసుశరీరసుధాకర ప్రభా
కారలసద్విచారజయకారణ భోగయరెడ్డిభూవరా!

Colophon

ఇది శ్రీమద్వేదాద్రిపురనివాస శ్రీరంగచరణసరసీరుహభ్రమరా
యమాణ పొచ్చాలగోత్రపవిత్ర చిన్నారెడ్డి పుత్త్రి భోగన్నపాల నిజా
శ్రితలింగ సుకవి ప్రణీతంబైన సీతావిజయంబను మహాప్రబంధంబునందు

(వి-వి)—

సమగ్రము. వ్రాత యొకమాదిరిగా నున్నది తప్పు లున్నవి. శైథిల్యము లేదు గ్రంథపాతములు లేవు

ఆర్ నె 625 లున వర్ణితమగు గ్రంథము నిదియు నొకటే కాని, దానిగద్యము దీనిగద్యము వేఱ్వేఱుగా నున్నవి ఇందు గ్రంథావతరణిక గలదు అందు లేదు ఇందు గ్రంథకర్త లింగ యని కలదు అందు మర్దయకవియని కలదు మఱియు నాశ్వాసాద్యంత పద్యములు రెంటింట నొకవిధముననే కలవు గాని, కృతిపతిపేరిందు బాగమరెడ్డి యనియు నందు పోచమరెడ్డియనియుఁ గలదు తృతీయాశ్వాసము మొదటనున్న యీక్రింది పద్యమునుబట్టి కృతిపతిపేరు పోచయయగుటయే సరియైనదగి యున్నది.

గీ. శ్రీకరాకార రాజ్యలక్ష్మీవిహార
హారగోక్షీర హారనీహారతార
కాచయతుషారభూధరగంధసార
సారకీర్తివిశాల పోచయనృపాల

ఇందు 'భాగమ' యను పాఠమున యతి తప్పును కాబట్టి యీ ప్రతిలోని యవతరణికయు, కృతిపతియుఁ గల్పితుఁడని తేలుచున్నది

ఆర్ నె 70 లున వర్ణితమగు సీతావిజయము వేఱొకటి

R No 743.

Palm-leaf 15¾ × 1⅙ inches Foll 109 Lines, 6 in a page Mode of writing not good Full of mistakes and breaks off in many places. Slightly injured

Presented in 1920-21 by M R Ry Kanuparti Markandeya Sarmagāru, Brndāvanam, Kilpauk, Madras

కృష్ణవిలాసము

KRSNAVĪLASAMU

A Prabandha in three Āsvasas narrating the story of the ten incarnations of Lord Nārāyana The author Vēnkatanrsimhacārya of Marganti family was the son of Kumāravēnkatacārya who was the son of Vēnkatadēsika

Contains the story of Nrsimha, Rāma and Krsna only

Beginning

ఉ శ్రీమహిళాకుచస్తబకచిత్రితకుంకుమపంకనాంకిత
స్తోమసుసౌరభంబులకు జొక్కెడు శేషనగేంద్రవైఖరుల్
వేమరుఁజూపుచున్నపుడు వేడ్కతొ శిర్సనగండ్లగహ్వరీ
ధామము దనా నృసింహుఁడు ముదమ్మున మమ్ములఁబ్రోవుఁగావుత౯.

End:

మాలిని.

ఖహిపతిసఖిప్రేమా మానిచిత్తాభిరామా
అహివరనగధామా హాటకద్వర్ణచేలా !
కుహనదనుజభీమా కుంజరార్తిభిరామా
ద్రుహిణజనుతనామా దేవతాసార్వభౌమా

Colophon

ఇది శ్రీమద్వేంకటలక్ష్మీనృసింహవరప్రసాదలబ్ధకవితావిచిత్ర మౌద్గల్యసగోత్ర పవిత్ర వెంకటదేశికపౌత్త్ర కుమారవేంకటాచార్యపుత్త్ర మరింగంటి వెంకటనృసింహాచార్య విరచితంబైన శ్రీకృష్ణవిలాసంబను మహాప్రబంధంబునందు సర్వంబును తృతీయాశ్వాసము

(వి-వి)—

సమగ్రము వ్రాఁత మంచిది కాదు తప్పు లెక్కువ. శైథిల్యము గ్రంథపాతములు గలవు.

ఇందు ఆదినారాయణుని యవతారకథలు, అందును నృసింహారామకృష్ణావతారకథలు వర్ణితములయినవి గ్రంథకర్త మరింగంటి వెంకటనృసింహాచార్యుండు కుమార వేంకటాచార్య పుత్త్రుడు.

R No 744

Palm-leaf 17½ × 1½ inches Foll 10 Lines, 5 in a page Mode of writing, good, contains mistakes and breaks off in some places Injured

Presented in 1920-21 by M R Ry Kottapalli Hanumayyagāru, Gurazala

గేయములు

GĒYAMULU

A collection of songs relating to the Śrī-Vaisnava religion
Complete

Beginning

కస్తూరిరంగేశ కారుణ్యవరదా
కావేటిస్థలవాస కరుణాకటాక్ష । లాలి

End

చెప్పవమ్మ యిందువృక్ష శిక్షసర్వమూ, అక్కయ్య
అప్పటూరుస్వామికపిమెచ్చవే
విదితమంత్రరాజ మోక్షవిద్యమెట్టిదే అక్కయ్య
సుదతిరో ద్వయప్రపత్తి సులభమార్గము

* * * *

తగినప్రాప్తియు విరోధితత్త్వమెట్టిదే, అక్కయ్య
మగువ అభిజనాద్యహంమమత గుణములు

* * * *

ఇన్నిపదార్థములు నీవు ఎట్టుగంటివే, అక్కయ్య
తెన్నరంగం పొన్నాడన్ని తెలిపిరి
కన్నతల్లివారి నన్ను గలయగూర్చవే, అక్కయ్య
అన్నికళలుపరాకస్తువడదు బొందుమా, చెప్పవమ్మ

(వి-వి) —

సమగ్రము. వ్రాంత మంచిది తప్పులున్నవి శైథిల్యగ్రంథపాతములు గలవు.

శ్రీవైష్ణవమత ప్రసక్తములగు గేయములు కొన్నియిందుఁ గలవు

R. No 745.

Palm leaf 17½ × 1¼ inches Foll 136 Lines, 6 in a page Mode of writing, good, full of mistakes and breaks off in many places Injured

Presented in 1920-21 by M R Ry Dūpagunda Aksaya Lingayyagāru, Tatikonda, Guntur district.

బ్రహ్మోత్తరఖండము

BRAHMOTTARAKHANDAMU

Foll 1*a*—106*b*

Similar to the work described under Nos 31, 33 and 34, of the D C Tel MSS, Vol I By Meluga Linganārya, a devotee of Vīrabhadrasvāmin The work has been dedicated to Śrīkalahastīśvara For other particulars see the extracts given below

Complete

Beginning :

సీ. సారతరాగమశాఖాంతరాళసం
భావ్యప్రభావ విభాసమాన
శ్రితసుమనోరస శ్రీనిధానానంత
సురభిచరిత్ర సంశోభమాన
సంతతద్విజకోటి సంప్రార్థ్యమానది
వ్యాచ్యుతఫలవిధానాసమాన
సంయుతపవమాన చాతురీషట్పద
రాజీవసద్వర్ణరాజమాన
యగుచు నలరారు శ్రీకాళహస్తిశివుని
యుత్తమాంగంబుఁ బాయక యుండుహిమగి
రాధరాంగసంజాత విభ్రాజమాన
శుభము లీవుత జ్ఞానప్రసూనకళిక ।

* * *

ఉ సన్నిధిశ్రీగిరీశ్వరుఁ బ్రసన్నునిఁజేయుచు నాత్మనాకుసం
పన్నతనుఁడఁ గా వరము ప్రార్థనఁగన్న మొసంగువంశసం
పన్నిధి పాదపద్మ వినమన్నిధి మాపెదచెన్నమయ్యగా
రి న్నిఖిలాంగకంబులు ధరిత్రిని మోపి నమస్కరించెదన్

* * * *

End

మ. అనుచున్ సూతుఁడు శౌనకాదిమునులాహ్లాదంబునొందన్వచిం
చినబ్రహ్మోత్తరఖండసత్కథలు రంజిల్లంగ నాంధ్రప్రబం
ధనిరూఢిన్ భగవదంకితంబుగ సురేంద్రస్తుత్య । నేఁజేసితిన్
వినుమా రాజశిఖామణీ సదయతన్ శ్రీకాళహస్తీశ్వరా

మయూరాదము

గంధగజదైత్యఘనగంధవహ తేజా
కంధరసమానరుచి కంధరవిభాగా
అంధకమహాసురమదాంధతమసార్కా

Colophon

ఇది శ్రీ యెనమదల వీరభద్ర ప్రసాద సంవర్ధిత మొలుగు వెంకటపతి పుత్ర కౌండిన్యసగోత్ర పవిత్ర కసువాచార్య పౌత్ర గురునాథార్య పుత్ర లింగనార్య ప్రణీతంబైన శివాత్మతత్త్వబోధాంబుజానందము సర్వంబును పంచమాశ్వాసము సంపూర్ణము

(వి-వి)—

సమగ్రము వ్రాఁతమంచిది తప్పు లెక్కువ. శైథిల్యము మిక్కిలి గ్రంథపాతములు గలవు

ఇది డి॥ 31, 33, 34, నెం వర్ణితములగు గ్రంథములవంటిదే. కర్త వేఱు మొలుఁగు లింగనార్యుఁడు దీని రచించెను ఈతఁడు గుంటూరు మండలమందలి యెనమదలలో వెలసిన వీరభద్రస్వామికి భక్తుఁడు ఈ కృతి నితఁడు కాళహస్తీశ్వరున కర్పించెను విశేషముల కుదాహృత గ్రంథభాగము చూచునది

(*b*) సోమవారవ్రత మహాత్త్వము.

SŌMAVĀRAVRATA MAHATTVAMU

Foll 107*a*—136*b*

A Prabandha bringing out the importance of observing the Sōmavāravrata The author Nāgabhūsanakavi of Tummulapalli family was an inhabitant of Gudivāda

Complete in one Āsvasa

Beginning

ఉ. శ్రీపరమేశుపాదములు చిత్తములోనఁ దలంచి . .
పాపవిదూర కాహ్వయుని భక్తజనాశ్రయు భర్గునీశ్వరున్
భూపతి సార్వభౌము సురపూజితు బాలశశాంక శేఖరున్
శ్రీపతి సేవితున్ విమలచిత్తు యశోనిధి ఫాలనేత్రునిన్.

* * * *

గీ. ఆంధ్రదేశంబునందున నమరియున్న
ప్రాభవంబైన గుడివాడ పట్టణమున
ప్రకటితంబైన తుమ్మలపల్లివంశ
సంభవుండను నాగభూషణుఁడ నేను.

Colophon

ఇది శ్రీపార్వతీ నారంగేశ్వర వరప్రసాదలబ్ధ సకలసంచిత సుకవి జనసమ్మత విరమమాహేశ్వరాచార పట్టలజ్ఞానపద్మ త్రిపురాంతకపరపుత్త్రి నాగభూషణ నామధేయప్రణీతంబైన సోమవారమహాత్మ్యంబను మహాప్రబంధంబునం గేదారవృత్తాంతంబు పద్యకావ్యంబు సర్వంబును నేకాశ్వాసమయ్యె

(ఓ-ఓ)—

సమగ్రము. వ్రాత చక్కనిది తప్పు లున్నవి శైథిల్యము, గ్రంథపాతములు గలవు

శైవులు ముఖ్యముగా నాచరించెడు సోమవారవ్రతము మాహాత్మ్య మిందు వర్ణింపబడినది గ్రంథకర్త తుమ్మలపల్లి నాగభూషణకవి

R No 745

Palm leaf 9 × 1½ inches Foll 42 Lines, 6 in a page Mode of writing fair Contains mistakes and breaks off in some places Slightly injured

Presented in 1920–21 by M R Ry M Peraiyagaru, Ivani Peddavadlapudi Railway station Tenali taluk, Guntur district

తత్త్వములు

TATTVAMULU

A collection of songs relating to philosophical topics

Complete

Beginning

కనలేరుమహీజనుల్ కలియుగంబునను
ఘనులైనవారికే కన్పడుఁగాక
యితరాదులకునెల్ల నెఱకన్పడును
పుడమిమానవులకుఁ బూర్వపుణ్యంబు

End.

వినరయ్యమీరూ వినరయ్యా
వినరయ్యపరులార విశదముగానూ
పరిపూర్ణపరతత్త్వ ఫలముచెప్పెదనూ
వేదాదిశాస్త్రములు వెదకిచూడండి
ఇదుగో కైవల్యము ఎరుకతోరండి

(వి-వ.)—

సమగ్రము వ్రాత యొకతీరుగానున్నది తప్పులున్నవి శైథిల్యము గ్రంథపాతములు కల్పములుగా గలవు

ఇదియంతయు విషయములు పెక్కుగేయము లిందుc గలవు అవి యొక్కరు రచించినవి గావు

R No 746

Palm-leaf 18¾ × 1¼ inches Foll 152 Lines 6 on a page Mode of writing good and free from mistakes Breaks off here and there Much injured

Presented in 1921-22 by M R Ry Bezwada Ramachandra Reddi Garu, Buchireddipalem Nellore district

శేషధర్మములు

ŚĒSADHARMAMULU

Same work as that described under R No 725 ante, which was copied from the MS under notice by Siddhiraju

Complete

At the end there is a portion of Brahmōttarakhanda by Pratakōta Pullaya

(వి-వి.)—

సమగ్రము వ్రాత మంచిది తప్పు లంతగా లేవు. శైథిల్యము మిక్కిలి కలదు. గ్రంథపాతములు గలవు.

ఇది ఆర్. నె 725 దున వర్ణితమయినదానికి మాతృక. ప్రాంతకోట పుల్లయ రచియించిన బ్రహ్మోత్తరఖండ భాగముగూడ నిందుc గలదు. అదియు మిక్కిలి శిథిలమగుటచేతను పెక్కు ప్రతులు దానికి పుస్తకశాల లోనుండుటచేతను, వేఱుగా దానిc బేర్కొన లేదు.

R No 747

Paper 10¾ × 9¾ inches Foll 25 Lines, 20 in a page Mode of writing, good Full of mistakes Good

Transcribed in 1922-23 from a MS of M R Ry Chakrula Rāmaraju, Pallakona, Repalle taluk, Guntur district

119A

చాటువిషయములు

CĀTUVISAYAMULU

Similai to the woik desciibed undei R No 233 (e) *ante*

Complete

Contains stanzas in praise of one Vēmaieddi and also some of the stanzas of Gōpalasataka, Gōpīvastrapaharana Bhrngapadēsa, etc

Beginning:

గుమ్మడేడే గోపిదేవిగుమ్మడేడే అమ్మతల్లి
గుమ్మనిటుచూపగదె మాయమ్మ గోపెమ్మా గుమ్మడేడే

End.

చ అతులసభాంతర స్థితబుధావళికెల్ల జోహారు వీరరా
వాహుతులకదే జోహారు పగసంతతపు(సతతో)జ్జ్వలులైతగుసార్వబౌమ
సంతతికి నిదే జోహారులును సౌరభవిలాసపురందరుడైన యట్టి భూ
పతికి జోహారుమాన పరిపాల జోహారు ప్రధాన శేఖరా!

(వి-వి)—

సమగ్రము వ్రాంత మంచిది తప్పుల కుప్ప శైథిల్యము లెదు. గ్రంథపాతములు లేవు

పాటలు, చాటుపద్యాలు, గోపాలశతకపద్యాలు, గోపీవస్త్రాపహరణపు పాటలు ఇందుగలవు

R No 748.

Palm leaf 17 × 1⅝ inches Foll 66 Lines, 5 on a page Mode of writing, good Free from mistakes and omissions Good

Purchased in 1924–25 from M R Ry K Ramaswami Ayyangar, Retired Headmaster, A V School, Magde, Bangaloie district

కన్యకాపురాణము.

KANYAKĀPURĀNAMU.

A Prabandha in Yaksagāna metre narrating the story of a vaisya girl who entered fire, when she was foced to marry the king Visnuvardhana It is stated that this girl appeared again in the form of deity and was worshipped by all the vaisyas

Complete

Beginning

క. శ్రీశైలవంశ భూషణు
డాశ్రితజనకల్ప భూజమతులిత మహిమో
ల్లాసియగు కృష్ణమాహ్వయు
దేశికుఁడీమాకునిచ్చు దివ్యవరంబుల్

* * * *

వ. అంకితంబుగా నామొనర్పంబూనిన కన్యకాపురాణంబను యక్షగానంబునకు

End

సంతోషాతిశయంబున రాజరాజనరేంద్రుండు మితబలసమేతంబుగా నేతెంచి పురవరంబునందు ప్రవేశించి స్వర్ణమయంబైన కొలువుకూటంబునఁ గూరుచుండి విరూపాక్షుండు మొదలుగాఁగల నూటయేబండ్రు నగరస్వాముల రావించి అనేక స్నేహంబు గావించి అష్టాదశపట్టణంబులకు విరూపాక్షు నభిషిక్తునింజేసి వస్త్రమాల్యాభరణ కర్పూరతాంబూలంబు లందఱికి నొసఁగి తన నిజపట్టణంబునకుం జనియెనని సాలంకాయుడనె యతివరేణ్యుండు వైశ్యమునులకుం జెప్పినవిధంబున

(వి-వి)—

సమగ్రము ప్రాఁతకన్నడమోడిగలది తప్పు లున్నవి. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

పెనుగొండ (కృష్ణామండలము)లో కోమటి కులమునఁ బుట్టిన కన్యకను, విష్ణువర్ధనుఁడను రాజు మోహించి నిర్బంధింపఁగా నామె యగ్నిగుండమునఁ జొచ్చి దేవతయై వెలసిన చారిత్రవిషయ మీయక్షగానమున వర్ణితమయినది. దీనికర్త య్యెవరో యెఱుఁగరాదు.

R No 749

Paper 10¾ × 9¾ inches Foll 50 Lines, 20 in a page Mode of riting, good, Not free from mistakes Good

Transcribed in the year 1924–25 from a MS of Rajah of Venkatagiri, Nellore district

Fol 50 is left blank

తెలుగురాజుల చరిత్రము.

A prose rendering of the Pratāpacarita in the dvipada metre attributed to Ekāmranātha. The work in question deals with the history of Āndhra king of Kākatīya family who ruled at Warangal. The work Sōmadēvarājīya of Kūcimañci Jaggakavi is supposed to have been based on this work.

Complete

Beginning

శ్రీమన్మహాదేవుని సర్వదేవతామయుని శంభులింగంబు నారాధించి నాగనాథుని యడుగులకు మ్రొక్కి తదనుమతివడసి యేకామ్రనాథుం డను వాండ నొకర పుణ్యకథ యుదహరించి చెప్పెద శ్రీశైలోత్తర దేశంబున గోదావరీ మధ్యదేశంబునం దాంధ్రజనపదంబున దండకార ణ్యంబను పుణ్యారణ్యంబునందు సకలమునిజనసేవితంబై హిడింబాశ్ర మంబు విలసిల్లునట్టి పుణ్యాశ్రమంబున కీశాన్యభాగంబునందు హనమాద్రి యను నొకర ధరణీధ్రం బొప్పారు

End.

ప్రతాపరుద్రుండు ఏకశిలానగరంబు ఏలి నిరిచారణ పోయినవెనుక ప్రతాప వీరభద్రయ్య సులతానివశాన యేలిన యేడ్లు ౩ ఆవెనక ఢిల్లీ శ్వరునివశంబు చేసుకొని యేలిన యేండ్లు ౮౭ వారు చాలించుకొని పోయిన తర్వాతను ఓరుగల్లు అంతరమన్నీలు వెమానుములుకు మొద లయినవారు, హనుమకొండ రాణాచేసె యేలిన యేండ్లు ౧౮ తర్వా తను గజపతిరాయలు వెనక రేచర్లవారు రాజ్యముచేసిన యేండ్లు ౪౩. ఆతర్వాతను చితాపఖానుడు ఓరుగంటిలో చెట్టునకికి కించాలు పోయిం చి పయినగట్టించి యేలిన యేండ్లు ౬౮ ఆ వెనుక బెడంద కోటనుండి సీతపతుమలకవారు, యేలిన యేండ్లు, ౧౭ అతని కొమారుడుదముసర మలక యేలిన యేండ్లు ౭ తర్వాతను విభరాము కొమారుడు యేలిన యేండ్లు ౬ నెలలు ఇటు యివతలను రుధిరోద్గారి నామ సంll పుష్య బ ౪ శనివారంనాడు మహమ్మదు ఖుల్లీపాదుషాహ మహావైభవ దేవేం ద్రుండై యేలుచున్నాడు

(వి-వి)—

సమగ్రము వ్రాంత మంచిది తప్పులున్నవి శైథిల్యము లేదు గ్రంథపాతములు లేవు.

ప్రతాపచరిత్రమను పేర ఏకామ్రనాథుడను కవి రచియించిన ద్విపద గ్రంథమున కిది వచనరూప పరివర్తనమయియుండును ఇందు

ఓరుగంటి కాకతీయాంధ్రరాజుల చరిత్రము వర్ణితమయినది సోమ దేవరాజీయమను పేర కూచిమంచి జగ్గకవి రచియించిన ప్రబంధముగూడ నీ గ్రంథము ననుసరించి రచింపబడినదే ఇందు గ్రంథకర్త పేరు ఏకామ్రనాథుండని కలదు—ఇది యతని మూల ద్విపద గ్రంథమునకు టీకయయి యుండును లేక యాతండే యీ వచనరచనను గూడ జేసియుండ వచ్చును

R No 750

Palm leaf 14½ × 1⅜ inches Folk 109 Lines, 6 on a page Mode of writing, fair Breaks off in some places Injured

Purchased in 1924–25 from M R Ry K Ramaswami Ayyangaru, Retired Headmaster A V School, Magadi Bangalore district.

నల చరిత్రము-ద్విపద కావ్యము

NALACARITRAMU-DVIPADA KĀVYAMU

A Prabandha in the dvipada metre narrating the story of Nala—See R No 145 ante by Rāghavakavi of Chakrapuri

Incomplete

(వి-వి)—

అసమగ్రము ఆద్యంతములు లేవు నడుమంగూడ గ్రంథపాతము లెక్కువగాంగలవు వ్రాంత కన్నడమోడిది శైథిల్యము గలదు

ఇది చక్రపురి రాఘవకవి రచించినది ఆర్ నె 145 రు చూచునది

R No 751

Paper 10¾ × 9 inches Folk 161 Lines, 22 in a page Mode of writing good Contains mistakes and breaks off in some places Injured

Presented in 1924–25 by the Raja of Venkatagiri, Nellore district

విష్ణుపురాణము.

VISNUPURĀNA

A Telugu rendering of the Sanskrit work of the same name in six Amsas, written in accordance with the Visistādvaita system The author Appayadīksitārya of Śrivatsagōtra wrote this work while Kumārayāca bhūpāla was ruling at Venkatagiri

Complete

Beginning

శా. శ్రీవైకుంఠపురంబునన్ వెలసి ధాత్రిన్ శేషశైలంబునన్
దేవేంద్రాది సురాళిమనుజసం దృశ్యాభిరామాకృతిన్
సేవింపందగి శ్రీశరారిముఖులెంతే భక్తి గొల్వంగనే
దేవుండొప్పుచునప్పరేశుఁగొలుతున్ ధీయుక్తి నెల్లప్పుడున్

* * * *

ఉ. వాత్స్యజుఁడప్పయార్యుఁడభి వర్ణితశ్రీఫణిభాష్యభాట్టసం
ఖ్యాతస్వదశేషవిద్వదభి కాంక్షితతర్కనయప్రదుండు భూ
వత్స్వదపారశిష్యజనవర్ధన శోభనవాక్ప్రియుక్తి శ్రీ
మత్స్యముఖావతార పరమంత్రరహస్యవిచార శక్తుఁడున్

క. ప్రతివాదిభయంకరగురు
కృతలక్షణుఁడు వైష్ణవుండకృత్రిమభగవ
ద్వ్రతధృతి శ్రుతప్రకాశిక
కతిపయ శిష్యులకునొసఁగెఁ గారుణ్యమునన్

క. శేషాద్రి ఘనతటిల్లత
యోషామణి వెంకటాంబ యొగిఁగనెసుతున
ద్వేషున్ శ్రీవైష్ణవకుల
భూషున్ ధృతసత్యభాషు బుధకృతతోషున్

క. విష్ణుపురాణము భావ మ
వైష్ణవుఁడెఱుఁగం డనాది వాసనమష్టిన్
ఉష్ణాంశుఁగనియులూకము
తృష్ణగదిరిదివసమునందుఁ దిరుగంగలదే

సీ. శ్రీభాగవతము మహాభారతంబును
నద్వైతవేద్యమైనట్టివారు
తెలిఁగించిరటగాన తేటపడమహారి
పారమ్య మావిష్ణు భక్తివిధము
శ్రీ పరాశరమునిశిష్టాగ్రగణ్యుండు
విష్ణుపురాణంబు వెలయఁజేసె
అదియుఁగొందఱు యతుల ద్వైతమనితమ
భాష్యంబులోపలవ్రాసికొనిరి
అదియుఁగాదని రామానుజార్యవర్యు
డెట్లు వ్యాఖ్యానమొనరించెనట్లునెగడ

రమణ చెలువొందఁ విష్ణుపురాణమొకటి
తెలుఁగుగావించె నప్పయదీక్షితుండు.

* * * *

క శతమఖముఖకృతనుతికిన్
శతధృతి శితికంఠదేవసంయమిభృతికిన్
వితతాశ్రితహితసతికిన్
హతదితిసుతతతికి వేంకటాచలపతికిన్

End:

క ఇది విష్ణుపురాణంబున
సదమలమధ్యాయచయము సంగ్రాహ్యంబై
విదితాష్టసంఖ్యమైదాఁ
బొదలుచునష్టదళపద్మమోయన ప్రియమై

శా. అధ్యాయంబులనూఁదియిర్వదిట నాద్యంతంబులం జల్పమై
తద్ధ్యాంశంబుల నాఱిటం జెలఁగునే తద్విష్ణునామంబుచే
బోధ్యంబైనపురాణరత్నము మహాపూర్వార్థ సంబాధ్యమై
ప్రఖ్యాతాఖిలవిష్ణుసద్గుణ గణప్రార్థ్యంబుచింతింపఁగాన్

* * * *

రథబంధము

శ్రీలవేఁడెద వెంకటేశ్వర చిత్కటాక్షమునించిన
న్నేలు చయ్యనభక్తకల్పమహీజలక్షణలక్షితా
నీలనీరదరమ్యవిగ్రహ నిత్యసత్యసమన్వితా
కాళియాహిఫణస్ఫురన్మణికావిభావితసుస్థితా.

ఈ బంధనంమధ్యయందు శ్రీ వేంకటాచల రమణవినుతి యని
వున్నది.

మ. ఇదిభూభూషణ భూతవేంకటమహాపృథ్వీధరప్రాంతపూ
ర్వదిశామధ్యధరాధిపాలనమహారాజాగ్రణీసేవ్యభూ
రిదయాసాంద్రకుమార యాచధరణీభృద్వంద్య శ్రీవైష్ణవా
గ్ర్యదయాధ్యాప్పయదీక్షితార్యకృతిలో రంజిల్లుషష్ఠాంశమై

Colophon:

ఇదియును గలియుగ ధర్మంబులు వేదవ్యాసమునీశ్వరుండు కలి
యుగంబున స్త్రీశూద్రులును శ్రీ నారాయణ స్మరణయు శ్రేష్ఠమని

సకల యుగంబులకు వెలియగునట్టి యుగము ప్రళయకాలంబుల వర్తనలును జీవునకు గర్భజన్మజరామరణ నరకదుఃఖంబులు తేటపడఁబలుకుటయు భగవచ్ఛబ్దార్థ నిర్వచనంబును ఖాండిక్యకేశిధ్వజ సంవాదంబును యోగంబును మోక్షధర్మంబును తెలుపుటయు నను కథలంగలిగిన షష్ఠాంశము ఈ షడంశంబులుఁగల యీ విష్ణుపురాణము సర్వమును సంపూర్ణము

(వి-వి)—

సమగ్రము వ్రాఁత మంచిదే తప్పు లంతగా లేవు. శైథిల్యము మిక్కుటముగాఁ గలదు. గ్రంథపాతములు గలవు

ఇది రామానుజులవారు శ్రీ భాష్యమున వివరించినచొప్పు ననుసరించి చేయఁబడిన విష్ణుపురాణప్రతిఁ దెనుఁగుచేఁత-గ్రంథకర్త అప్పయ దీక్షితుఁడను వైష్ణవుఁడు వెంకటగిరి ప్రభువగు కుమార యాచభూపాలునికాలమున రచితమైనది

R No 752

Paper 10¼ × 9¾ inches Foll 404 Lines, 20 in a page Mode of writing, not good Full of mistakes but free from omissions Good

Transcribed in 1924–25 from a MS of Rajah of Venkatagiri, Nellore district

Bound in two volumes Foll 403 and 404 are left blank

శంకరసంహిత

ŚANKARASAMHITA

A rendering in Telugu of the Sivarahasyakhanda which is a portion of the Śankarasamhita of the Skāndapurāna, by Avadhanamu Pāpavapandita

Wants the introductory portion, otherwise complete

Beginning

క. శ్రీజగదాలోకద్విజ
రాజజ్వలనేక్షణా నిరంజనరాజ
త్తేజోమయ విగ్రహ వి
భ్రాజితగురుమూర్తి! పరమపావనకీర్తి!

వ. ఇట్లు నిఖిలపురాణప్రవచనసమర్థబుద్ధిసమేతుండగు సూతుండు శౌనకాది మహర్షులం గని యమందంబగు నానందంబు నొంది మీకు

కుమారకృతంబగు శూరాది సకల దనుజసంహారక బు సవిస్తరంబుగాఁ దెలిపితి నింక నమ్మహామహుండు — వించు శుభకరకార్యంబు జవి యంజేసెదనని మరల నిట్లనియె

End

తోదకవృత్తము

సర్వజగద్గురు సంబ శిలోలా
సర్వముజామర సంస్తుతశీలా
వాగ్వసుధానల వాయుఖలీలా
ధూర్వహసజ్జన తోషకహేలా ।

Colophon

ఇది శ్రీపరమేశ్వర వరప్రసాదలబ్ధ పాండితీచతుర సరసతరావధాన కులకలశ జలనిధిసుధాకర కోదండరామకుమార పాపయపండితేంద్ర విరచితంబగు శ్రీశంకరసంహితయను మహాప్రబంధంబునందు సర్వం బును నుపదేశకాండము సంపూర్ణము

(వి-వి)—

సమగ్రము. రెండు సంపుటములుగా వ్రాయఁబడినది వ్రాఁత మంచిదిగాను విచ్ఛలవిడిగా నసందర్భముగా నున్నది తప్పులు మెండుగానున్నవి శైథిల్యము లేదు గ్రంథపాతములు లేవు

స్కాందపురాణము శంకరసంహితలోని శివరహస్యఖండమున కిది తెలిఁగింపు బాలసరస్వతి వెంకటాచల కవి మొదలగువారు పలువురీ గ్రంథమును దెలిఁగించిరి. కాని యీ తెలిఁగింపు వానికంటె వేఱయినది అవధానము పాపయ పండితుఁడు దీని రచియించెను గ్రంథావతరణిక లేదుగాన గ్రంథకర్తనుగూర్చి విశేషము తెలియఁగ రాదు

R No 753.

Palm leaf 14¼ × 1½ inches Foll 87 Lines, 7 in a page Mode of writing, good But not free from mistakes and omissions Slightly injured

Purchased in 1924–25 from M R Ry Pendyāla Subrahmanya Sastri, Pandit, Rajah's High School, Pithapuram

(*a*) ఉషా పరిణయము

USĀ PARINAYAMU

Foll 1*a*—14*b*

A Prabandha in the Yaksagāna metre narrating the story of the marriage of Usā, daughter of Bānāsura with Aniruddha, grandson of Krisna, by Cannaya, son of Krisna of Ātrēyagotra and Āpastamba-sutra

Complete

Beginning

క శ్రీరుక్మిణీ కుమారుని
కూరిమిపుత్త్రి నరిరుద్ధుగుణగణ్యునిఁదాఁ
గోరియుబాణతనూభవ
యారయఁగల గూడి పెండ్లియాడిన కథయుౝ.

జంపె.

వివరించుటకు నేను వేడుకలుకొనసాగ
కువలయేశునిపౌత్త్రిఁ గోరిభజియింతుౝ
మదనాత్మజుఁడు వనియు
మఱినాత్మలోపలను
ముదముమీ అనిరుద్ధు
వదలకను గొలుతుౝ-
శిష్యుండుశ్రీగురుని సేవచేసినరీతి
ఋష్యకేతనుఁ జాలరూఢిగాఁ దలఁతుౝ.

End

వన్నెమీఱఁగ నార్యవరులచేఁ జాల
చెన్నయనామంబు చెలఁగినవాఁడ
పద్మనాభస్వామి పాదముల్ హృదయ
పద్మంబునను నెంతో పటువుగానిలిపి
భామ యుషాకన్య పరిణయమనఁగ
నీమహిారచియించితి యక్షగానంబు
భూచక్రమందును పూజితంబమర
ఆచంద్ర తారార్కమై యొప్పుచుండ.

(వి-వి.)—

సమగ్రము వ్రాఁత చక్కనిది. తప్పు లున్నవి శైథిల్యము కలదు గ్రంథపాతము లున్నవి

శ్రీకృష్ణుని పౌత్రుఁడగు ననిరుద్ధుని బాణునికూఁతురగు నుషాకన్య వివాహామాడు కథ యక్షగానరూపమున నిందుఁ జెప్పఁబడినది గ్రంథకర్త పేరు చెన్నయ

(b) కీర్తనలు.

KĪRTANALU

Foll 15a—50a

A collection of philosophical songs based on Kṛsnalīla etc Most of them were composed by Cannava, the author of Usāpariṇaya described under subdivision (a) of this No

Complete

Beginning:

శ్రీకరమగు పరశివుడే యింతయు
సిద్ధబ్రహ్మమునై చెలఁగుఁగా
లోకములును నాలోకముకవలను
చీకటి వెలిగే చిన్మయమూర్తియు
శ్రీకరమగు పరశివుడే యింతయు
సిద్ధబ్రహ్మమునై చెలఁగుఁగా.

పల్లవి

ప్రాకటముగ తచ్ఛక్తియుతానై
ప్రబలిననాదము బిందువునై
జోకతోకళయై చూడరుద్రుఁడై.

* * * *

End:

లాలిగురుపుత్రికిని లాలి ఓరన్నా
లాలినిర్గుణు ప్రాణలలన కోరన్నా
మేలుగా ముమ్మూర్తులమెలఁత కోరన్నా
చాల యిటరీతియు సల్పు సఖికన్నా

* * * *

కలిమి లేములు రెండు ఘనమాయెరన్నా ।
కలిమి లేములు రెంటికడ వెల్లురన్నా ।
తలపంజూడగరాని తానె తానన్నా ।
పలుమాటలేల యిక యిలవరిచి చెన్నా ।
లాలి గుడపుత్త్రికిని లాలి ఓరన్నా ।

(వి-వి)—

సమగ్రము వ్రాంత తిన్ననిదే. తప్పులున్నవి. శైథిల్యము, గ్రంథపాతములు గలవు.

వేదాంతము కృష్ణలీలలు మొదలగు విషయములపై నిందు విడి విడి కీర్తనములు పెక్కులు గలవు ప్రాయికముగా నివి యెల్ల 'చెన్నయ' రచియించినవే

(c) యయాతి చరిత్రము

YAYATI CARITRAMU

Foll. 50a—79b

A Prabandha narrating the story of Yayāti, father of Pūru of the lunar dynasty, as found in the Śrī Bhāgavata.

Contains the first Āśvāsa only.

Foll. 79b—87: Contain some topics on Astrology.

Beginning:

క. శ్రీరామా సీతేశ్వర
కారుణ్య కృపాకటాక్ష కామిత ఫలదా ।
సారసలోచన సురనగ
ధీరా దశరథ (కుమార ?) దీనార్తిహరా ।

ఏ అభ్యుదయ పరంపరాభివృద్ధిగా శ్రీమన్మహా భాగవత ప్రకారంబున యయాతి చరిత్రంబను ప్రబంధంబు రచియింపంబూని యిట్లని నుతియించెద.

End:

ధరాధరేంద్ర ధైర్యమానదానశీల భూషణా
సురేశకోటిబాలె భూతిసూర్య వంశమండనా
హిరణ్యగర్భుజేయు లోకమెల్ల యేరియొప్పినా
పరాపరాపరాత్మ దేవ పంకజాక్ష రాఘవా ।

Colophon.

ఇది శ్రీమదాపస్తంబసూత్ర పవిత్ర ... సకల సద్గుణ జనానందపాత్ర ... చన్నయనామధేయ ప్రణీతంబైన యయాతి చరిత్రంబను మహాప్రబంధంబునందు ప్రథమాశ్వాసము

కడపట ౧౧ పుటలలో జ్యోతిష విషయములు వ్రాయబడినవి

(వి-వి)—

అసమగ్రము ప్రథమాశ్వాసము మాత్రమే ... తిన్న నిదే, తప్పులున్నవి శైథిల్యమించుక గలదు ... పాఠములు గొలందిగాఁ గలవు

యయాతి చరిత్రమని పేరుగల యీ మహాప్రబంధము చెన్నయ యనువానిచే రచింపఁబడినది

R No 754

Paper $10\frac{3}{4} \times 8\frac{1}{4}$ inches Foll 210 Lines, 2 in a page Mode of writing, not bad Contains mistakes Good

Fol 210 is left blank

Transcribed in 1925-26 from a MS of Zamindar of Challapalli, Kistna district

దేవీ భాగవతము

DĒVĪ BHĀGAVATAMU

A rendering in Telugu of the Sanskrit work of the same name, by Pāpayarādhya of Vēmanāradhya family

Contains the Skandhas 8—12 complete

Beginning:

క. శ్రీకాంచీపుర వల్లభ
లోకాతీతానిటాల లోచన పూర్ణ
ప్రాకామ్య నిగమవర్ణ్యక
ధాకలిత గుణాభిరామ దైవలలామా!

వ దేవా సకల పురాణేతిహాస కథా సుధాస్వాదన నిష్టంద్రులగు నమ్మునిచంద్రులకుఁ దన్మనోరథరథ చోదనాసూతుండగు సూతుం డిట్లనియె

శా॥ శ్రీవాణీ గిరిజాంగనల్ పదనఖశ్రేణీ ప్రతిచ్ఛాయలన్
సేవాకాలములందుఁ గాంచిపతులం జిహ్మంగవారెల్లర
న్వీక్షించి యుగాంతరంబుల నిజవ్యాపారసంసిద్ధికై
ప్రోవల్లట్టి సృజించెనంచుఁదలఁపన్బొల్పారుఁ జిద్రూపిణీ !

End.

క॥ నిత్యానుభావ భాస్వద
పత్సమయోద్రేక తిమిర భాస్కర సత్యా
సత్యానుగ్రహ నిగ్రహ
మృత్యుంజయ చక్రితాబ్జ మిత్రా మిత్రా !

విద్యున్మాల.

భావాభావా కారాధారా
దేవా శ్రీవాణీశా ధీశా
జీవాజీవా లీలా లోలా
సేవాధీవ ద్రక్షాధ్యక్షా !

క॥ దేవీ భాగవత స్కం
ధావళి ద్వాదశము పచ్చమాంబా జగ్గ
ణ్మావరుల కభీష్టార్థ
శ్రీవెలయఁగఁ జేసి సుప్రసిద్ధిం జెందున్

Colophon:

ఇది శ్రీపరమ శివాద్వైత భావనా సాధ్యసిద్ధ సారస్వత విద్యాసా న్నిధ్య వేమనారాధ్యవంశార్ణవ కళానిధాన పాపయారాధ్యాభిధాన ప్రణీతంబైన శ్రీదేవీభాగవతంబను మహాపురాణంబునందు ద్వాదశ స్కంధము

(వి-వి.)—

8 నుండి 12 స్కంధముదాఁకఁగలదు.

వ్రాఁత కొంత చెడ్డది. కొంత మంచిది. తప్పులున్నవి. శైథిల్యములేదు గ్రంథపాతములు లేవు.

ములుగు పాపయారాధ్యులవారు రచియించిన దేవీ భాగవతమున భాగము.

R No 755

Paper $10\frac{3}{4} \times 9\frac{3}{4}$ inches Foll 200 Lines 20 on a page Mode of writing not bad Contains mistakes and breaks off in many places. Good

Restored in 1925–26 from a MS purchased from M R Ry Velam Venkataraya Sastri, Alurpadu Kodavalur post, Nellore district

స్థలత్రయ పురాణము

STHALATRAYA PURĀNAMU

Same work as that described under R No 709 *ante*

Complete

(వి-ని)—

వ్రాంత మంచిది తప్పులున్నవి శైథిల్యము గ్రంథపాతము లు మిక్కిలి కలవు.

ఇది ఆర్. నెం 709 దున వర్ణితమైన గ్రంథమే

R No 756

Palm leaf $16 \times 1\frac{3}{8}$ inches Foll 53 Lines, 6 on a page. Mode of writing, good but contains mistakes, breaks off in some places Injured

Purchased in 1925–26 from Pendyala Venkatasubrahmanya Sastri, Pandit, R C H High School, Pithapur, East Godavari district

భగవద్గీతలు

BHAGAVADGĪTALU

A metrical rendering in Telugu of the well-known Bhagavadgita by Dattoji Pandita

Incomplete

(వి-ని.)—

ఆద్యంతములు లేవు. అసమగ్రము. వ్రాంత తిన్ననిదే తప్పు లున్నవి. శైథిల్యము గ్రంథపాతములు కలవు

వేముగంటి దత్తోజి పండితుండు రచించిన భగవద్గీతా పద్యకావ్య మిది. ఆద్యంతములు లేవు కాన గ్రంథకర్త విషయమిక్కడ విడువఁ బడినది.

R No **757.**

Paper 10¾ × 9¾ nches Foll 76 Lines, 20 in a page Mode of writing not bad Contains mistakes but free from omissions Good

Restored in 1925-26 from a MS of the Government Oriental MSS Library, Madras

Foll 76 is left blank

కాశీమహిమార్థ దర్పణము.

KAŚĪMAHIMĀRTHADARPANAMU

A rendering in lucid Telugu prose dealing with the greatness and religious sanctity of the town Kāsī (Benares) It seems that this work was based on a similar work in Kannada language The author, Nanjarāja of Kalule was the younger brother of Devarāja, son of Vīrarāja and grandson of Doddarāja, who was the commander-in-chief of Mysore. The author composed several works in Telugu and was a great writer in Kanarese

Incomplete

Beginning

ఒకానొక కాశీపట్టణము భూమియందు వున్నదైనాగాని అక్కడ వాసంచేసుకొని వుండే వారికి పునర్భవాదులులేవు గనుక తాను భూమి యందయినాగాని స్వర్గమందు వుండేవారికి పునరావృత్తిగలదు. తనయందు వుండే వారికి పునరావృత్తిలేదు గనుక తాను స్వర్గమున కంటె క్రిందుగావుండేటిదయినా మీదయినదుగాని తాను కోటకొత్తళ ములచేత కట్టబడినదయినా భవబంధములను విడిపించును.

Colophon.

మఱియును గర్ణాటభాషా విరచితంబుగా మహాశూరసేనాధిప దొడ్డరాజ పౌత్ర వీరరాజపుత్త్రదళపతి దేవరాజానుజ కళులె నంజ రాజ భూపాలుండు స్కాంద పురాణోక్తంబుగా కాశీమహిమార్థ దర్పణ మందు మణికర్ణిక యుత్పత్తి చెప్పిన యిరువదియాఱవ అధ్యాయము

End

గంగామహిమ చెప్పేటివారికి సకల పాప పరిహారము మా యామోహితులయినవారికి గంగ ఒక్క నది మాత్రము గనిపించును. జన్మాంతర సంస్కారముచేతను గంగయొక్క భక్తి దొరకును, ఆ భక్తి గలిగినవారికి బ్రహ్మ అమరావతీ పట్టణము మొదలయిన వాటియందు విడిది చేసుకొనియుందురు.

(వి-వి)—

అసమగ్రము. వ్రాంత మొకమాదిరిగ నున్నది తప్పు లున్నవి. శైథిల్యము లేదు గ్రంథపాతములు గలవు

స్కాంద పురాణమందలి కాశీఖండమునకిది తెలుగయియుండును. ఇందు కాశీ క్షేత్ర మాహాత్మ్యము ఓరవిగా చెలుపఁబడినది. కన్నడమున రచితమయినదానిఁబట్టి యీ తెలుఁగుచేత యేర్పడినట్లున్నది మైసూరు సేనాధిపతి యగు కళులె దొడ్డరాజు మనుమఁడును, వీరరాజు కొడుకును, దేవరాజు తమ్ముఁడును నగు నంజ రాజు దీని రచియించెను ఈతఁడు తెలుగున హాలాస్య మాహాత్మ్యమనగు వచన గ్రంథములను మఱికొన్నింటిని రచియించినాఁడు

R No **758**

Paper 10⅜ × 9⅜ inches Foll 352 Lines, 20 in a page Mode of writing, bad Contains mistakes and breaks off in some places Good

Restored in 1925–26 from a MS of the Government Oriental MSS Library, Madras

Bound in two volumes

పార్థసారథి విజయము.

PĀRTHASĀRATHI VIJAYAMU

A Telugu rendering in the Yaksagāna metre narrating the story of the tenth Skandha of the Śrībhāgavata The author Kuppanakavi of Alūr was a disciple of Kastūriranga and has dedicated this work to God Pārthasārathiswāmi worshipped at Triplicane, Madras The work was written at the instance of Vēnkatācalanrpāla, who was the elder brother of Rāmānuja and Nārāyana sons of Tiruvēnkataksamādhinātha of King Dāmōdara's family The author also wrote Rāmāyana in the Yaksagāna metre at the instance of the said Vēnkatācalanrpāla

Complete

Beginning

శా శ్రీలక్ష్మీవదనార విందము నిజశ్రీ ద్దర్పణి
గ్వేలన్మూర్తిని ముద్దు గులుకఁ జగతీ విఖ్యాతమిత్రాకృతిఁ
జాలఁ రంజిలు పార్థసారథి యశస్సౌభాగ్యసద్వైభవ
శ్రీలఁ సానుజు వేంకటాచల విభుఁ జెల్వొందఁగా బ్రోవుతఁ.

సీ. శ్రీరమారమణీ సంతోషప్ర
దాయకుం డతులితసాయకుండు
కమనీయకుముద పుష్కరిణీతటీఖేల
నాదరుండు సరోరుహోదరుండు
ఘనతర భాస్కరాంగ విమానవిహరణ
రంజనుండు విపక్షభంజనుండు
బలధనంజయ ముఖ్య భక్తనికాయసు
శ్రీకరు డతుల గుణాకరుండు.

పార్థసారధి వరకృపా భవ్యశరధి
ప్రబలురామానుజేంద్ర నారణనృపాల
వర్యగోపాల కాగ్రజవరుని వేంక
టాచలేంద్రునిఁ బ్రోవుతమహరహంబు.

* * * *

ప్రకటించి నన్నయ భట్టాద్యులైన
సకలాంధ్రకవుల నిచ్చలుఁ గొని యాడి
కవితా ధురంధరుఁ గస్తూరిరంగ
కవిని మద్గురుని వేడ్కను సన్నుతించి

* * * *

కథయెల్లదశమమహాస్కంధంబుగాన
నవితెనింగింపనే నాత్మఁదలంచి
ప్రవిమలధీయుక్తిఁ బరగుచున్నంత

* * * *

ధీనుత శ్రీమదాత్రేయ గోత్రుండు
భానుతేజుండు గృపాసమృద్ధుండు

* * * *

దామోదరావనీధవుని వంశజుఁడు
శ్రీమహితాచార చిరగుణాధికుఁడు
తిరువెంకటక్షమాధిపుని నందనుఁడు
సరససాహిత్య లక్షణ విచక్షణుఁడు

* * * *

అసదృశగోపాలకా వనీపాల
గసకనారాయణ రామానుజేంద్రు
తెలిపిసోదరులు గా నెంచునగ్రజుఁడు

* * * *

అతిశయంబుగను జెన్నలరఁ గొల్వుండి
నను నరసింహోర్వనాసమున్నతుని
ఘన సత్కవిత్వలక్షణ విచక్షణుని
కస్తూరిరంగ సత్కవి శిష్యభూప
కస్తుత్యుఁగుప్పనకవినిరప్పించి

* * * *

అరసి రామాయణ యక్షగానంబు
నచలితంబుగ మదియాంకితంబుగను
రచియించి యొసఁగి తారవితారకముగ

* * * *

జననుతంబుగఁ బార్థసారథి విజయ
మను పేరు దనరమదంకితంబుగను

* * * *

షష్ఠ్యంతములు.

అర్ధచంద్రికలు

కవిజనసంరక్షణ దక్షునికిన్
అవిరళ విక్రమ హార్యక్షునికిన్
అనుపమ బంధుజనావనరతికిన్
జనరంజన భుజశౌర్యోన్నతికిన్
ఘనశైలాధిక గురుతరధృతికిన్
సలలిత వేంకటాచల నరపతికిన్.

End.

క. చోళపురీ మహితాన్వయ
పాలననిఖిలాకృతార్థి భరణధురీణా
లాలిత సత్కవిజనకలి
తాలంకార ప్రవేచనాద్భుత ధిషణా !

Colophon

ఇది శ్రీలక్ష్మీనృసింహ దయాసంపాదిత సరస సాహిత్య విరాజితా లూరి వేంకటేశ్వరార్య వరసమాంబా తనూజాపస్తంబ సూత్ర కాశ్యప గోత్ర పవిత్ర కస్తూరిరంగ సద్గురు పాదారవింద భజనానందిత హృత్స రోజ కస్తూరి (?) కుప్పన కవిరాజ ప్రణీతంబైన పార్థసారధి విజయంబను మహా భాగవత యక్షగాన ప్రబంధంబునందు ప్రద్యుమ్న సంభవం బును, శంబర వృత్తాంతంబును, వి

ప్రసుతుల మరలం దెచ్చుటయు ననుకధలం బ్రధితంబగు దశమస్కంధ మున నుత్తరభాగము సంపూర్ణము

(వి-వి)—

సమగ్రము రెండు సంపుటములుగానున్నది వ్రాంత చకక్ర నిదిగాదు తప్పు లున్నవి శైథిల్యము లేదు. గ్రంథపాతములు లల్పముగాం గలవు

ఇది యక్షగానముగా రచియింపంబడిన భాగవత దశమస్కంధము. గ్రంథకర్త। ఆలూరి? కుప్పన కవి కస్తూరిరంగకవి శిష్యుండు శంకరవిజయ మీతని కృత్యంతరము. తిరువల్లికేణిలో వెలసిన పార్థ సారథిస్వామి కిది యంకితము సేయంబడినది చోళపురపు దామో దర రాజు వంశమువాండును, తిరువేంకట క్షమాధిపుని కొడుకును, రామానుజ, నారాయణ నరపాలుర కగ్రజుండునగు వెంకటాచల నృపాలుని ప్రేరణమున నిది రచింపంబడినది ఈ కవి దీనికిం బూర్వ మీతని ప్రేరణముననే రామాయణమును యక్షగానముగా రచి యించెను

R No 759.

Paper 10⅜ × 9⅜ inches Foll 4 Lines, 20 in a page Mode of writing bad Full of mistakes Breaks off in some places Good

Restored in the year 1925–26 from a MS of the Government Oriental MSS Library, Madras

నల్లందివారి వంశావళి.

NALLANDIVĀRI VAMŚĀVALI

A short genealogical history relating to the Śrivaiṣṇavas of the Nallandigal family of Śrirangam

Complete

Beginning.

సీ. శ్రీయుఃమేల్మంగ తాయా . . .
శస్తకస్తూరి కాసారమిళిత
పరిమళలహరీ విభాస్వర కౌస్తుభ
హారవిశాలమృదంగ .

* * *

వనరాశిగాంభీర్య వైష్ణవకులధుర్య
ధరణీంద్ర ధైర్య ప్రతాపసూర్య!
ఆలకింపుము భవదన్వయస-జాత
విఖ్యాత పౌరుషవృత్తులెల్ల
ధరనూటయెనిమిది తిరుపతులందును
కనకరత్నవిచిత్ర కలితశృంగ
మభ్రంకషోత్తుంగహర్మ్య సరదంగ ?
మజ్జాబ్జ నీరూజదమితభృంగ
మగునట్టి శ్రీరంగమందు శ్రీహరికిని
వాస యోగ్యంబయి పరమవైష్ణ
వాచార్య సేవితంబగుచు డెబ్బదిరెండు
సింహాసనంబులచేతఁ దనరి
యచ్చట వేదవేదాంగ పారంగతుం
డనఘుఁడై యన్నిట నధికుఁడగుచు
మీఱు కూరత్తాళువారు నానాకవిప్రుఁ
డలరు నమ్మేటి నెయ్యంబు చెలఁగ
తన శిష్యులందు నుత్తమగుణాఢ్యుండైన
నల్లందిఘల్ వంశనారణేంద్రు
పిలిచి యీ శ్రీరంగతలము మ్లేచ్ఛాక్రాంత
మైనచో నునికి యనర్హమనుచు
రంగవల్లభునిఁ గేరళభూమిలోనుంచి
యఱువది యబ్దంబులాయెఁ గనుక
నీ తురుష్కులనోంచి యిచ్చటికాగంగ
భర్తను దోడ్తెచ్చుపాటి నేర్పు
మఱియొకర్తరికి లేదు మంత్రశక్తిగలట్టి
యోధవు నీవాటనానరునీదు.

* * * *

End

అతని కూరిమి తమ్ముఁడైన కస్తూరయ్య
ప్రతిలేనిబుద్ధిచేఁ బరిఢవిల్లి
అప్పాజికైవడి నలయుగంధరుమాడ్కి
స్వామి కార్యముపట్ల జాగ్రతఁ గని
రౌతురాణువవారి రీతిగాఁ నడపించి
బంధుకోటులకు సంపదలొసంగి

* * * *

నీచేతఁ గైకొన్న యాచకుఁడల్ల కు
బేరుని కప్పులు పిల్చియిచ్చు
నినుశరణంబు చెందిన శాత్రవుఁడు నీకు
పరమ మిత్రుండయి పరిఢవిల్లు
నీగుణములను వర్ణింపఁగా శక్యమా
భారతీపతి బృహస్పతులకైన
నేర్చినమాత్రంబు నే రచియించితి
కైకొనవయ్య జగన్నుతనయ

* * * *

చెలఁగుదండాడ వరదదేశికవతంస
శంఖచక్రాంకిత భుజాగ్రసచివహంస
తిరుమలాచార్యులకుమార స్ఫురదుదార
అర్థిమందార ! అయ్యవారయ్య ధీర !
ధరణివర్ధిల్లు మాచంద్రతారకముగ.

(వి-వి)—

సమగ్రము వ్రాఁత మంచిదిగాదు తప్పుల కుప్ప శైథిల్యము లేదు అకడకడ గ్రంథపాతములు గలవు

శ్రీరంగక్షేత్రమున వసించుచున్న నల్లందిఘుల్ వంశమువారగు వైష్ణవులచరిత్ర మిందుఁగలదు దీనిని రచించినవారెవరో యెఱుఁగరాదు. ఇందుఁ జరిత్రోపయుక్త విషయములు గొన్నిగలవు

R No 760

Paper 10¾ × 9¾ inches **Foll** 224 **Lines**, 20 in a page **Mode of writing**, not good full of mistakes

Restored in the year 1925-26 from a MS of the Government Oriental MSS Library, Madras

శ్రీనివాస విలాసము

ŚRĪNIVĀSA VILĀSAMU

The greatness of God Śrīnivāsa worshipped at Tirupati as described in the Vārāha, Vāmana, Brahmānda, Pādma, Garuda Skānda and Mārkandēya Purānas is written in Dvipada metre The work contains six Āsvāsas and is also known as Śrīnivāsa vilāsa sēvadhi The name of the author is Vēnkataiya of Ālūr

Beginning

శ్రీకాంతకిరవుగాఁజెలఁగు పేరురము
వైకుంఠమిదెయంచు వంచినకరము
మెఱసినిగ్గులుగులుకు మకరకుండలము
లలరుకౌస్తుభశోభహారమండలము
కంతుసంతునకు నగ్గళమైనగళము
వింతదర్పణమునవ్వేఁడుగండతలము
కరుణఁజిలుకువెడందకన్నుఁదీవి
చిఱునవ్వుతేటరంజిల్లుకెమ్మోవి
కప్రపునామంబు కళలీను మోము
దీప్రకిరీటంబు తెఱఁగొందుగోము
ఘనకటీతటబద్ధకనకాంబరంబు
కనదురుమేఖలాగణడంబగంబు

* * * *

విలసత్సరోజాక్షు వేంకటాధ్యక్షు
భావించి సేవించి ప్రార్థించినతులు
గావించిమఱియు జగత్త్రయీజననిఁ
గలశాంబునిధిరాజకన్యకామణిని
నలమేలుమంగమ్మ నర్మిలిఁగొలిచి

* * * *

వరలంగవాధూల వంశావతంసు
వాచాతిగజ్ఞాన వైభవు నస్మ
దాచార్య నన్నాది నప్పలాచార్య
భజియించి వాల్మీకి బాదరాయణుని

* * *

ధరసంస్కృతప్రాకృతముఖభాషలను
ద్రవిడాంధ్రములఁ బ్రబంధము లెన్నియైన
సవరించితివిమాకు సంతసంబెసఁగ
నాకకృతి శేషాచలోరువైభవము
ప్రకటితాలంక్రియాస్పదవర్ణనలను
నిసువకశృంగారవీరాద్భుతాది
రసములు భావముల్ రంజిల్లునట్లు
ద్విపదలోకులకెల్లఁ జెలివిగ
. . తెనుఁగునఁ దేటగావించు
వారాహవామనబ్రహ్మాండపాద్మ
గారుడస్కాంద మార్కండేయముఖ్య
బహుపురాణోక్తి సంబంధంబువలన
గహనమై పెనగొన్నకథలనుగూర్చి

* * * *

కనటుచేర్చిప్రసిద్ధకథ సంగ్రహించి
వెనఁజిత్రకథచాల విస్తృతరీతి
గదియించిపునరుక్త కథఁద్రోచి మొదలు
తుదయేర్పఱించి బంధురసంగతులను

* * * *

వెలయఁజెలుఁగున ద్విపదకావ్యమున
నలవేంకటాద్రిమాహాత్మ్యమింపొంద
శ్రీనివాసవిలాససేవధియనఁగ

భూనుతవిఖ్యాతి బొసఁగసల్పెదను.

End:

వరుసగా వారాహవామన పాద్మ
గరుడపురాణాది కథితమార్గమున
వివరించినట్టి శ్రీవెంకటాధీశ
భువనాద్భుత చరిత్రమును సంగ్రహించి
యెల్లవారలు విని యింపొందునట్లు
తెల్లమిగాఁ జేర్చి తెనుఁగున ద్విపద
లొప్పొంద రసభావయుక్తి సంగతుల
వఱలి యస్మాదశవర్ణనల్మెఱయ

<u>శ్రీనివాసవిలాస సేవధియనంగ</u>
పూనిమహాకావ్య పూర్ణలక్షణము
గలుగనే నొనరించు కబ్బంబు జగతి
లలితసందర్భ కళ్హారసజ్ఞులకు
పరమభక్తులకును బండితేంద్రులకు
సరసచిత్తులకు మాత్సర్యదూరులకు
వీనులనమృతంపు వెల్లి జల్లుచును
మానితానందంబు మదినించుఁగాత !

*　　　*　　　*　　　*

శ్రేష్ఠలూర్యన్వయ శ్రేష్ఠశీలుండు
శ్రేష్ఠమహాశయ శ్రీధురీణుండు
గోత్రభారద్వాజ గోత్రవర్ధనుఁడు
సూత్రదాపస్తంబ సూత్రానువర్తి
అష్టభాషాకవిత్వార్జిత ప్రోద్య
దష్టావధానవిఖ్యాతబిరుదుఁడు
శ్రీకృష్ణయార్య లక్ష్మీగర్భవార్ధి
రాకాసుధానిధి రాజపూజితుఁడు
వివిధవిద్యాశాలి వేంకటార్యుండు
సవరించు శ్రీనివాస విలాసమునను
హారువొందునిది యెషష్ఠాశ్వాసమగుచు॥
ధరఁబొల్చు నాచంద్రతారార్కముగను

(వి-వి.)—

సమగ్రము వ్రాఁత మంచిదిగాదు తప్పుల కుప్ప శైథిల్యము గ్రంథపాతములు లేవు

తిరుమలపై వెలసిన శ్రీనివాసమూర్తి మాహాత్మ్యాదికమును వారాహ వామన బ్రహ్మాండ పాద్మ గారుడస్కాంద మార్కండేయాది పురాణములనుండి సంగ్రహించి శ్రేష్ఠలూరి వేంకటార్యుఁడనుకవి యారాశ్వాసముల ద్విపద ప్రబంధమునుగా దీనిని రచియించెను శ్రీనివాసవిలాససేవధియని యుఁగవి దీనిఁ బేర్కొనెను

R No 761

Paper 10¾ × 9¾ inches Fol[1] 40 Lines, 20 in a page Mode of writing, not bad Contains, mistakes but free from omissions Good

Restored in 1925-27 from a MS of the Government Oriental MSS Libiarty, Madras

Fol 40 is left blank

వేంకటేశ్వర వచనాలు

VĒNKATĒSVARAVACANĀLU

Same work as that described under R No 219 *ante*

Contains only 53 Vacanas

Beginning ·

శ్రీ వేంకటగిరిదేవా ! నాదేహంబు నీవుండెడి నిత్యనివాసంబు నాజ్ఞానవిజ్ఞానంబులు మీ యుభయపార్శ్వంబుల దీపంబులు నామకుఁ జెమటల యార్పులు మీయిరుదెసలం బట్టెడు నాలవట్టంబులు నామనో రాగంబు మీకుఁ జెంద్రకావి వలువ నీకు మ్రొక్కనెత్తిన చేతులు రెండును మకరతోరణంబులు నాభక్తిగొ మీకు సింహాసనంబు నామేనంబొడమిన పులకలు మీకు గుములుగూర్చి సమర్పించిన పూబంతులు నిన్నునుతించిన నుతుల యక్షరరవంబులు భేరీభాంకార ఘంటానినాదంబులు నా పుణ్యపరిపాకంబులు నీకు నైవేద్య తాంబూలాదులు మదీయ నిత్యసేవా సమయ నిరీక్షణంబులు నీసర్వాంగంబుల నలఁదిన తట్టుపునుఁగు నాసాత్త్విక గుణంబులు నీకు ధూపపరిమళంబులు నీవు దేవుడవు నేనర్చకుండను ఈరీతి నిత్యోత్సవంబు నాయందు నవధరించగదవే శ్రీ వేంకటేశ్వరా !

End:

కేశవ, నారాయణ, మాధవ, గోవింద, విష్ణు, మధుసూదన, త్రివిక్రమ, వామన, శ్రీధర, హృషీకేశ, కేశవ, పద్మనాభ, దామోదర, సంకర్షణ, వాసుదేవ, ప్రద్యుమ్న, అనిరుద్ధ, పురుషోత్తమ, అధోక్షజ, నారసింహ, అచ్యుత, జనార్దన, ఉపేంద్ర హరి, శ్రీకృష్ణులనియెడు చతుర్వింశతి నామంబులు ముక్తికిందావులు పుణ్యముల కునికిపట్లు.

(వి-వి)—

అసమగ్రము. ౫౩ వచనములు మాత్ర మిందుఁ గలవు. వ్రాఁత యొకమాదిరిగా నున్నది తప్పు లున్నవి. శైథిల్యము లేదు గ్రంథ పాతములు లేవు.

ఇది ఆర్ నె 249 రున వర్ణితమైనదే కాని యిది యారంభ
మునుండి కలదు దీని రచియించిన వారెవ్వరో యెఱుఁగరాదు

R No 762

Paper 10¾ × 9¾ inches Foll 97 Lines, 20 in a page Mode of writing good Free from mistakes and omissions Good

Transcribed in 1926–27 from a MS of M R Ry Rao Sahib G V Ramamurthi Pantulu, Parlakimedi Ganjam district

Fol 97 is left blank

లక్ష్మీనారాయణ విలాసము.

LAKSMINĀRAYANA VILĀSAMU

A Prabandha in the Yaksagāna metre describing the story of the marriage of Laksmi with God Nārāyana, by Acyutarāmakavi (author of Suratānīparinava) of Vāranasi and Appalāryakavi of Daruvur, who were assisted by Appalārya of Kondūpalli The work has been dedicated to God Kūrmanātha worshipped at Śrīkūrmaksētra in the Ganjam district

Complete

Beginning

ఉ॥ శ్రీనెఱిఁ గొందవత్తమునఁ జేరిచినన్నురమాన జేసినాఁ
డానని యర్థినోయనుచు నయ్యచలన్సతతంబుమాపుకన్
బూనిన యాదికూర్మపతి పూర్ణదయానిధిఁ భక్తలోకసం
తానుఁడు మాకజస్ర ఫలదాయకుఁడై విలసిల్లుఁగావుతన్.

సౌరాష్ట్రి రాగము - త్రిపుట

శరణు శరణు హరీ !

పరమపూరుష దీనపోషణ పద్మనాభ జనార్దనా ?
వరద కేశవ భక్తవత్సల వాసుదేవ దయానిధీ ! శరణు.
భావభవ శతకోటి సుందర పాణిసంభృతమందరా !
శ్రీవధూవర చిన్మయాత్మక దేవదేవపరాత్పరా ! శరణు
నిరుపమానంద స్వరూపక నిఖిలభువన ప్రాపకా
పరమహంస మనోబ్జ భాసుర నరహరీ మురమర్దనా

నిర్మలాంతఃకరణ మానవశర్మదా జితదుర్మదా
భర్మచేల యనంతవామన కూర్మనాథ త్రివిక్రమా !

* * * *

క. మఱిఁగంటి భట్టగన్వయ
శరనిధి రామానుజార్య చంద్రునివిద్యా
గురు వద్దురు సేవించెద
సకలకవిత్వార్థసార సంగ్రహబుద్ధిన్.

* * * *

సీ. శ్రీరమారమణ సంసేవాపరుండు సం
గీత విద్యానిధి కీర్తిరతుఁడు
చతురుండు రామానుజార్య పౌత్త్రుఁడు సత్య
సంధుండు శాంతుండు సద్గుణమణి
యైనరంగాచార్య నమలగుణాఢ్య వేం
కటలక్ష్మికిని సుతాగ్రణియురుగుణ
భవ్యుండు శ్రీకొండు పర్త్యప్పలార్యుండు
మముఁజూచి యిట్లనె మధురఫణితి
మను సురతాణిపరిణయ మొనరఁబద్య
కావ్యమును రచియించిన కరణి నీసిరి
కన్నె పెండిలి కత యక్షగానముగనొ
నర్పఁదగినది మీకృతి నేర్పునకును

వ. అదియును శ్రీమత్పద్మపురాణోక్త ప్రకారంబున ఘటించి లక్ష్మీనారాయణవిలాసంబను నామంబున శ్రీకూర్మనాథున కర్పించిన మేలుగదా నేనును భావరాగతాళ ప్రాణ ప్రమాణ స్థానసందర్భంబుల మానంబుగా గానవిద్యావిశారదులౌనన తత్కటాక్షంబున జాళువా హొన్నున మేలికమ్ములుగూర్చిన లీలనేతన్మాత్రసహాయంబొనర్చెదనని మఱియు నిట్లనియె

క. మానితమై జగముల ల
క్ష్మీనారాయణ విలాస మృదుకావ్యము స
ద్గానాకరమై కూర్మపు
రీనాథునిపేర వెలయు శ్రీకరముగదా !

* * * *

గీ సరవిఁదరుపూరి యప్పలాచార్యవార
ణాసి యచ్యుత - మలన్వాసి కెకుల
సరసకవులము శ్రీహరి చరణకమల
భక్తి సంయుక్తులము భాగవతహితులము

End :

కూర్మనాయకాయమంగళం నిజభక్తలోక
శర్మదాయకాయమంగళం
కర్మబంధమోచనాయ, నిర్మలాబ్జలోచనాయ
దుర్మదదవన ధర్మదవన, కర్మణే శుభశర్మణే శ్రీ

* * * *

కామకోటి సుందరాయ, కరధృత ఘనమందరాయ, స్వామినే శ్రీకామినే శ్రుతిగామినే కృతిస్వామినే శ్రీ॥ కూర్మనాయకాయ మంగళం

Colophon :

ఇది శ్రీమద్రమారమణ చరణ సేవాపరాయణ భాగవత విధేయ దరువూర్యప్పలాచార్య వారణాస్యచ్యుత రామనామకోభయకవి ప్రణీతంబైన శ్రీలక్ష్మీనారాయణవిలాసంబను శృంగార గేయప్రబంధంబునందు సర్వంబును దృతీయాశ్వాసము

(వి-వి)—

సమగ్రము. వ్రాంత తిన్ననిది తప్పు లంతగా లేవు శైథిల్యము లేదు గ్రంథపాతములు లేవు

లక్ష్మీనారాయణవిలాసమని పేరుగల యీ యక్షగానమున శ్రీమన్నారాయణమూర్తి లక్ష్మీదేవిని పెండ్లాడు కథ వర్ణితమయినది సురతాణీ పరిణయమను ప్రబంధమును రచియించిన వారణాసి అచ్యుతరామకవియు, దరువూరి యప్పలార్యకవియు దీని రచియించిరి. ఇందు సంగీత విషయము రచియించుటలో కొండపర్తి అప్పలార్యుఁడు సహాయమయ్యెనట! ఈ కృతి శ్రీ కూర్మమున వెలసిన కూర్మనాథస్వామి కర్పింపఁబడినది.

R No 763.

Paper 0¾ × 9¾ inches Foll 4 Lines 20 in a page Mode of writing, good and free from mistakes Good

Transcribed in 1925-26 from a MS of Śrī Rajah Erlagadda Ankinīdu Prasada Bahadūr, Zamindar of Challapalli

Fol 4 is left blank

రమాసౌందర్యమంజరి

RAMĀSAUNDARYAMANJARI

A eulogistic description of the various parts of the body of Laksmi, commencing with the feet, by Rāmayakavi

Complete in 25 stanzas

Beginning.

శా శ్రీమీఱంగఁ జెలంగు విశ్వమను రాజీవంబు కెంగేలను
ద్దామప్రౌఢిని దాల్చి దోర్ద్వయచతుష్కాంభోల్లసద్విష్ణువ
క్షోమస్యస్థలమంటపాంతరమునన్ గొల్వుండి క్రీడించు ని
న్నేమారుం మదిలోనఁ గల్పి కొలుతున్ వేదోండదీపాంకురా!

శా శ్రీకారాంచితశుక్తి మౌక్తికమణి శ్రీకంఠశుద్ధాంతకాం
తాకంజాతకరాగ్రకల్పిత కనత్పత్త్రావళీకించిదా
లోకాంకూరకుబేరదాశ్రితతతీలోకైకసేవాకృతీ
పాకద్వేషికిరీటదీధితిపరిభ్రాజత్పదాంభోరుహా!

End

మ అరవిందాలయ! సర్వలోకజననీ యాదోధిరాట్పుత్త్రి సుం
దర దివ్యాంబరకంచుళీకనవరత్నప్రోతభూషాసము
త్కరసంశోభిని నిస్తులాపగళితధ్వాంతచ్ఛిదాకౌముదీ
హరిబాహాపరిరంభగుంభనసుఖవ్యాపారపారంగతా!

శా. కళ్యాణీ! భవదీయసంస్తవము లోకంబందు నిత్యంబు సా
కల్యంబొప్పఁ బఠించువాఁ డఖిలసత్కామ్యార్థముల్ గాంచి మాం
గల్యాగారసుపుత్త్రపౌత్త్రతతిసంగం బొప్ప వర్ధిల్లి కై
వల్యంబుం దుదినొందు నీదుకరుణన్ వైకుంఠలోకేశ్వరీ!

మ హరిదివ్యాంఘ్రిసరోజబంభరితహృద్వ్యాపారుఁడన్ బండితా
దరణీయుండను రామయాహ్వయుఁడను ద్యద్భక్తి సౌందర్యమం
జరి నర్పించెద నీకు సత్కరుణ మించన్ వేడ్కఁ గైకొమ్ము సా
గరరాజన్యకుమారికామణి కనత్కాంచీరణత్కింకిణీ!

(వి-వి.)—

సమగ్రము. వ్రాత తిన్నఁగా నున్నది. తప్పు లంతగా లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

'రమా సౌందర్యమంజరి' యని పేరితో నిరువది యైదుపద్యముల లోఁగల యీ స్తోత్ర గ్రంథమున లక్ష్మీదేవి వర్ణనముగలదు. పాదాదిగా, కేశాంతముగా లక్ష్మీదేవి సర్వాంగ సౌభాగ్యమిందు వర్ణితమైనది ఇది యేదేని సంస్కృత గ్రంథమునకు తెనుఁగయి యుండునేమో! ఈ గ్రంథము 'రామయకవి' రచియించెను ఆతనిఁగూర్చి విశేషము తెలియరావు.

R No 764

Paper 10¾ × 9¼ inches Foll 16 Lines, 20 in a page Mode of writing, good Contains mistakes and omissions Good

Fol 16 is left blank

Transcribed in 1926-27 from a MS of M R Ry K Rudracharyulu, Chintalapalem, Singavarapukota post

రుద్రకవివిషయము

RUDRAKAVIVISAYAMU

Contains several poems written by Rudrakavi of Kandukuru, and also some of the Samasyās completed by him and several incidents relating to his biography The MS under notice was transcribed from a Ms acquired from Mr Rudracharyulu a descendant of Rudrakavi

Complete.

పంచచామరములు

Beginning

అనాథనాథనాగతల్ప యజ్ఞకల్పమానిరం
జనాజనార్తి నాశనా దిశాపరీవృఢార్ధశా
సనాసనాతనాయనాది సత్యకందుకూరి శ్రీ
జనార్దనా జనార్దనా ససాహపారిమర్దనా!

* * *

సుందరీమయాంగవామ శోభనానిరంజనా
స్యందనీకృతోర్వి శైలజామనోభిరంజనా!

మందహాసభాసకంర మంజుభావితాంజనా
కందుకూరి సోమవిభకాముదర్పభంజనా !

End

శ్రీమత్పరబ్రహ్మ సద్యోజాతముఖోద్భవ సానగగోత్రపవిత్ర జగజ్జేగీయమాన విద్వజ్జనస్తోత్రపాత్ర . సకలవేద శాస్త్రాలంకారనాటకాంత సంగీత సాహిత్యాద్యనేకమహావిద్యా విద్వత్కవితా నిరాతంక కారణ జగద్గురుమహారాజ (రాజశ్రీ ?) రామేశ్వర విద్వత్కవి సింహాసనాంకోద్యత్పరస్వతీశిరస్య రుద్ర కవీంద్రాచార్యః అని యీ ప్రకారం రుద్రయ్యగారికి తాతయాచార్యులవారిచే నివ్వబడిన పత్రిక శ్రీముఖం వ్రాయడమున కిచ్చినవారయిరి రాయతక్తు సంస్థానమందు ప్రవర్తించడమయినది.

(వి-వి)—

సమగ్రము వ్రాఁత తిన్నది. తప్పులున్నవి శైథిల్యము లేదు. గ్రంథపాతములున్నవి

కందుకూరి రుద్రకవి రచించిన పద్యములు కొన్ని ఆయన చరిత్ర విషయము కొంత, ఇందుఁగలదు ఆయన పూరించిన సమస్యలు కొన్నిఁగలవు దీని మాతృక కందుకూరి రుద్రకవి గ్రామమగు చింతల పాలెమున నా కవివంశ పరంపరలోని వారి యొద్దనుండియే సేకరింపఁబడినది

R No 76ల.

Paper 10¾ × 9½ inches Foll 310 Lines, 20 in a page Mode of writing, good not free from mistakes Breaks off in many places Good

Fol 310 is left blank

Restored in 1926-27 from a MS presented by M R Ry Kandanuri Yajñayya, Leburu, Indukuripeta post, Nellore district

ద్విపదభాగవతము

DVIPADABHĀGAVATAMU

Same work as that described under R No 697 *ante* from which the MS under notice was restored For other particulars see the extracts given below

Contains up to the story relating to the King Prthu in the IV Skandha By Tēkumalla Rangasāyikavi

Beginning

ద్వి. శ్రీసత్యరుక్త నాఁచితవరారుణవి
భాసూచక సరాగ పాదాబ్జతలుని

*   *   *   *

మరకతాచల శృంగమహనీయదివస
కరసామ్య మాణిక్య ఖచితకోటీరు
ఘనునిఁగల్యాణ వేంకటనాథుహృదయ
వనజ మధ్యమునఁగేవల భక్తినునిచి

*   *   *   *

భవభూతి జయదేవ బాణమయూర
శివభద్ర భారవి శ్రీహర్షముఖ్య
కవుల సంస్కృత కావ్యకర్తృతాధికుల
సవినయోక్తిగణించి శబ్దశాసనుని

*   *   *   *

ఘనసూరసుకవి భాస్కరుని శ్రీనాథు
సోముని భీమునిస్తుతియించి మఱియు
భూమినాంధ్ర కవిత్వమునఁ గీర్తిగన్న
చతురుల నెంచి వ్యాస ప్రోక్తభాగ
వతముతా చార్థమైనపదళి పోనీక
యసమొప్ప   .   .
రసికులమ్మెర పోతరాజు వర్ణించి
రామాయణంబు భారతము ద్విపద
లైమెఱఁజేసిన యలరంగనాథ
ధీరుబట్టెపాటి తిరుమలభట్టు
గారఁబ్రౌఢోక్తులు గలుగస్మరించి

*   *   *   *

కావునలోకోప కారమౌ యత్న
మీవుచేసితివి మేలిదిమంచితలఁపు
వత్స! నీద్విపదకావ్యము నాకువినఁగ
నుత్సవమయ్యె వేఱొకపురాణంబు
వలెఁగాదు శ్రీభాగవత

*   *   *   *

ఎనలేని వేడ్కమమ్మిలు వేల్పుటఁచు
ననిశంబుగొలుచు విద్యానిధి పుష్ప

గిరితిమ్మ సుకృతి యీకృతికి సాహాయ్య
పరుఁడుగా సద్గ్రంథముల్ పదియును రెండు

* * * *

శ్రీధర్మపురి నాగసింహులికరుణ
శ్రీధనధాన్య సమృద్ధులుగలిగి
తేకుమళ్లాగ్రణి తిప్పయప్రభుఁడు
నీకునాలవతాత నెఱదాత వెలసె

* * * *

ఆమహామతి రామమాంబావధూటి
కామణియందు శ్రీకరగుణాధికుని
అనఘుమీ అప్పనామాత్యుఁ
గనియెవార్ధిసుధాంశుఁ గన్నచందమున
అప్పనామాత్యుఁ డింపలరబంగారు
కుప్పనార్థుల కోరికలిచ్చు
తప్పఁడాతఁడు భాషితము ప్రకృతంపుఁ
జొప్పనారతముఁగాంచుచుఁ బ్రవర్తించు
ఆయుప్పమంత్రి రుక్మాయిఁబెండ్లాడి

* * * *

కాంచనాంబరుఁడుముగా కాంచినరహిన
మంచితోదారు రామయధీరుఁగనియె

* * * *

ఆరామమంత్రి సీతాంగనఁబోలు
నారూఢశీల సీతాంబవరించి
కరుణాగుణోన్నత్యుఁ గప్పరామాత్య
నరసింహు నరసమానళినాక్షుఁగనియె
అందుఁగప్పరమంత్రి యనవద్యబుద్ధి
నిందితసుర . . . విదుండు

* * * *

భూవినుతైశ్వర్యములఁ బొసంగితివి
తిరువళ్లూరిపురాధిపుఁడైశుభంబు
కరుణించు వీరరాఘవుని పేరిటను
శతకంబుకృష్ణరాజద్దండకంబు
ప్రతిలేని జానకీపరిణయయక్ష

గానంబు   రిటునగీర్తనలు
సగసతరమయింగ సకలశాస్త్రములు
వరక్రమములు గూర్చి వాణీవిలాస
వనమాలికాఖ్య కావ్యమువొనర్చితివి
జననుతుండవు రంగశాయి మంత్రీంద్ర

*   *   *   *

ఈకృతి శ్రీవేంకటేశునకొసంగి
చేకొమ్ము శాశ్వత శ్రీకీర్తులెసన

*   *   *   *

అలిపలికిరివాల యనుమావడపి
సునయుండు మత్పహ్రోతయునైన
గిరిధైర్యనిధి పుష్పగిరితిప్పనార్య
వరునిసుపుత్త్రు విశ్వామిత్రగోత్రు
ఆశ్వలాయన సూత్రుననఘచారిత్రు
సార్థసంప్రాప్త
చారుకవిత్వ సుజ్ఞానరహస్య
పారజ్ఞుండిమ్మన సత్కవిం బిలిచి
అతనిసహాయతనతులోక్తియుక్తి
చతురత్వశాలివై సంతతానంద

*   *   *   *

శంకరస్తుతమ హాస్తతికిఁ గళ్యాణ
వేంకటపతికిం గోటదజనాదృతికి
అర్పితంబుగ సముద్యద్భక్తి నేనా
నర్పంబూనిన మహోన్నత భాగవతపు
ద్విపదకావ్యమునకు . . .

Colophon

శతకోటిరవి విభాశ్రయణీయపేర
శతకోటి ధరముఖస్తవనీయపేర
కళ్యాణమయ శుభంకరవాసుపేర
కళ్యాణ వేంకటనగనివాసుపేర
అంకితంబుగం దత్పదాంబుజధ్యాన
సంకీర్తనాది నిశ్చలభక్తితత్త్వ
వనజాత భాసురవాణీవిలాస

వనమాలికాకృతివరవినిర్మాణ
బంధురశేముషీ పాండిత్యసత్య
సంధానభాషా ప్రసంగప్రవీణ
గురుతరశ్రీవత్స గోత్రపవిత్ర
పరమవిద్వన్నుతా పస్తంబసూత్ర
మహితవైభవ తేఁకుమళ్లాఖ్యవంశ
మహనీయకప్ప రామాత్యసత్పుత్త్రి
ఘనతిమ్మ మాగర్భకలశాబ్ధిచంద్ర
జనసుత శ్రీరంగశాయి ప్రణీత
పరమభాగవత ద్విపదమహాకావ్య
మునఁద్రుతీయస్కంధము సమాప్తమయ్యె
గిరిధైర్యుఁడగు పుప్పగిర తిమ్మసుకవి
వరుఁడు సహాయుఁడై
హరువైన యీకావ్యమార్యసంస్తవ్య
తరమువ్వినాచంద్రతారమౌఁగాక

End

వినిపించు ఘనుఁడొందు విష్ణుపదంబు
అని ఫలశ్రుతి చెప్పి యవ్విదురునకు
ఘనుఁడు మైత్రేయుండు క్రమ్మఱఁబలికె
వర్ఛసిప్వ

(వి-వి)—

అసమగ్రము నాల్గవస్కంధమున పృథుచరిత్రము తుదివఱకుఁ గలదు వ్రాతఁతిన్ననిది తప్పులంతగాలేవు శైథిల్యములేదు గ్రంథ పాతములు మిక్కిలి హెచ్చు—ఇది అర్. నె 697 రు మాతృకనుబట్టి వ్రాయఁబడినదే

బమ్మెరపోతరాజుగారి పద్యభాగవతము ననుసరించిర చియింపఁబడిన యీ ప్రశస్తద్విపద రచనము, కోనేరు నాథునిరచనముకంటె వేఱ యినది. కోనేరు నాథుని రచనము సంగ్రహమై విశిష్టాద్వైత సిద్ధాంత మానుబట్టి యున్నది ఇదిసరిగా పోతరాజుగారి గ్రంథము ననుసరించి యున్నది. గ్రంథకర్త తేఁకుమళ్ల రంగశాయికవి ఈతఁడు వీరరా ఘువ శతకము, కృష్ణదండకము, జానకీపరిణయయక్షగానము, వాణీ విలాస వనమాలిక, యనుకృతులను గూడరచియించెనఁట ! వాణీ విలాస

వనమాలిక యీ పుస్తకశాలలోఁగలదు ఈతఁడు ప్రాచీనకవిస్తుతిలో రంగనాథుఁడును, బచ్చెపాటి తిరుమలభట్టును, రామాయణమును, భారతమును తెనుగున ద్విపద కృతులుగాఁ రచించిరని పొగడెను పుష్పగిరి తిమ్మకవి తనకీ గ్రంథమును రచియించుటలో సహాయపడెనని, కృత్యవతరణికలోను, సర్గాంతములందును. ఈతఁడు చెప్పుకొనెను రంగశాయికవి తాతఁడు 'సహస్రోత' యట! ఇదే విధము కంకంటి పాపరాజు నుత్తరరామాయణమునను గలదు రంగశాయికవి శ్రీవత్సగోత్రుఁడు తిమ్మనకు, కిష్టమామాత్యునకుఁ గొడుకు ఈ కృతి తిరుపతి వేంకటేశ్వరస్వామి కర్పితము ఈ కవియు, కోనేరు నాథకవియుఁగాక తరిగొండ వెంగమాంబకూడ భాగవతము నిట్లు ద్విపద కృతిగా రచియించెను.

R No 766

Substance, paper Size, 10¾ × 9¾ inches Foll 44 Lines, 20 in a page Mode of writing, not good. Full of mistakes and breaks off in some places Good

Restored in the year 1926–27 from a MS of the Government Oriental MSS Library, Madras

Foll 1 a-42 a Foll 42 *b*-44 *b* are left blank

లక్షణరాజీయము

LAKSANARĀJĪYAMU

This is apparently a compilation of verses from various works on Telugu prosody In copying the MS under notice, the scribe has omitted the definitions and examples of Bandhakavitva though they are found in the original

Incomplete (without beginning and end)

Beginning

అష్టగణములకు లక్షణము.

మగణానికి

సీ వసుధ దైవము బుధవారము త్రిగురువు
లగును శ్రీసాంబాయనఁ గమగణము
సంపంగిపూల పచ్చనిచేల నాచాయ
నమరు వృశ్చికరాశి యసురగణము
శూద్రజాతి రసంబు రౌద్రంబు ఖడ్గరి
కరగుజ్యేష్ఠ మృగయోని మగధదేశి
ప్రణవస్వరూపంబు భూషణముపచ్చ యేకస్వ(శ్వ?)
పాన్వయమును శుభంబులందు గంధ.

మతఁడు పురుషుండు తామసమగుగుణంబు
శంఖచక్రాంకు వహ్నిలోచన జననము
గణములకుఁ దాతకృతికర్తగ్రహము బుధుఁడు
విదితగుణకోశ శ్రీశ శ్రీ వెంకటేశ ౭

End :

సీ॥ చాకపుటింగ్లీడ చాకంబుగా నాలు
  గిడి బాహ్యకోణముల్ ముడిదనర్చి
లోవెలిమూలలు లోనిమూలలు వెల
  పటీమూలలకును   బరవుగాఁగ
మెలివడగలపి పైమలకపై బడగలు
  క్రిందటి మలకఖుక్రింద పుచ్చ
యుగ్మంబువెనవేసి యొగినిరుప్రక్కల
  మలకలపై అర్ధమండలములు

గలపపడగ క్రిందిమలక క్రిందాదిద్వయె
గ్రందినొకటి వొకటి సందిము
రెండుమండలముల రెండు వ్రాల్ కొననొండు
వలయు మడిద్వి నాగబంధమునకు

(వి-వి)—

అసమగ్రము ఆద్యంతములు లేవు వ్రాఁత మంచిది గాదు. తప్పుల కుప్ప శైథిల్యము లేదు. గ్రంథపాతము లల్పముగా గలవు

నానా చందోగ్రంథములనుండి యెత్తిన పద్యము లిందుఁగలవు. కాని యిది యేక కర్తృకముగాదు. ఇందలి పద్యములు పెక్కులు 'వెంకటేశ' యని మకుటముగలవి గణపవరపు వెంకటకవి లక్షణశిరోమణి వేంకటేశ్వరాంకితమే ఇదియందలి భాగమైనను గావచ్చును శుభాశుభ గణములు తదధిదేవతలు, పద్యలక్షణము, యతిప్రాస లక్షణములు, బంధకవిత్వ లక్షణములు నిందుఁగలవు. దీని మాతృకలో బంధకవిత్వ లక్షణము, రేఖావిన్యాసముతో సోదాహరణముగానుండగా నిందు వి లేఖకుఁడు దానిని వ్రాయక వదలిపెట్టినాఁడు

R No 767

Substance, palm-leaf Size, 15⅝ × 1½ inches Pages, 26 Lines, 6 on a page Mode of writing, not bad Condition injured

Presented in the year 1927-28 by the Mahārājah of Pithāpuram

బసవలింగశతకము.

BASAVALINGAŚATAKAMU

Written in praise of Basavēsvara, one of the propounders of Vīraśaiva system The name of the author is not known

Incomplete Contains 97 stanzas from the beginning

Beginning :

సీ. శ్రీగురులింగ సంచితకృపాయత తేజ
కామితాఖిలలోక కల్పభూజ
మానితశివమంత్ర మానససందీప
సహజప్రసన్న

విధాన
ఘనవీరశైవ మార్గస్వలీన
వరభక్తిసుజ్ఞాన వైరాగ్యసుక్షేమ
సకలసన్నుత గుణసార్వభౌమ

చెలఁగి భవదాజ్ఞ . .
. పాలింపుమయ్య
కలితసజ్జనహృత్సంగ కారణాంగ
పటుదయాపాంగ ! శ్రీగురుబసవలింగ !

సీ వీరమాహేశ్వరాచార వర్ధనుఁడైన
వేమనారాధ్యుల వినుతిచేసి
పరవాదులనుమట్టుపఱచిన యార్ధ్వలో
చనుపండితారాధ్యులను భజించి
బసవపురాణమేర్పరచిన పాలుకు
రికి సోమనారాధ్యులకును మ్రొక్కి
చెలఁగిదీక్షాబోధ చెప్పిన పిడుపర్తి
బసవనారాధ్యులఁ బ్రస్తుతించి.

మఱియు శివకవిగణములకెఱిఁగి వారి
కరుణమీపాదపద్మముల్ గంటిఁ బో గడ
కలితసజ్జన హృత్సంగ కారణాంగ
పటుదయాపాంగ శ్రీగురుబసవలింగ!

End

సీ. సహజలింగాంగ నిష్ఠాపరవశులైన
వారు నావారు నేవారివాఁడ
వీరశైవాచార సారవర్తనులైన
వారు నావారు నేవారివాఁడ
పరశివభక్తి సామ్రాజ్యవర్ధనులైన
వారు నావారు నేవారివాఁడ
మహితపంచాక్షరీ మంత్రాభిముఖులైన
వారు నావారు నేవారివాఁడ

నను సుభక్తులే గతిమతియని కొలుచు
చుండు పుణ్యుని సేవనాకొసఁగుమయ్య
కలిత

సీ. గురువులందు గుణావగుణము లెంచఁగఁబోదు
నీదోషవృత్తి నాకెపుడు తొలఁగు
శివదూషణంబులు చెవులొగ్గి వినఁబోదు
నీపాపబుద్ధి నాకెపుడు వీడు
జంగమావళికుల జాతులెన్నఁగఁబోదు.

(వి-వి)—

అసమగ్రము. ఆదినుండి 97 పద్యముల కొంతదాఁకఁగలదు. 2, 3 సంఖ్యల యాకులు లేవు. శైథిల్యము గ్రంథపాతములు హెచ్చుగాఁ గలవు

కలిత సజ్జనహృత్సంగకారణాంగ! పటుదయాపాంగ! శ్రీగురుబసవలింగ! యని మకుటముగల యీ సీసపద్యశతకము వీరశైవమత ప్రవర్తకుఁడగు బసవేశ్వరుని తదభిన్నునిగా శివుని స్తుతించునదిగా నున్నది. గ్రంథకర్త పేరిందుఁ గానరాదు.

R No 768

Substance, palm leaf Size, 16½ × 1¾ inches Pages, 5 Lines, 9 on a page Mode of writing, fair but not quite free from mistakes Much injured

Presented in the year 1927–28 by the Mahārāja of Pithāpuram

మహాభారతము

MAHABHĀRATAMU

Same work as that described under No 185 of the Telugu Descriptive Catalogue

Incomplete Contains Mausala Mahāprasthānika and Svargarōhana parvas

(ఖి-ఖి)—

అసమగ్రము మౌసల మహాప్రస్థానిక స్వర్గారోహణ పర్వములు గలవు వ్రాఁత మంచిది తప్పులంతగాఁ గానరావు శైథిల్యము గ్రంథపాతములు చాలహెచ్చు

ఇది డి 185 రున వర్ణితమైనదే

R No 769

Substance, palm-leaf Size, 11 × 1½ inches Pages, 518 Lines, 5 on a page Mode of writing, fair and almost free from mistakes Slightly injured

Presented in the year 1927–28 by the Mahārāja of Pithapuram

నలచరిత్రము

NALACARITRAMU

Same work as that described under R No 145 *ante*

Wants one leaf in the beginning otherwise complete

(ఖి-ఖి)—

సమగ్రము వ్రాఁత మంచిది. తప్పులంతగా లేవు శైథిల్యము గ్రంథపాతములు అంతగా లేవు కాని గ్రంథారంభమున నొక యాకు పోయినది.

ఇది ఆర్. నె 145 రున వర్ణితమైనది.

R No 770

Substarce, palm leaf Size, 15 × 1¾ inches Pages, 22 Lines, 6 on a page Mode of writing, good but not quite free from mistakes Injured

Pıesented in the year 1927–28 by the Mahārajah of Pithapuram

సీతాకళ్యాణము

SĪTĀKALYANAMU

Begins on fol 1a

The story of the marriage of Sīta is written in the form of Yaksagana and dedicated to Gōpālaswami worshipped at Pāmūru in the Nellore District The name of the author is not known

Incomplete

Beginning —

సీ. సిరిచెలు వలరునంచిత సూర్యవంశాబ్ధి
చంద్రుండౌ దశరథ జనపతికిని
కౌసల్యకును శుభకలితుండై జనియించి
కౌశికమౌని ---గంబు గాచి
సర్వజ్ఞు విలువంచి జనకుని మెప్పించి
సీతను వరియించి చెలువుగాంచి
పరశురాముని భంగపఱిచి యయోధ్యకు
. ంచి సమ్మతముగాంచి
సీతతోఁగూడి పట్టాభిషేకమంది
వెలసి నిలిచిన శ్రీమహావిష్ణుమూర్తి
చారుతరమూర్తి శ్రీరామచక్రవర్తి
సిరులుదయచేసి మమ్ము రక్షించుఁగాక !

అటతాళము.

జగములకు తలిదండ్రులనుచును సకల జనులు,
పొగడ, దగిన సీతారామచంద్రుల దలఁతు నెపుడున్
జనకుడును దశరథుడు తముగని సంభ్రమమ్మున, వెలగగ
దనరు సీతారామచంద్రులఁ దలఁతు నెపుడున్
తలఁచు కోరిక భక్తజనులకుఁ కలుగఁజేసి-మనమున
నిలుచు సీతారామచంద్రులఁ దలఁతు నెపుడున్

* * * *

దీనమందారునకు దేవతాధారునకు
జానకీరమణునకు సకలశరణునకు
పామూరి మదన గోపాలుడై భక్తులకు
కామితములొసగు శ్రీ రామచంద్రునకు

End

రూపకం.

జిలుగు బంగరునిండు జలతరు
చీరకుచ్చులు మెఱయఁగా
నలుపు వన్నియపట్టు రవికకు
కొలికి ముత్తెము చెలఁగగా
వచ్చె నెఱుకతహా!
వచ్చె నెఱుకతరాజ వీధిని
మెచ్చుచును ప్రజవచ్చి చూడగ
వచ్చువిల్తుని సానదీరిద
బాణమోయని భ్రమయగా
వచ్చె నెఱుక తహా!
గలగలను మొలచూని గంటలు
గిలుకటందెలు మొరయఁగా
ఒలయునీలపు జాలును సంకు
టుంగరంబులు మెఱయఁగా
వచ్చె నెఱుక తహా!
చిలుకతాళియుఁ గంకణంబులు
చెలఁగు దంతపుఁ గమ్మలుగా
వెలయు ముత్తెపు సరులు గవ్వల
పేరులల్లల నాడఁగా
వచ్చె నెఱుక తహా!

వి-వి)——

అసమగ్రము వ్రాఁత మంచిది తప్పులంతగా లేవు శైథిల్యము గ్రంథపాతములు గలవు.

సీతా వివాహకథాపన్ననాత్మకమైన యీ యక్షగానమునకుఁ గర్త యెవరో తెలియదు. పామూరి గోపాలస్వామికి కృతిసమర్పింపఁబడినది. పామూరు నెల్లూరు మండలమునఁగలదు

రుక్మాంగద చరిత్రము

RUKMĀNGADA CARITRAMU

Begins on fol 12 a

Same work as that described under R Nos 128 and 719 ante

Incomplete

(వి-వి)—

అసమగ్రము వ్రాఁత మంచిది తప్పులంతగా లేవు శైథిల్యము గ్రంథపాతములు లేవు

ఇది ఆర్ నె 128 రు, డి 719 రుల వర్ణితమైనదే

R No 771.

Palm-leaf 15½ × 1 inches Pages 338 Lines, 5 on a page Mode of writing good but not quite free from mistakes Fair

Presented in the year 1927–28 by the Mahārāja of Pithāpuram

(ఎ) నిర్వచనోత్తర రామాయణము.

NIRVACANŌTTARARĀMAYANAMU

Foll (1)*a*—169 (*b*)

Same work as that described under No 2 of the Descriptive Catalogue Vol I Contains also the 11th Āsvāsa written by Jayanti Rāmabhattaraka

Comple

(వి-వి)—

సమగ్రము వ్రాఁత మంచిది తప్పులున్నవి శైథిల్యము గ్రంథపాతములు లేవు

జయంతి రామభట్టారకుఁడు రచియించిన యేకాదశాశ్వాసము కూడనిందుఁగలదు

ఇది డి. నె 2 రున వర్ణితమైనదే

(బి) మహాభారతము స్వర్గారోహణ పర్వము.

MAHĀBHĀRATAMU SVARGĀROHANAPARVAMU

Foll 170*a*

Same work as that described under No 185 of the Descriptive Catalogue

Incomplete

(వి-వి)—

అసమగ్రము స్వర్గారోహణ పర్వము మాత్రము సమగ్రముగాఁ గలదు వ్రాఁతమంచిది తప్పులంతగా లేవు శైథిల్యము గ్రంథ పాతములు లేవు

ఇది ఆ. నె 185 రున వర్ణితమైనదే

(సి) యామునాచార్య చరిత్రము

YÂMUNĀCARYACARITRAMU

Begins on fol 187 *a*

Same work as that described under R No 220 ante

Incomplete

(వి-వి)—

అసమగ్రము వ్రాఁత తిన్ననిది తప్పులంతగా లేవు శైథిల్యము గ్రంథపాతములు లేవు

ఇది ఆర్ నె 220 రున వర్ణితమైనదే

R No 772.

Palm-leaf 14½ × 1 inches Pages 28 Lines, 5 on a page Mode of writing fair and free from mistakes Condition injured

Presented in the year 1927-28 By the Mahārāja of Pithapuram

రమారమణ శతకము

RAMĀRAMANAŚATAKAMU

Written in praise of God Visnu By Ksrsnamarāju, son of Vaddādi Krsnamaraju

Complete in 108 stanzas

Beginning

ఉ విందగుతావి నొప్పునరవింద మరంద మమందర_క్తినిం
దిందిర బృందమాని చెడదియ్యా, దిభేంద్రము పద్మమాడ్చి త
ద్బిందువు గ్రోలలేదు. మృదుభీషణ వర్యుల కార్యమిట్టిదా
నెందును జూడనో త్రిజగదీశ రమారమణా లసద్గుణా

చ కనికరమింత లేక ధనకాంక్షను మాన ధరామరావనీ
ఘన ఫలమర్క   గైకొను దుష్టచరిత్రుఁడెట్లు స
జ్జనుఁడగు దంభకృత్యముల సాధువిధేయుని రీతిఁ గంటికిన్
గనుపడుఁ గాని నీల ఘనకాయ రమారమణా లసద్గుణా

End

ఉ మోదముతోడ నీ శతకముఖ్యముఁ జెప్పిన వాఁడ నేను వ
డ్డాదికులోద్భవుండ సుజనాప్తుఁడఁ గృష్ణమరాజపుత్త్రుఁడన్
నీదయఁ గోరువాఁడ ధరణీవర కృష్ణమరాజ నాముఁడన్
సాదర దృష్టిఁజూడు నను సామి రమారమణా! లసద్గుణా!

* * * *

ఉ. శ్రీగమణీయ దేవముని సేవిత పాదపయోజ యుగ్మదు
ర్వారనిశాచర ప్రకట వారణ కారణ ధారణా కన
ద్వారిచరాది రూప విభవా! భవదీయ దయన్ మదీయ ప

* * * *

(వి-వి.)—

సమగ్రము 108 పద్యములున్నవి. వ్రాఁత మంచిది తప్పులు లేవు ఎలిక కొఱుకుటచే ఆకులు కొంతపట్టుపోయినవి. కాన శైథిల్యము గ్రంథపాతములు హెచ్చు

"రమారమణాలసద్గుణా!" అను మకుటముగల యీ చంపకోత్పలమాలి కావృత్త శతకము విష్ణుస్తుత్యాత్మకము వడ్డాది కృష్ణమరాజు కుమారుఁడగు కృష్ణమరాజు దీనికిఁగర్త

R No 773.

Substance, palm-leaf 11 × 1 inches Pages 74 Lines 6 on a page Mode of writing good and almost free from mistakes Condition uninjured Presented in the year 1927–28 by the Maharajah of Pithāpuram

సంగీత శిక్ష.

SANGITAŚIKSA

A manual of indian music for beginners containing songs composed by Tyagaraja, Vijayarāghavarāya and others

Complete

Beginning.

ప్రథమ శిక్షా ప్రకరణము

తొలుదొలుత సంగీత శాస్త్రము నభ్యసించు క్రమము

మాళవగౌళ రాగము—ఆది తాళము

అక్షర ప్రథమ కాలము ఆరోహి అవరోహి

సరిగమపధనిస సనిధపమగరిస

చతురశ్రజాతి వరుసలు—

సరిగమ, సరిగమ, సరిగమ, పదనిస,
సనిదప, సనిధప, సనిధప, మగరిస,

* * * *

వినాయక గీతములు—గీతములు పాడవలసిన క్రమం

మలహరి రాగము—రూపక తాళము

మపధసరి । రిసధపమప । రిమపధమప ।
శ్రీగణనథ । సిందురవర్ణ కరుణ సాగర ।
ధపమగరిస । సరిమగరి । సరిగరిస ।
కరివదన । లంబోదర । లకుమికర ।
రిమపదమప । ధపమగరిస । సరిమగరి ।
అంబాసుత । అమరవినుత । లంబోదర ।
సరిగరిసా
లకుమికరా

End :

ఆనందభైరవి రాగం—త్రిపుట తాళం

అ॥ భామరోపూరికె బయలుదేరెటివ్యాళ
ప్రేమమీరినసామి పిలిచి చెప్పినమాట,

పల్ల॥ ఏమాని తెలుపూదు, ఏలాగు తాళూదు,
ఏమీసేతునె చెలియా ।

* * * *

నిడివికన్నులనీరు నింపుచుతలయూచి
తడలేక వేగమె తానేవద్దికివచ్చి
అడుగడు గూకు వుసు రసురాని తలయూచి

కడు మోహమున బ్రాణ
కాంతుఁడాడినమాట,
ఏనోమునోచితి ఏలాఁగువేఁడితి
తానే మోహావేసనని తలమీది విధియని
పూనీమాముద్దుగో,
పాలావాస్వామి సూనశరుకేళి
సుఖింతామనిన మాట—
ఏమాని తెలుపూదు

(వి-వి)—

సమగ్రము వ్రాఁత చక్కనిది తప్పులంతగా లేవు శైథిల్యము గ్రంథపాతములు లేవు.

సంగీత విద్యనేర్చుకొను విద్యార్థులు అభ్యసింపవలసిన స్వరములు, జంటస్వరములు, అలంకారములు, గీతములు, కృతులు క్రమముగా నిందు గొన్నికలవు. త్యాగరాజ కృతులు కొన్ని గలవు ఇతరుల కృతులు కొన్ని గలవు మువ్వ గోపాలపదములు గలవు విజయరాఘవరాయలు మొదలగు వారిమీది కీర్తనలును గలవు సంగీత విద్యార్థుల పూర్వ విద్యాభ్యాస పద్ధతినిది గొంత తెలుపును

R No 774

Palm-leaf 15¼ × 1½ inches Foll 19 Lines, 5 on a page Mode of writing, not bad but not free from mistakes Condition, injured
Presented in the year 1927–28 by the Mahārājah of Pithapuram

ఉత్తర గోపుర కథ పట్టు.

UTTARA GŌPURA KATHA PATTU

Foll 1*a*—7*b*
Same work as that described under No 1396 of the Descriptive Catalogue.

Complete

(వి-వి.)—

సమగ్రము. వ్రాఁత యొకమాదిరిగానున్నది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు లేవు.

ఇది డి. నె 1396 రున వర్ణితమైనదే.

మత్స్యపురాధినాయక శతకము

MATSYAPURĀDHINĀYAKA ŚATAKAMU

Foll 80—195

A centum of stanzas in praise of God Vishnu worshipped at Matsyapura - By Meduri Anantadasa

Complete

Beginning

ఉ. శ్రీయదువంశదీప మునిసేవిత సర్వజగన్నివాసకం
జాయతపత్రనేత్ర శరణాగతరక్ష మహానుభావ నీ
బాయకతల్చువారలకు భాగ్యములిచ్చునుగాక దుర్విచా
రాయతులైనవారలకు నబ్బునె మత్స్యపురాధినాయకా!

ఉ. కాయమునిక్కమంచుఁ గడగానక యల్పులు బుద్ధిమాలి నీ
మాయకుఁ జిక్కిదుర్గుణము మానఁగలేక మదాంధులైదుర
న్యాయము లేతలంచి కలనైనను సత్యముపల్కఁజాలరా
రాయిదియుక్తముల్ పలుకరాదుగ మత్స్యపురాధినాయకా'

End.

ఉ ఈశతకంబు తప్పులు సుధీశ్వరులెవ్వరు చిత్తగించి యే
దేశమునందునైన నవధీరితుఁజేయఁగవద్దు, పెద్దలన్
వాసియెఱుంగ. వ్యర్థములాడిన యల్పజాతికిన్
జేసిన నీతివాక్యములు సిద్ధము మత్స్యపురాధినాయకా!

ఉ శ్రీరమణీయసత్కృపను జెల్వగ నీశతకంబుధాత్రిమే
డూరియనంతదాసుఁడిరవొందఁగనుత్పలచంపకంబులన్
గూరిమితోరచించియొనగూర్చెను శిష్టజనంబులార మీ
భూరిపదాబ్జయుగ్మములు పొందుగ నాశిరమందునుంచి నా
నేరము లెంచకేమిగుల నెమ్మదిఁబ్రోవరె సంతతంబునన్!

(వి-వి.)—

సమగ్రము వ్రాఁత యొకమాదిరిగానున్నది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు

మత్స్యపురాధినాయకా అని మకుటముగల విష్ణుస్తుత్యాత్మకమయిన యీ చంపకోత్పల శతకము మేడూరి అనంతదాసుఁడు రచించినది.

R No 775

Palm-leaf $17\frac{1}{2} \times 1\frac{5}{8}$ inches Foll 102 Lines, 5 on a page Mode of writing good and free from mistakes Good

Presented in the year 1927–28 by the Maharajah of Pithapuram

కృష్ణార్జునీయము

KRIŚNĀRJUNĪYAM

A rendering into Telugu poetry of the Sanskrit Bhagavadgīta, by Mikkili Mallikarjunakavi who made the rendering at the instance of Pāpayamantri of Linganaparti and dedicated it to Sri Rama worshipped at Linganaparti The author of this work has also written Rāmacandrōpākhyāna at the instance of Papayamantri

Complete

Beginning

శా. శ్రీ సీతాచపలామనో హరరుచిశ్లిష్టంబు భక్తానుకం
పాసారాంబుఝరీప్రపూర్ణతరముల్ భాస్వచ్ఛరాసేంద్రబా
ణాసంబుడ్తులపాపయార్య హృదయోద్యచ్ఛాతకాహ్లాసదం
వాసంబున్నతరామమేఘము కృపంబాలించులోకంబులన్.

* * * *

సీ. గీ భాసురామరలోకంబుపగిదిఁదనరు
గురుతరాశేషసంపదాకరము విమల
విపులజలతృణకాష్ఠాభి వృద్ధికరము
భువిని లింగమపర్తి యన్పురవరంబు.

గీ ఆపురమ్మున నివసించుఁగాపురముగ
మాధవపదారవింద సన్మధుకరాయ
మానమానసుఁడు డుతలమహితవంశ
సలిలరుహాపాళి పాపయసచివమౌళి

శా. ఏ పుణ్యాత్ముఁడు గద్యపద్యఘటనావ్యాద్యంబు శ్రీరామచం
ద్రోపాఖ్యానము తత్ప్రతిష్ఠితుఁడు పుణ్యుండుర్విజాభర్తకుం
దీపారణ్యమను భూమిదానధన సంతృప్తాత్ములం జేసిమేల్
దీపింపంగురు భక్తిపూర్వముగ నర్పింపించెనత్యున్నతిన్.2

గీ. భవిడిపల్లికులీనుండు ప్రబలుఁడైన
వేంకటాభిఖ్యకవి చేత విరచితంబు
శేవధ ర్మాఖ్యకృతిని విభూషణముగ
రాఘవేంద్రునకిప్పించె నే ఘనుండు.

సీ. పరమధన్యుఁడు రఘుపతిరాజు కవితేజుఁ
డరఘుఁడే సచివ చంద్రునకుఁ దండ్రి
సాధ్వీమణియనఁగ జననుతిఁ గాంచిన
రమణాంబయే గుణరాశితల్లి
భూరిసద్గుణరత్నభూషణయై యెంచు
కామాంబయే మహాఘనునిభార్య
గుణరత్నధుర్యతఁ గొమరొందు గోపాల
రామాఖ్యుఁడే మంత్రి రాజు కొమరు
లరఘుగుణాసీత యేమంత్రి తనయయుదత
లాన్వితాయమహోక్షశాంబురాశి
సోముఁడనిక వినుతులసె సుగుణుఁడలరు
సత్తిపాపయమంత్రి యొకనాఁడవసరమున

చ. అసదృశరామపాదయుగళాంబుజహృద్భ్రమరాయమాణమా
నసుని సరస్వతీకరుణాపరిలబ్ధమనోజ్ఞమంజువా
గ్రసభరితోల్లసత్కదళిఫలరాజసమానసత్కవి
త్వసరసతావిలాసు నతిధన్యుని మిక్కిలిమల్లికార్జునున్

* * * *

క. భగవద్గీతా శాస్త్రం
బగునేతాదృశమనంగ నతిగుహ్యమనం
దగుమీసుకృతము ఫలితం
బగునిది తెనిఁగించనైరి మున్నేకవులున్.

క. కావునభవదీయవచః
ప్రావీణ్యము తేజరిల్లఁగఁ బ్రతిపద్యంబున్
భావించి తెనింగింపుఁడు
పావనగీతామృతంబు పండితులలరన్

గీ. అటులు తెలిఁగించి పిదపఁ గృష్ణార్జునీయ
మనెడు పేరఁ దనర్చునయ్యాంధ్ర కావ్య
మతులభక్తిని మత్ప్రతిష్ఠిత ధరాసు
తాధినాథున కర్పింపుఁడాదరమున

* * * *

క. శ్రీలింగమపత్రిపురీ
పాలునకును బాపయార్య పటువ్యాప్తుకమూద

ప్రాలేయకిరణజాలున
కాలలితసుశీలునకు దయాలోలునకున్.

వ సమర్పితంబుగా నా యొనర్పంబూనిన కృష్ణార్జునీయంబను
పేరంగు గ్రంథంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన,

శ్లో॥ ధర్మక్షేత్రే కురుక్షేత్రే
సమవేతా యు యుత్సవః
మామకా పాండవాశ్చైవ
కిమకుర్వత సంజయ

క॥ శ్రీనిఖిల ధర్మమూలం
బైన కురుక్షేత్రమునఁ బృథాత్మజకుంతీ
సూనులుగములై సమరే
చ్ఛానుగతిం జలిపిరెద్ది సంజయ ! చెపుమా ।
సంజయ ఉవాచ

శ్లో॥ దృష్ట్వాతు పాండవానీకం
వ్యూఢం దుర్యోధనస్తదా ।
ఆచార్య ముపసంగమ్య
రాజావచనమబ్రవీత్

క॥ అనినని సంజయుండి
ట్లనియె సుయోధనుఁడు పాండవానీకంబుం
గనియాచార్యుని కడకుం
జనియిట్లని విన్నవించె సంతసమొప్పన్

End

శ్లో॥ ఇత్యహం వాసుదేవస్య పార్థస్యచ మహాత్మనః
సంవాద మిమమశ్రౌష మద్భుతం రోమహర్షణమ్
వ్యాసప్రసాదాచ్ఛ్రుతవా నేతద్గుహ్యమహంపరమ్
యోగం యోగేశ్వరాత్కృష్ణా త్సాక్షాత్కథయతస్స్వయమ్ ।
రాజన్ సంస్మృత్య సంస్మృత్య సంవాదమిమ మద్భుతమ్
కేశవార్జునయోః పుణ్యం హృష్యామిచ ముహుర్ముహుః
తచ్చ సంస్మృత్య సంస్మృత్యరూప మత్యద్భుతంహరేః
విస్మయోమే మహారాజ హృష్యామిచపునఃపునః

ఉ॥ అత్తఱిసంజయుండనియె నద్భుతమైనదియు రోమహర్షణం
బుత్తమమా యదూద్వహ కురూద్వహవాదము వింటిఁబిమ్మటన్

దత్తదశేష చిత్ర సహితంబగు శ్రీహరి విశ్వరూపముం
బత్తిదలిర్పఁగంటివి నృపాలకవ్యాసమునీంద్రు సత్కృపన్

శ్లో॥ యత్రయోగేశ్వరః కృష్ణోయత్రపార్థోధనుర్ధరః
తత్రశ్రీర్విజయోభూతిర్ధ్రువా నీతిర్మతిర్మమ

క. ఏయెడయోగీశుఁడు నా
రాయణుఁడు దనుర్ధరుఁడగు నర్జునుఁడును వా
లాయముగ నుండునచ్చట
శ్రీయును విజయంబుభూతి సిద్ధంబధిపా.

మ ధరణీనాథ సమూహభాసుర శిరస్థానాగ్రకోటీరవి
స్ఫురితానేకమణిప్రభాస్పద పదాంభోజాతభూపుత్త్రికా
గురువక్షోరుహకుంకుమాంకితసువక్షో భాగ బక్తోల్లస
త్కరుణా లింగమపర్తి సత్పురనిశాంతా రామదేవోత్తమా।

మాలిని
సరసిజమృదుపాదా సామవేదాంత మోదా
నిరుపమగుణపూతానిర్జితారాతిజాతా
పరమసమరకేళీ భానువంశాబ్ధిహేళీ
పరకరుణ సుశీలా పాపయామాత్యపాలా.

Colophon

ఇది శ్రీరఘురామ పదారవింద మకరందరస పానమధుకరాయ
మాన మానసశారదానుగ్రహకటాక్ష ప్రసారలబ్ధ సరసకవితాధురీధు
రంధర మల్లికార్జునపౌత్ర వేంకటనాయకతనూభవ మల్లికార్జున
యశోధారేయ మికిలి మల్లికార్జున నామధేయ ప్రణీతంబైన కృష్ణార్జు
నీయంబను కావ్యంబునందు ప్రకృతి పురుషవివేక గుణత్రయ విభాగ
పురాణ పురుషోత్తమ దైవాసుర సంపద్విభాగ శ్రద్ధాత్రయవిభాగ
సకలోపనిషదర్థ ప్రతిపాదక మోక్షయోగంబులుగల సర్వంబును ద్వితీ
యాశ్వాసము

గ్రంథాంతమందీ వ్రాఁతగలదు
శుక్లనామ సం॥ శ్రావణ శు మ॥

(వి-వి)—
సమగ్రము సంస్కృతమూలము కూడనున్నది వ్రాఁతమంచిది.
తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతములు లేవు.

భగవద్గీతా శాస్త్రమునకిది పద్యరూపమయిన తెలిఁగింపు. లింగమపర్తి పురవాస్తవ్యుఁడయిన యుడతల పాపయమంత్రి ప్రేరణముచే మిక్కిలి మల్లికార్జున కవి యీ గ్రంథము రచించి, యీ పాపయ మంత్రిచే లింగమపర్తి పురముననే ప్రతిష్ఠితుఁడయిన శ్రీరామదేవునకు సమర్పించెను ఈకవి యీ కృతిప్రేరకుని ప్రేరణముచేతనే యింతకుముందు రామచంద్రోపాఖ్యానమను ప్రబంధమును రచించెను మఱియు నీకృతి ప్రేరకుఁడు, భమిడిపల్లి వేంకటకవి రచించిన శేషధర్మములు అను తెనుఁగు కృతిని గూడ లింగమపర్తి పురమున ప్రతిష్ఠితుఁడయిన రామదేవునకే యర్పింపించెనట విశేషములకుదాహృత పద్యములఁ గాంచునది మఱియు రామచంద్రోపాఖ్యానము ఆర్. నె 63 రున జూచునది

R No 776

Palm leaf Size, 17¼ × 1½ inches Foll 67 Lines, 6 on a page Mode of writing, good and fairly free from mistakes Injured

Presented in the year 1927–28 by the Maharajah of Pithapuram

భగవద్గీతాశాస్త్రము

BHAGAVADGITĀŚĀSTRAMU

A rendering into Telugu poetry by Konduri Jaggarayakavi of the Sanskrit Bhagavadgita

This work is dedicated to God Nrsimhaswami worshipped at Mangaladri The author was a Ksatriya by caste and belonged to Dhananjaya-gōtra

Complete

Beginning

. . . ను
ధ్రువమయ్యెఁ గొండూరి తల్లభీరుఁ
డతఁడువరించె రామాంబ చందాంబల
నిద్దఱబుద్ధరాజేంద్రసుతల
నందురా . .
. . . . . .
నలువురకు నగ్రజాతుఁడై వెలసె రాము
భద్రుఁడు కైవడిబుద్ధభూపాల మౌళి

ఉ. శ్రీరుచి మంగళాద్రినర

•

మారవిశారదధీర బుధమాన్యుఁడ జగ్గయనామధేయుఁడన్.

ఉ పంచమవేదమైకల ప్రపంచము కల్మషగర్వమంతయున్

*   *   *   *

తిమ్మఘనున్ మదిలోఁదలంచెదన్.

ఉ పాయకలోకమందునను భాగవతంబును భారతంబు రా
మాయణ

*   *   *   *

లక్షణధుర్యుల నాత్మఁదల్చెదన్

*   *   *   *

నరసఖునికి మంగళాద్రి నరకేసరికిన్

వ-సభక్తి సమర్పితంబుగా నాయొనర్పఁబూనిన శ్రీభగవద్గీతామ —

End

శా ఏ యోగేశ్వరుఁడైన కృష్ణుఁడు గిరీ టీయుద్ధవేదికన్గన్
శ్రేయోవృత్తి ధనుర్ధరాధిపతులై సిద్ధంబుగా నున్నయ
ట్టాయాదికులనుండువారికి జయంబౌనీతియౌసంపదౌ
శ్రీయౌనొప్పిద మాధ్రువంబనికడున్ బ్రీతిన్ముదం బొందితిన్.

వ - అని యివ్విధంబునఁ గృష్ణార్జున సంవాద విధానంబు సంజయుండు ధృతరాష్ట్రునకు తెలుంగించెనని జనమేజయునకు వైశంపాయనుం డర్జున విషాదయోగంబు సాంఖ్యయోగంబును కర్మయోగంబును జ్ఞానయోగంబును సన్న్యాసయోగంబును విజ్ఞానయోగంబును పరబ్రహ్మయోగంబును గుహ్యరాజయోగంబును విభూతియోగంబును విశ్వరూపదర్శనయోగంబును భక్తియోగంబును ప్రకృతి పురుషవిభాగయోగంబును గుణత్రయయోగంబును సంసారవృక్షచ్ఛేదకుఠారయోగంబును పురుషోత్తమ యోగంబును దేవాసురసంపద్వివేకయోగంబును శ్రద్ధాత్రయవిభాగయోగంబును సకల లోకోపనిషదర్థప్రతిపాదయోగంబును సవిస్తారంబుగా వినిపంచిన విని అత్యంత హర్షాంతరంగుండగుచు సమస్తభవబంధంబులుం బాసియుండె

సీ. ఏభూములందుల నీగీతలుండు నా
వసుధలో నెల మూఁడు వర్షములును
పరగంగఁగురియును బాడిచేఁబంటచేఁ
బ్రజలుండు రధిక సంపదలతోడ

సత్యుగ్రరోగా పమృత్యువుల్ నాశమౌ
జారచోరుల పేరు దూరమగును
ధర్మంబు నాల్గుపాదములతో నడచును
వర్ణాశ్రమంబుల వరుసదప్ప
నొనర నెవ్వని గృహముననుండెనేని
వానిగృహంమున నిందిరావల్లభుండు
పరగలక్ష్మీసమేతుఁడై పాయకుండి
భోగమోక్షంబు లిచ్చు నద్భుతముగాఁగ

క ధరలోన గీతలెవ్వరు
పరగంగావినిన వ్రాయఁబరియించినయా
నరునకు సుస్థిరతరముగ
మురహరుఁడొగినిచ్చు భోగమోక్షసుఖంబుల్.

ఉ. అక్షయమోక్షదంబును మహాదురితక్షయకారణంబు ప్ర
త్యక్షరమున్ రమాధవునుదారకథాచరితంబు తత్కథల్
దక్షత నెవ్వరేఁ జదివినన్ మఱి వ్రాసిన విన్నధాత్రిఁ బ్ర
త్యక్షమువారికిం గరతలామలకంబులు భోగమోక్షముల్

శా స్వామీ దేవర ప్రేరణంబునను వ్యాసప్రోక్తమై భోగల
క్ష్మీమోక్షప్రదమైన యట్టి భగవద్గీతా మహాశాస్త్రమున్
నేమంబొప్పఁ దెనుంగుఁ జేసితిఁ దగన్ నేనేర్చినట్లంచిత
శ్రీమించంగఁ బరిగ్రహింపుము దయన్ శ్రీ మంగళాద్రీశ్వరా.

* * * *

పంచచామరం

సనందనాదియోగి చిత్తసారసారసారుణా
వనోద్భవాక్షరూక్ష దుఃఖవారవారవారణా
వనప్రభావ భవ్యభక్తి వాసవాసవాసనా
ననౌఘ వారసావకాధ్య నందనందనాచ్యుతా.

Colophon

ఇది శ్రీమద్గురుదయావిశేషలబ్ధసారస్వతపవిత్ర ధనంజయ గోత్ర కొండూరి తల్లభూపాల తనూజ జగ్గరాజ ప్రణీతంబైన శ్రీమహాభారతంబునందు భీష్మపర్వంబునంగల భగవద్గీతాశాస్త్రంబున శ్రీకృష్ణార్జున

సంవాదంబునందు సకలోపనిషదర్థ ప్రతిపాదకయోగంబన్నది అష్టాదశాధ్యాయము

(ది-ది)—

సమగ్రము వ్రాఁతమంచిది తప్పులంతగా లేవు శైథిల్యము మిక్కిలి హెచ్చు. గ్రంథపాతములు అమితముగాఁ గలవు పురుగు తినుటచే పుస్తకము చాలఁజెడినది.

భగవద్గీతా శాస్త్రమునకిది తెలిఁగింపు రచయిత కొండూరి ఇగ్గరాజ కవి గ్రంథశైథిల్యపాతకములవలన గ్రంథకర్త వంశవృత్తాంతము సరిగా గుర్తింపఁగుదుర లేదు కవి క్షత్రియుఁడు ధనంజయ గోత్రుఁడు. కృతిపతి మంగళాద్రి నృసింహస్వామి

R No 777

Palm-leaf 18¾ × 1½ inches Foll 150 Lines, 7 or a page Mode of writing, good and fairly free from mistakes Slightly injured

Presented in the year 1927–28 by the Maharajah of Pithapuram

రంగనాథరామాయణము.

RANGANĀTHARĀMĀYANAMU

Same work as that described under No 981 of the Descriptive Catalogue of Telugu MSS

Complete

(ది-ది)—

సమగ్రము వ్రాఁత చక్కనిది తప్పులంతగా లేవు శైథిల్యము గ్రంథపాతములు ఆరంభమున రెండు పత్రములందు గలవు ఈ ప్రతి ప్రాచీనము పారశుద్ధిగలదిగాఁ గానవచ్చుచున్నది.

ఇది డి. క 981 లోన వర్ణితమైనదే

R No 778

Palm-leaf 16 × 1⅝ inches Foll 140 Lines, 7 on a page Mode of writing, good but not free from mistakes Injured

Presented in the year 1927–28 by the Maharajah of Pithapuram

మహాభారతము.

MAHĀBHĀRATAMU

Same work as that described under No 163 of the Descriptive Catalogue of Telugu MSS Vol I

Contains Udyōgaparva complete and a portion in Striparva

(వి-వి)—

అసమగ్రము ఉద్యోగపర్వము పూర్తిగను, స్త్రీ పర్వము అసంపూర్తిగను నున్నవి వ్రాంత మంచిది. తప్పులు గలవు శైథిల్యము గ్రంథపాతములు కలవు

ఇది డి నె 163 రున వర్ణితమైనదే.

R No 779.

Palm-leaf Size, 15¾ × 1¼ inches Foll 100 Lines, 7 on a page Mode of writing, good and fairly free from mistakes Injured

Presented in the year 1927–28 by the Maharajah of Pithapuram

మహాభారతము

MAHĀBHĀRATAMU

Same work as that described under R No 163 ante

Contains the Bhīsmaparva only

(వి-వి.)—

అసమగ్రము భీష్మపర్వము మాత్రమున్నది. వ్రాంత చక్కనిది తప్పులంతగా లేవు శైథిల్యము గ్రంథపాతములు గలవు

ఇది ఆర్ నె 163 రున వర్ణితమైనదే

గ్రంథాంతమందీ వ్రాంతగలదు —

"నలనామ సం॥ శ్రావణ బ॥ ౧౪ బుధవారం వరకు బుద్ధరాజు వెంకట్రాజుగారు వ్రాసిన ప్రతినున్న క్రమానబోనేపల్లి వెంకట్రాజుగారు వ్రాసిన ప్రతినున్న క్రమానను శ్రీపాద లక్ష్మీపతి తమ తాత కొల్లూరి జోగన్నగారి శిక్షను వ్రాసెను"

R No. 780

Palm-leaf Size, 18 × 1½ inches Foll 15 Lines, 6 on a page Mode of writing, good but full of mistakes Injured

Presented in the year 1927–28 by the Maharajah of Pithapuram

కపోతవాక్యము.

KAPŌTAVĀKYAMU

Same work as that described under R No 141-*b* ante

Incomplete

(వి-వి)—

సమగ్రము. వ్రాంత తిన్నవిదేశాని తప్పులు హెచ్చు శైథిల్యము కలదు గ్రంథపాతములు లేవు.

ఇది ఆర్ నె 141-*b* రున వర్ణితమైనదే

R No 781

Palm-leaf Size, 15⅝ × 1½ inches Foll 96 Lines, 7 on a page Mode of writing, good but not quite free from mistakes Injured

Presented in the year 1927–28 by the Maharajah of Pithapuram

మహాభారతము

MAHĀBHĀRATAMU

Same work as that described under No 163 of the Descriptive Catalogue of Telugu MSS Vol I

Contains the Śalya and Sauptika parvas

(వి-వి)—

అసమగ్రము శల్యసౌప్తికపర్వములు సమగ్రముగా గలవు వ్రాంత మంచిది. తప్పులంతగా లేవు. శైథిల్యము హెచ్చుగాఁ గలదు గ్రంథపాతములు గలవు

ఇది డి. నె 163 రున వర్ణితమైనదే.

గ్రంథాంతమందీవ్రాంత గలదు —

" సౌమ్యకనామ సంవత్సర జ్యేష్ఠశు॥ ౧౮ శనివారం రాత్రివరకు యీ సంపులూన్ను శల్యపర్వమున్ను సౌప్తిక పర్వమున్ను మూలపతి నున్న క్రమంగాను కూరాడ నారాయణ మహాత్తి సోహస్తంగాను వ్రాసెను."

R No 782.

Palm-leaf Size, 16 × 1¼ inches Foll 210 Lines, 6 on a page Mode of writing, good but not free from mistakes Much injured.

Presented in the year 1927–28 by the Maharajah of Pithapuram

మహాభారతము.

MAHĀBHĀRATAMU

Same work as that described under No 163 of the Descriptive Catalogue of Telugu MSS

Incomplete

(వి-వి)—

అసమగ్రము. సౌప్తికోద్యోగపర్వములు సమగ్రముగను భీష్మపర్వము అసమగ్రముగను గలవు వ్రాంతమంచిది తప్పులున్నవి శైథిల్యము హెచ్చు గ్రంధపాతములు గలవు

ఇది డి నె 163 రున వర్ణితమైనది

R No 783

Palm-leaf Size, 15¼ × 1⅛ inches Foll 212 Lines, 7 on a page Mode of writing, fair but not free from mistakes Injured

Presented in the year 1927–28 by the Maharajah of Pithapuram

మహాభారతము

MAHĀBHĀRATAMU

Same work as that described under No 163 of the Descriptive Catalogue of Telugu MSS

Contains the Ādiparva complete and a Portion in the Sabhaparva

(వి-వి)—

అసమగ్రము. ఆదిపర్వము సమగ్రముగను, సభాపర్వమున భాగమును గలవు. వ్రాంత చక్కనిది తప్పులున్నవి శైథిల్యము గ్రంధపాతములు గలవు

ఇది డి నె 163 రున వర్ణితమైనదే

R No 784

Palm-leaf, 15 × 1 inches Foll 217 Lines 6, on a page Mode of writing, not good and not free from mistakes Much injured

Presented in the year 1927–28 by the Maharajah of Pithāpuram

ద్విపద దశమస్కంధము.

DVIPADA DAŚAMASKANDHAMU

Foll 1 *a*–138 *a* Foll 138 *b* and 139 are left blank A Dvipada work describing the story of the Tenth Skandha 1st part, of Srimad-bhāgavata, By Ratnakarnamu Gōpālakavi

Beginning

శ్రీ కమలాధ్యక్షు శ్రితకమలాక్షు
లోకనాయకు దైత్యలోక సంహరు
నాగేంద్రతల్పకు నాగేంద్రవరదు
నాగారివాహను నాగారి మధ్య

* * * *

మహితకాంచనచేలు మదవతీలోలు
మహనీయగుణజాలు మదనగోపాలు
గరిమతో వినుతించి

* * * *

ప్రాకటంబుగనెంచి భవ్య సత్కీర్తి
శ్రీ కరమూర్తి దేశికచక్రవర్తి
భట్టరు శ్రీ చెన్నభట్టారుఁబొగడి
గట్టిగానాదిమకవులఁగీర్తించి
దిట్టలైనకవుల దీమసంబెంచి
రత్నాకరాన్వయ రాజతక్షీర
రత్నాకర సుధాకరత్వభాసితుఁడు
రాజిల్లు కృష్ణమరాజ నందనుఁడు
రాజితసకలకళావిచక్షణుఁడు
గోపాలసత్కవికుంజరుండనఁగ
నేప్రొద్దు మహిలోన నింపొందువాఁడ
మన్నీలు రాజులు మాటిమాటికి
సన్నుతిసేయంగ సత్కవుల్ మెచ్చ
పావనంబగు పూర్వభాగంబు ద్విపద
గావింతుఁ దత్కథా క్రమ మెట్టిదనిన
కలధౌతనవహేమకలితవిశాల
నళినారిమండలోన్నత సౌధచయము
తారాపథోన్నత తపనీయతార
సారభాసుర రత్నసౌధ జాలములు
కమలానివాససత్కళ్యాణవిభవ
రమణీయమందిరారామభూములును
అరుదైన వేదశాస్త్రాది విద్యలను
పరమేష్ఠి మెచ్చని బ్రాహ్మణోత్తములు
మంత్రతంత్రోపాయ మహిమలదేవ
మంత్రిని మెచ్చని మంత్రి పుంగవులు

* * * *

మహిమలవిలసిల్లు మథురాపురంబు

End

పౌరులు బంధులా ప్తజనంబు లెల్ల
శౌరి రుక్మిణులకు త్సాహంబుతోడ
గురుభూషణములు దుకూలచేలములు
కరమర్థి రత్నముల్ కానుకలిచ్చి
రావేళయదుకులాధ్యక్షుఁడువారి
భావించితగు రీతిబహు తృప్తిఁజేసి
తనయాంత రుక్మిణీ తామరసాక్షి
నెనసికృష్ణుఁడు సుఖియించినటించె

* * * *

జనమనోరంజనానంద వేణునాళ
నినదామృతా స్వాదనియ గోపాల
భావనాకుచకుంభ పరిరంభశుంభ
దావిద్ధ రాస కేళ్యాసక్తుపేర
వసుదేవ దేవక్యవనశాక చక్ర
రసికుని పేర నిర్జరలోక పారి
జాతాపహుని పేర జాతరూపాతి
పీతాంబరావలంబితకటీఘటిత
కరకింకిణీకాంచికా కాంతిపుంజ
హారిదంతరుని పేర హరిహయాంభోజ
భవభవస్తుతగుణాభరణుని పేర

* * * *

వహిఁగన్న శ్రీ భాగవత పురాణమున
మహిమగాంచిన దశమస్కంధమందు
పూర్వభాగా శేషపుణ్య సత్కథలు
పూర్వకావ్య కవిత్వ పుణ్యులౌనటఁగ

గ్రంథాంతమందీ క్రింది వ్రాఁతగలదు —

" పార్థివనామ సంవత్సర ఆషాఢశు ౧౦ వరకు రా॥ హకీం నారాయణం మాదన్న కొమారుడు బాల యీరంణ వ్రాసుకున్న భాగవతం దశమస్కంధం ద్విపద సమాప్తం జ్యేష్ఠశు ౧౦ మొదలు కొని ఆషాఢశు ౧౦ వరకు ముగిసెను "

(వి-వి)—

సమగ్రము తుదిని కవిగారి ఉండవలసిన ద్విపదలుకొన్ని కొంత వ్రాఁతమంచిదిగాదు తప్పులున్నవి శైథిల్యము గ్రంథపాతములు హెచ్చుగాగలవు

శ్రీ మద్భాగవత దశమస్కంధ పూర్వభాగమునకిది ద్విపదరచనము గ్రంథకర్త రత్నాకరము గోపాలకవి. ఇతని గ్రంథాంతరము సౌగంధికాహరణము ఆర్ నె 173 (c) లున వర్ణితమైనది

నలచరిత్ర

NALACARITRA

Foll 140 (*a*) 217a

Same work as that described under R No 145 *ante*

(వి-వి.)—

సమగ్రము వ్రాఁతమంచిదిగాదు తప్పులున్నవి శైథిల్యము గ్రంథపాతములు గలవు

ఇది ఆర్ నె **145** లున వర్ణితమైనదే.

R No 785

Palm leaf Size, 16×1½ inches Foll 82 Lines, 7 on a page Mode of writing, good but not free from mistakes Injured

Presented in the year 1927–28 by the Maharajah of Pithapuram

(a) ఆనందరంగరాట్ఛందము

ĀNANDARANGARĀTCHANDAMU

Foll 1 (a) to 78 (a) Fol 78 (*b*) are left blank Same work as those described under R Nos 159 and 533 ante

Complete

(వి-వి.)—

సమగ్రము. కృత్యవతరణిక లేదు. ఎలుకకొఱుకులవల్ల శైథిల్యము గ్రంథపాతములు ఏర్పడెను వ్రాఁత తిన్ననిది తప్పులున్నవి.

ఇది ఆర్ నె **159, 533** లుల వర్ణితమైనవి.

(b) ఆంధ్ర భాషా రత్నాకరము.

ĀNDHRABHĀSĀRATNĀKARAMU

Foll 79 (*a*)—82 (*b*)

Same work as that described under R No **339** b ante

Incomplete

(వి-వి)—

అసమగ్రము ఆదినుండి మూడవ యాశ్వాసమునఁ గొంతదాకఁ గలదు వ్రాత తిన్ననిది తప్పులున్నవి శైథిల్యము గ్రంథపాతములు గలవు.

ఇది ఆర్ నె 339 (b) రున వర్ణితము

R No 786

Palm leaf Size, 15½×1 inches Foll 22 Lines, 5 on a page Mode of writing, bad and full of mistakes Injured

Presented in the year 1927–28 by the Maharajah of Pithapuram

బేతాళ పంచవింశతి.

BETĀLAPANCAVIMŚATI

Foll 123 a 1 Fol 23 b left blank This is a Telugu summary of the Betālapancavimsati found in Kathasaritsāgara in Sanskrit The name of the author is not known

Wants the beginning and the end, otherwise complete

Beginning

గీ విక్రమార్క భూమివిభుఁడు బేతాళునిఁ
గట్టి తెచ్చునపుడు కథలు సెప్ప
వినుచు నతని నెట్టి విధమునఁ గాని తెచ్చె
నానతిమ్మ వల్లకీవినోద!

వ అని యడిగిన బలిదానవేంద్రునకు నారదమునీంద్రుం డిట్లని యె;

సీ. విక్రమార్కుఁడు జగద్విఖ్యాత సత్కీర్తి
జగము పాలించునా సమయమునను
శాంతిశీలుండను సంయమి నిత్యంబు
నొకపండు నృపతికి నుపద యియ్య
నంతట నొకనాఁడమ్ముని యిచ్చిన
ఫలము వానరుమీ (ద?) పడగవేయ
నది మర్కటము విప్పనందు లోనొకమణి
గనుపట్టుటయు ధరాకాంతుఁడాత్మ

నద్భుతం బందినను చెప్పెనవియనూత
నట్లునైయున్న నతని కిట్లనియె నృపతి
యేమి యర్థించి తెచ్చితి విట్టి మణుల
చెప్పు మనుటయు నిట్లని చెప్పఁదొడఁగె

గీ. వచ్చు కృష్ణచతుర్దశీ వాసరమున
నర్ధరాత్రంబు నాకడ కరుగుదెంచి
పితృవనమ్మున నేఁజేయు క్రతువు కీవు
సాధకుండవు గమ్ము భూజనవరేణ్య!

End

గీ పరుల కీడుదలఁచు పాపాత్ముఁ డెందైన
శుభముఁ బొందఁగలఁడె సుకృతిఁగాక
ధర్మమే జయమ్ము ధర్మమే జయమను
వాక్యమేల తప్పు వసుధలోన.

గీ కపటశీలుఁడయిన క్షాంతి శీలునిఁజంపి
దోష మహితుదర్గిఁ దృప్తిచేసి
వరముఁబొంది శాపవర్జితు బేతాళుఁ
గొనుచు నుజ్జయినికిఁ జనియె నవుడు.

(వి-వి.)—

సమగ్రము కాని అవతరణికగాని, అవసానముగాని లేవు వ్రాఁత మంచిదిగాదు. తప్పులు హెచ్చు శైథిల్యము గ్రంథపాతములు గలవు

సంస్కృత కథాసరిత్సాగరమునఁగల బేతాళ పంచవింశతి కథల కిది మిక్కిలి సంగ్రహరూపమయిన తెలుఁగు. కర్త పేరెఱుఁగరాదు. ఆర్. నె 594 రున వర్ణితమైన రచనము వేఱు. ఇది వేఱు ఆ రచనము దీనికంటె మిక్కిలి మేలయినది.

(b) కూడేరు సంగమేశ్వరదండకము.

KŪDERUSANGAMEŚVARADANDAKAMU

Foll 24*a*—28*b*

The various incidents that take place at the time of the car festival of God Sangamēsvara worshipped at Kūdēru, are described in this work in a humorous way The name of the author is not known.

Beginning

శ్రీమద్గిరీంద్రాత్మజావృత్త వచోజయుగ్మాంచితస్నిగ్ధకాశ్మీరము
ద్రాలసద్వ్యక్తబద్ధానురాగస్ఫురత్పీనవక్షస్స్థలుం డంబికా శుభ్రరో
చిర్దివౌకోనదీవాసుకివ్యాళ ఖట్వాంగహాలాహలాగ్నిత్రిశూలోరు
సారంగచర్మేణభూతిప్రదోద్యత్పినాకాచ్ఛభూత్యుద్యదస్తోక భారానమత్ప
తత్పర్ద ప్రభాజాల భాస్వత్ప్రతీకుండు

End

సురాపాన విభ్రాంతులై యొడ్డెలుఁ బొడ్డుగాఁ దోకుఁచుఁ నిక్కు-
చుఁ బెక్కులఁ బ్రేలఁగా రంఘురంఘా(?) వుపోష్యముండావు

(వి-వి.)—

అసమగ్రము వ్రాఁతమంచిదిగాదు తప్పులు హెచ్చు శైథిల్యము గ్రంథపాతములు చాలఁగలవు

కూడేరు అను గ్రామమున వెలసిన సంగమేశ్వరస్వామివారి తిరునాళ్ల విశేషములు హాస్యప్రధానముగా దండకరూపమున వర్ణితములయినవి కర్త పేరెఱుఁగరాదు

R No 787

Palm leaf Size, 15 × 1½ inches Foll 19 Lines, 8 on a page Mode of writing, good but not free from mistakes Much injured

Presented in the year 1927–28 by the Mahaıajıh of Pıthapuıam

ముముక్షుజనకల్పకము.

MUMUKSUJANAKALPAKAMU

Same work as that described under R No 217 ante

Incomplete

(వి-వి)—

అసమగ్రము కడపటిదగు నేకాదశప్రకరణము మాత్రమున్నది వ్రాఁతమంచిది. తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు కడు హెచ్చు

ఇది ఆర్ నె 217 లున వర్ణితమైనది

R No 788

Palm leaf Size, 17 × 1¼ inches Foll 221 Lines, 8 on a page Mode of writing, good but not free from mistakes Much injured

Presented in the year 1927–28 by the Maharajah of Pithapuram

మహాభారతము

MAHĀBHĀRATAMU

Same work as that described under No 219 of the Descriptive Catalogue

Incomplete

(వి-వి.)—

అసమగ్రము అనుశాసనిక విరాటపర్వములు మాత్రము గలవు. వ్రాతమంచిది తప్పులున్నవి శైథిల్యము గ్రంథపాతములు హెచ్చు

ఇది డి నె 219 రున వర్ణితమైనదే

R No 789

Palm-leaf Size, 18 × 1⅛ inches Foll 104 Lines, 7 on a page Mode of writing, good but not free from mistakes Injured

Presented in the year 1927–28 by the Maharajah of Pithapuram

బ్రహ్మవిద్యాసుధార్ణవము

BRAHMAVIDYĀSUDHĀRNAVAMU

Paramanandayati, disciple of Dattātrēya, has chosen certain passages bearing on Advaita Vēdānta, from Srutis, Smrtis and Itihāsas and has herein interpreted them according to his personal experiences The work contains 13 chapters

Complete

Beginning

శ్రీమత్పరమానందగురవే నమః.

శ్లో॥ బ్రహ్మానందం పరమసుఖదం కేవలంజ్ఞానమూర్తిం
విశ్వాతీతం గగనసదృశం తత్త్వ మస్యాది లక్ష్యమ్,
ఏకం నిత్యం విమలమచలం సర్వ ధీసాక్షిభూతం
భావాతీతం త్రిగుణరహితం సద్గురుం నమామి.

శ్లో॥. జగదంకురకందాయ। సచ్చిదానంద మూర్తయే
గళితాఖిల భేదాయ నమశ్శాంతాయ తేజసే.

శ్లో॥. నమః పరమ శాంతాయ। సచ్చిదానందమూర్తయే।
శ్రీదత్తాత్రేయ యోగీంద్రచంద్రాయ పరమాత్మనే

శ్లో॥ శ్రీసూక్తిర్యస్యదత్త ప్రతిపదయుగళీ చింతనా ప్రాప్తనోక్తే
ర్వేణీబంధేన మింధే వికచవిచికిలామోద మాపాదయన్తీ।
నిత్యానందానుసంధాజనితసుఖరసాస్వాద సామోదచేతా
యోగీంద్రాణాం వినేతా సజయతి పరమానంద తీర్థవ్రతీంద్రః

శ్లో॥ తత్త్వం పదవివేకోక్తిం పరమానందదేశికః।
కురుతే బాలబోధాయ యథా వేదాంతపద్ధతిః

శ్రీమద్దత్తాత్రేయగురుచరణసరోజమత్తమధుకరాయమానులైవిమల తత్త్వార్థ రహస్యవేత్తలైన పరమానందతీర్థులు సమస్త లోకోపకారార్థంగానున్ను వేదాంత రహస్య గ్రంథము రచియింప నిశ్చయించి 'యావదాయుస్త్రయోవర్ణావసరం కించిత్కామాది నామనాగపి' అనెడి శాస్త్రాలు కలుగబట్టిన్ని ప్రాకృతముముక్షువులయొక్క సంశయనివృత్తి కొఱకున్ను సకల వేదాంతసిద్ధాంత స్మృతీతిహాస పురాణాగమాది తత్త్వశాస్త్రాలచేతనున్ను లౌకికోక్తులచేతనున్ను శ్రీ మద్దత్తాత్రేయ గురుకృపాలబ్ధస్వానుభవంవల్లనున్ను పరమానందమగ్నచిత్తుండనై ఒక అనుభవగ్రంథం రచియింప నిశ్చయింస్తిని అయితే అనుభవం వాక్కున నుచర్చించ శక్యమానా అంటే, శక్యమేకాదు. సత్యం, అయినాగాని చెఱువునిండి పూర్ణమైతే అలుగుపాఱినట్లు నాయందు నిండిన సచ్చిదానందమేబహిఃప్రసారియై లోకులకు ఉపకరింస్తున్నది. అలుగులనున్ను మడుగులనున్ను పారిన ఉదకాలు సమస్తమైన సస్యాదులకున్ను ఉపకరించినట్లు ఉపకరింస్తున్నది

End

అశరీరం యదాజ్ఞానంపశ్యతి జ్ఞానచక్షుషా। తదాభవతి శాంతాత్మాసర్వతో విగతస్పృహః। అని కల్లు గనుక నిరాశుండైన యోగి దేహప్రారబ్ధానంగూర్చి తన మనస్సు యేయే విషయమందు ప్రవర్తించేని అక్కడ నల్లా బ్రహ్మాకారంగానే చూచును దేహాభిమానేగళితే విజ్ఞాతే పరమాత్మని యత్రయత్ర మనోయాతి తత్రతత్ర సమాధయః అని కలదు ఈ ప్రకారాన సర్వమంగళహేతువైన జీవన్ముక్తిగల యోగినెవ్వరు ఆచరించేరు. ఎవ్వరు పూజించేరు వారే కృతార్థులు ఈ ప్రకారాన స్వరూపప్రమాణసాధనాలచేత జీవన్ముక్తి నిరూపింపబడెను అజడోహమక్షరోహం ప్రాజ్ఞోహం ప్రత్యగాత్మబోధోహమ్। పరమానందమయోహం పరమశివోహం భవామిపరిపూర్ణః।

* * * *

శ్లో॥ పరమానంద యతీంద్రో
స్సూక్తైర్వ్యుప్తా త్రయోదశప్రకరణకా ।
అరవితారక మేషా
టీకా భువిచిత్ర్యశాశికాజయతు

శ్లో॥ పరమానందతీర్థీయ బ్రహ్మవిద్యాసుధార్ణవాత్
ఆనందామృతసంతృప్తా మహాంతస్సంతుసంతతమ్.

Colophon

ఇది శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్యవర్యపరమానందతీర్థయతి కృతౌ బ్రహ్మవిద్యాసుధార్ణవే. యోగశాస్త్రే జీవన్ముక్తౌ పంచప్రయోజననిరూపణంనామ త్రయోదశప్రకరణం సమాప్తమ్

(వి-వి)—

సమగ్రము వ్రాంతమైనది తప్పులున్నవి శైథిల్యము గ్రంథపాతములు గలవు

దత్తాత్రేయగురుశిష్యులగు పరమానందయతీంద్రులు, అద్వైతవేదాంతపరమైయున శ్రుతిస్మృతిఇతిహాసాదులలోనిసూక్తులను సేకరించి స్వానుభవానుగుణముగా బ్రహ్మవిద్యాసుధార్ణవమను పేర పదుమూడు ప్రకరణములుగల యీ యాంధ్రవచనవేదాంతగ్రంథము సూచించిరి. ప్రకరణాద్యంతములందు సంస్కృత శ్లోకములు గలవు.

R No 790

Palm-leaf Size, 16 × 1¼ inches Foll 26 Lines, 7 on a page Mode of writing, good but not free from mistakes Injured

Presented in the year 1927–28 by the Maharajah of Pithapuram

(a) జన్నవాడజనార్దన శతకము

JANNAVĀDAJANĀRDANAŚATAKAMU

Foll 1*a*–10*a* Fol 10*b* is left blank

Written in praise of God Janārdana worshipped at Jannavāda in Nellore District The name of the author is not known

Incomplete

Beginning :

సీ. శ్రీతరుణీశ రాజీవాయతాక్షరా
కాచంద్రబింబాను కారివదన

మందస్మితామృతమహితగంభీరభా
షణ కంబుకంఠ విశాలవక్ష !
శంఖచక్రగదాబ్జచారు కరాంభోజ
కౌస్తుభాలంకృత కనకవసన
పంకజనాభ దిక్పాలపూజితపాద
వేదాంతసంవేద్య విశ్వరూప

శతకమొకటి సమర్పింతుసామి నీకు
మేలుగాఁజిత్తగించి నన్నేలుకొనుము
జన్నవాడపురీశ జగన్నివేశ
వరజనార్దనదేవ ! దివ్యప్రభావ !

సీ జయజయవిజయీభవ యనుచునుతియించి
నీచెంగటనిలిచి నీపదార
విందంబులు హృదయమందు నిలుపుకొని
నీమోముజాబిల్లిని బలుమారు
కన్నులపండువుగాఁజూచుచు భువన
మోహనమైన నీదేహపటిమ
భావింపుచుమదముతో విమలంబైన
నీకీర్తిమిగుల వర్ణింపుచున్న

నన్నురక్షింపకిట్లు కన్నడవహింప
నాయమానీకు లక్ష్మీసనాథనాథ
జన్నవాడపురీశ జగన్నివేశ
వరజనార్దనదేవ ! దివ్యప్రభావ !

End

సీ జయజయదేవతాసార్వభౌమ జయజ
యపురాణపురుష జయజయవైరి
వారణకంఠీరవ బిరుదజయజయ
శరణాగతత్రాణచారు . .
జయజయధాత్రీశ జయజయలోకేశ
జయజయసకలశాస్త్రకీర్తి
సంపన్న జయజయశత్రువధూ
గర్భనిర్భేదన నిర్భరార్భ

టీకలితలోచనాంచలాలోకన జయ
జయరమాకుచకలశభూషణ జయజయ
జన్నవాడపురీశ జగన్నివేశ
వరజనార్దనదేవ దివ్యప్రభావ ! 43

(వి-వి)—

అసమగ్రము 43 పద్యములున్నవి. వ్రాత మంచిది తప్పు లున్నవి శైథిల్యము కలదు. గ్రంథపాతములు లేవు

నెల్లూరు మండలమునఁగల జన్నవాడలో వెలసిన జనార్దనస్వామి స్తుతిరూపమగునదీ సీసపద్యశతకము కర్తపేరెఱుఁగరాదు 'వీర నారాయణముకుంద విశ్వతుంద' అను శతకపురచనవంటి దీరచనయును అందుంబోలె నిందును బెక్కు సీసపద్యములు గునుగు నడకగలవి

గ్రంథాంతమున ఒక ప్రక్కను 'అలమేల్మంగా మనోనాయకా' అని మకుటముగల పద్యములు రెండున్నవి

(b) సోమలింగ శతకము

SŌMALINGAŚATAKAMU

Foll 11 (*a*)—27 (*a*) Fol 27 (*b*) is left blank

Written in praise of God Śiva The name of the author is not known

Incomplete

Beginning

సీ. మంచిచెడ్డ వెతింగి పెంచుధాత్రి రథంబు
నఖిలత మోహారు వైనబళ్లు
ఎవరెవరికిని నాయువు లిచ్చుసారథి
పాపపుణ్యంబు లేర్పఱచు హయము
బుధజనాధారమై పొలుపొందుచాపంబు
నసురకులధ్వంసి యైనశరము
పుట్టువైరంబుతోఁ బొదలుచుండుకుదండు
మునిసత్య వాచకంబులఫలంబు

లేకమైనీకు జయమిచ్చె నింతెకాక
కాకయున్న మదాఖర్వ గర్వసర్వ

ఘోర్వహాసువర్వ రిపుఘాటి కోర్వఁగలవె
సోమవామాంక ధృతగంగ సోమలింగ

End

సీ. కమలరేకులకన్నఁ గనకంబులైయున్న
కన్నులు తారుణ్య కళలఁజిలుక
చిన్నితియ్యనిమోవి చికురాకు చెంగావి
మోముపై దరహాస మావహింప
మేలుబంగరునకుఁ లీలనొక్కఁడఁజెడు
చెక్కులఁగుండల శ్రీనటింప
మెఱుఁగుల మొత్తమ్ము మిసిమిడావ్వెదఁజిమ్మ
నెమ్మేన దువ్వల్వ నిగ్గుపీన
చెలువములు మీఱు శీతలాచలకుమారి
సరసదరహాస వచనచాతురిదనల
దనరిసామేన నిడినమోహానుఁడవీవు
సోమవామాంగ ధృతగంగ, సోమలింగ!

సీ. నీరాక చెవిసోక నెఱిఁదోకవిసరిన
నఖిలదిక్కులు నీవలావలగును
నీరూప మగిఁజూప నెడఁగాలుద్రవ్వినఁ
బాతాళకుహరంబు బయలుపడును
నీవంకఁజూచి ఖణేల్ రంకెవైచిన
పద్మగర్భాండ కర్పరముపగులు
నీవెక్కినను నిక్కి నిక్కి పర్విడిత్రొక్కఁ
భూనభోంతరముబు బోరుకలుగు
నౌర నీపుంగవతురంగ మహితమహిత
శౌర్యధుర్య ప్రమోచన కార్యధుర్య
మగుట నీభక్తి సామాన్య మద్భుతంబు
సోమవామాంగ ధృతగంగ! సోమలింగ

(వి-వి)—

అసమగ్రము ఆఱవ పద్యమునుండి 81 పద్యముదాఁక గలదు వ్రాఁత మంచిదిగాదు తప్పులున్నవి. శైథిల్యము గ్రంథపాతములు గలవు

'సోమవామాంగ ధృతగంగ సోమలింగ' అను మకుటము గల ఈ సీసపద్యముల శతకము శివస్తుత్యాత్మకము గ్రంథకర్త పేరెఱుంగరాదు

R No 791

Palm-leaf Size, 10½ × 1½ inches Foll 116 Lines, 7 on a page Mode of writing, good and fairly free from mistakes Injured

Presented in the year 1927–28 by the Maharajah of Pithapuram

రుక్మిణీపరిణయము

RUKMINĪPARINAYAMU

Same work as that described under R No 358 ante

Complete

(వి-వి)—

సమగ్రము వ్రాంత తిన్ననిది తప్పు లంతగా లేవు. శైథిల్యము గలదు గ్రంథపాతములు లేవు

ఇది ఆర్. నె 358 రున వర్ణితమైనది.

R No 792

Palm-leaf Size, 17 × 1¼ inches Foll 122 Lines, 6 on a page Mode of writing, good but not free from mistakes Much injured

Presented in the year 1927–28 by the Maharajah of Pithapuram.

వీరభద్రవిజయము

VĪRABHADRAVIJAYAMU

Same work as that described under R No 282 ante and No 791 of the Descriptive Catalogue

Complete

(వి-వి)—

సమగ్రము వ్రాంత మంచిది. తప్పులున్నవి. శైథిల్యము హెచ్చు గ్రంథపాతము లున్నవి

ఇది ఆర్ నె 282 రు, డి నె 791 రుల వర్ణితమైనది.

R No **793**

Palm-leaf Size, 12⅜ × 1½ inches Foll 9 Lines, 7 on a page Mode of writing, not good and not free from mistakes Injured
Presented in the year 1927–28 by the Maharajah of Pithapuram

లావణ్యసీమ శతకము
LĀVANYASĪMAŚATAKAMU

Contains 42 stanzas describing the feelings of a lover who has been separated from his beloved The author Prolipeddi Venkatarāyakavi wrote this at the instance of Kumārarāju Venkataperumāllarājēndra of Karvētinagara

Incomplete

Beginning

సీ. శ్రీమదఖండ లక్ష్మీప్రసన్నుఁడు మాక
రాట్కులాంభోధి కైరవహితుండు
సరసుఁడౌ వెంకట పెరుమాళ్లు రాజేంద్రు
డొకనాఁడు గొలువు గూర్చుండి నన్ను
గని ప్రోలిపెద్ది వేంకటరాయసుకవీంద్ర
రమ్మని ప్రేమ మీఱంగఁ బురుష
విరహంబు శ్రీహరిస్మరణ శృంగారంబు
గను జమత్కృతి శతకం బొనర్పు
మనిన శారద నేకదంతు నినుతింతు
నేరచించెదఁ బద్యముల్ నేర్చినట్లు
నీదుకృప లేక కృతిసేయ నెవరికైన
వశముకే రామరామ! లావణ్యసీమ!

End

సీ అత్తరురవమెఱుంగాని దువ్వినజారు
కొప్పుతోఁ బైట మేల్కప్పుతోడ
నలజక్కవలను హాస్యముసేయు కుచకుంభ
యుగముతోఁ జిఱునవ్వు మొగముతోడ
సౌగంధికముల రచ్చకు దీయుడాల్గన్ను
మోవితోఁ గపురంపుఁ దావితోడ
మేల్కడానిహారంగు మించిన నెమ్మేని
కాంతితో మదన విభ్రాంతితోడ

నరనిదురఁజెంది పవళించినట్టివేళ
వచ్చిమెల్లనసైఁగగా నెచ్చరించి
పైకొని యొనర్చినట్టి నీ పనులుదలఁప
వశమటే రామరామ లావణ్యసీమ 42

(వి-వి)—

అసమగ్రము 42 పద్యము లున్నవి వ్రాఁత మంచిదిగాదు తప్పు లున్నవి శైథిల్యము గలదు గ్రంథపాతము లల్పముగాఁ గలవు

'వశమటే రామరామ లావణ్యసీమ' అని మకుటము గల యీ సీసపద్య శతకము పురుషవిరహ వర్ణనాత్మకము విప్రలాభశృంగార రసప్లుతమయిన యీ ప్రశస్త శతకమును కార్వేటినగర ప్రభువయిన మాకరాజు వెంకటపెరుమాళ్లు రాజేంద్రుని ప్రేరణమున ప్రోలి పెద్ది వెంకటరాయకవి రచించెను

R No 794

Palm-leaf Size, 5½ × 1⅝ inches Foll, 67 Lines, 7 on a page Mode of writing, not good but fairly free from mistakes Injured

Presented in the year 1927–28 by the Maharajah of Pithapuram

సోమేశ్వరశతకము (సవ్యాఖ్యానము)

SŌMĒŚVARAŚATAKAMU (WITH COMMENTARY)

Written in praise of God Sōmēsvara (Śiva) worshipped at Nārāyanapattanam By Tummalapalli Śivarāmakavi a Śaiva Brahman, in the Śaka year 1629 (Sarvajit) Topics relating to the greatness of Śiva are herein dealt with The work contains a running commentary in easy Telugu, by the same author

Beginning:

శా శ్రీమత్పాదసరోజయుగ్మములు నాచిత్తాబ్జమందుంచియుఁ
నీమాయాజనితంబుచేత భువనానీకంబు కానంచు నే
వేమాఱుందలపోసి చూచుకొని సర్వేశుండవన్నర్థముఁ
స్వామీ వేదములందుఁజెప్పుటిని విశ్వాసింతు సోమేశ్వరా!

వివరం.

శ్రీమత్ షడ్గుణైశ్వర్య సంపన్నత్వమైన నీ పాదపద్మద్వయమున్ను నాచిత్తమం దుంచుకొన్నాననుట; షడ్గుణైశ్వర్య సంపన్నమనఁగా

సర్వ కర్తృత్వ సర్వ పాలకత్వ సర్వ సంహారకత్వ సర్వోపాదాన కారణత్వ సర్వ నిమిత్తకారణత్వ సర్వైశ్వర్యాది షడ్గుణైశ్వర్యాలకు కారణమైన పాదయుగ్మాలు గనుక షడ్గుణైశ్వర్య సంపన్నత్వ మన జెల్లును ఆదెట్లువలెనంటే బ్రహ్మవై కర్తృత్వమున్ను విష్ణువై పాలకత్వ మున్ను రుద్రుడవై సంహారకత్వమున్ను అవిద్యాసంబంధుఁడవై ఉపాదానకారణమున్ను మాయాసంబంధుండవై నిమిత్త కారణత్వమున్ను ఇన్నింటను సాక్షివై సర్వేశ్వరత్వమును, రుద్రుడవై షడ్గుణైశ్వర్యాలకు కర్తవైతివి నీమాయాజనితంబుచేత భువనానీకంబు కానందుకు వివరం ప్రత్యేకము నీవల్ల నే సమస్తము ఉన్నవగుట, నీకు సగుణ బ్రహ్మత్వం లేకపోచున్నది గనుక బ్రహ్మాండాలు నీవల్లనైనవిగావా నీవల్ల గాకుంటె 'ఏకో బ్రహ్మ' అనే శ్రుతికి అప్రతిష్ఠ వస్తుంది అది గనక నీవల్ల కావని అనరాదు ఇందుచేతనే నీవు గూర్చిన ఉపాదాన కారణమున్ను మాయనుగూర్చి నిమిత్త కారణమున్ను ప్రాణుల అదృష్టంవల్ల ధరించి మాయాబ్రహ్మవు అయినావు గనుక నీ మాయాసంభవాలె సమస్తమున్ను ఆయెను ఇందుకు శ్రుతి సఏవమాయా పరిమోహితాత్మా శరీరమాస్థాయ కరోతిసర్వమ్। గ్రంథం. చైతన్యా . తం శరీరద్వయకారణమ్। ఆత్మజ్ఞానం తదవ్యక్త మవ్యాకృతమితీర్యతే। ఇటువలెనే పిండాండబ్రహ్మాండాలకొంకర స్థూలసూక్ష్మదేహాదులు నీ మాయాసంబంధమైన అవిద్య ట్టినవి మఱిన్ని గ్రంథం. త్వన్మాయయాకల్పిత మిందుమౌళేత్వయ్యే వదృశ్యత్వము పైతివిశ్వం ఇకను నీవే సర్వేశ్వరుండవన్నందుకు శ్రుతి నీలకంఠాయ సర్వేశ్వరాయ మహాదేవాయనమః। కైవల్యోపనిషత్। ఉమాసహాయం పరమేశ్వరం ప్రభుం. కాశీఖండమనే గ్రంథం యః కర్తా సర్వభూతానాం శివఏవ భవే. . .

శా. నేటించిశ్రుతులందు శాస్త్రములలో నిత్యంబుశోధించినన్
సాటిన్ వేఱొకదైవమెందుఁగననే సత్యంబు నీకంచునా
మాటిందేల్చి మహానుభావము మదిన్ సుజ్ఞానమార్గంబునన్
బాటించిన్నినున ద్వితీయుడగు నామంబంద్రు సోమేశ్వరా!

End·

మ పురదైత్యాంతక శాలివాహనశకంబుల్ వేయునార్నూటిపై
నిరవైతొమ్మిదివర్షముల్ గడవ నుర్విన్ సర్వజిత్తందు శం
కరవంశోద్భవుడైన శ్రీహరిహరాఖ్యంబైన భూమీశుకున్
వరపుత్రుండ శివార్పణంబు శతకం బొనంటిసోమేశ్వరా!

మ. సుగుణాంభోనిధి సద్గురుండనఁగ వాణీజానిస్త్రీ నాగవా
న్నిగనందీశపదాబ్జ షట్పదుఁడనై నీదాసదాసుండవే
రగునీబర్హిరుభూరుహాన్వయుఁడ భారద్వాజ గోత్రంబునన్
జగమందున్ శివరామయాహ్వయుఁడ భాస్వద్భూమ సోమేశ్వరా!

మ. క్రియ సద్ధ్యానము కర్మయోగము భక్తిజ్ఞానమార్గంబు ని
శ్చయమీతీరతి వీరశైవులకు శాస్త్రప్రోక్తతత్త్వంబు ని
ర్భయమొందం దెలియంగఁ జెప్పితిని నేఁ బద్యంబులన్నేఁటి ని
ర్ణయమై నీకు సమర్పణంబుగఁ జిదానందాత్మ సోమేశ్వరా!

మ. ధరనారాయణపట్టణంబున సదాధామంబుగా నిల్పి శం
కరవంశంబున కిష్టదైవమవు సాక్షాత్కారమై లోకముల్
కరుణం బాలన సేయునట్టి నిజభక్తవ్రాత హృత్కైరవా
కరసోముండవటంచు నిన్నుఁ బిలువంగా నొప్పు సోమేశ్వరా।105

*   *   *   *

మ. బహువేదాగమశాస్త్రసారమిదియే భావించఁగా నంచు లో
కహితార్థం బెఱిఁగించి రార్యులు సుముక్త్యర్థంబుగా భక్తిస
న్నిహితజ్ఞానము మోక్షమంచు నిది సందేశింపఁగా రాదయా
మహిలోఁ బండితులైనవారలకు సన్మార్గంబు సోమేశ్వరా 106

గ్రంథాంతమందీ వ్రాఁతగలదు —

"ప్లవ సం॥ చైత్ర బ ౧౩ జ॥ శృంగారకవి వెంకన్న సోమేశ్వర శతకం పూర్వప్రతిక్రమంగా వ్రాసెను"

(వి-వి)—

సమగ్రము 106 పద్యము లున్నవి వ్రాఁత యంత మంచిది గాదు. తప్పు లంతగా లేవు శైథిల్యము, గ్రంథపాతములు గలవు

సోమేశ్వరా అని మకుటముతో ముగియు మత్తేభ శార్దూల వృత్తములు గల యీ శతకము శివస్తుత్యాత్మకము శివపారమ్య ప్రతిపాదకమగు వేదాంత విషయోపన్యాసము నిందుఁ గలదు. గ్రంథకర్తయే దీనికి ఆంధ్ర వివరణము వ్రాసికొన్నాఁడు స్తుతింపబడిన సోమేశ్వరస్వామి నారాయణపట్టణమున వెలసిన లింగమూర్తి. శక 1629 అగు సర్వజిద్వర్షమున శైవ బ్రాహ్మణుఁడగు తుమ్మలపల్లి శివరామకవి దీని రచించెను విశేషములకుదాహృతపద్యములఁ జూచునది.

R No 795

Palm-leaf Size, 15 × 1¼ inches Foll 18 Lines, 7 on a page Mode of writing, bad and full of mistakes Fair

Presented in the year 1927–28 by the Maharajah of Pithapuram

భల్లాణ దండకము

BHALLĀNADANDAKAMU

Similar to the work described under No 598 of the Telugu Descriptive Catalogue The name of the author is Nadimintı Ramayōgikavi

Complete

Beginning

శ్రీ జానకీమానసాంభోజధామా నవశ్యామ శోభాపరాభూత నీలాంబుదస్తోమ వామామనఃకామ కామాంతకస్తుత్య భాస్వద్గుణా రామరామాభిరామా మహావీర కోదండరామా సముద్ధామ సంగ్రామ రంగస్ఫురద్భీమ నానేర్పుచందంబునన్ నైమిశారణ్యభాగంబునన్ శౌనకాదిద్విజశ్రేణితో సూతు డెద్దాని భాషించె నద్దివ్యచారిత్రమున్ బార్వతీభర్త భల్లాణభూవల్లభున్ బ్రోచుచందంబుపూదండగా దండకంబొప్పగాఁ జెప్పి నీకంకితంబియ్య నైకొంటి నాతప్పు సైరించి యాలించవే తత్కథామాధురీ సాధురీతుల్ ధరామండలంబందు నాదివ్యమాణిక్య సౌధంబులా పుష్పితారామయూధంబులా రత్నసాలంబులా యంత్రజాలంబులా రాజమార్గంబులా పౌరవర్గంబులా దేవభూదేవభూవల్లభార్యాంఘ్రి సంజాతగేహంబులా రమ్యవాహంబులా గంధనాగంబులా కేళికాగంబులా మంజురత్నావణ శ్రేణులా

End:

భృంగీశ్వరా దీప్తవర్గంబులో నొకరునింగాఁ గటాక్షించి సర్వప్రపంచావళీ రక్షణాక్షీణదాక్షిణ్యదీక్షాత్ముఁడైయుండె దాక్షాయణీప్రాణనాథుండు శ్రీమధ్యసద్వంశయోత్పన్న కౌండిన్యగోత్రాఢ్య లక్ష్మీనృసింహాత్మభూరామయోగిప్రణీతేతదుత్తుంగ భల్లాణరాడ్దండకంబొప్పు నాచంద్రతారార్కమై శ్రోతృగాతృప్రజాంచచ్ఛుభోదర్కమై శ్రీమతే వీరకోదండరామాయ పట్టాభిరామాయ తుభ్యం నమస్తే నమస్తే నమః.

గ్రంథాంతమందీ వ్రాఁత గలదు :

" ఈశ్వర సం ... శుద్ధ 13 ... వరకు ... ఉ... ప్రకారం ... సంగ్రహము ... వారి ... "

(వి-వి) —

సముగ్రము ... మంచిదిగాదు తప్పులున్నవి ... ల్యము, గ్రంథపాఠము ... లేవు

ఇది ... 1395 ... ఇది ... కర్త ... కవి

(b) సౌదరీదేవి దండకము

SAUDARĪDĒVIDANDAKAMU

Foll 19 a —23 b

Written in praise of Goddess Saudarīdēvi worshipped at Peddāpuram The name of the author is Govindayya of Mēdapa

Complete

Beginning

శ్రీమన్మహాయోగశక్తి త్రిలోకాధిరక్తి భయంకారమూర్తి ... కీర్తి త్రిమూర్త్యాత్మలంకుంచి తేజోమాలికిన్ ఆలివై కాళివై బ్రహ్మకున్ వాణివై విష్ణుకున్ లక్ష్మివై వక్షమందుండగా పాలమున్నిట్పై బోగితల్పంబునన్ చిన్నయాకారివై యుండి సంతోషముప్పొంగ నిన్నువ్వాలోకించి యాదవుల్ మందలో శ్రీ యశోదమ్మకుంబుట్టి కంసాదులన్ ... కాళీ స్వరూపంబునన్ గ్రామ గ్రామంబునన్ గ్రామదైవంబవై భక్తిగొంచున్ సదానంద వైయుండుమంచున్

End

సర్వవర్ణంబులున్ భక్తియుక్తంబుగా మ్రొక్కుచున్ మిక్కిలిన్ నీరమున్ సారమౌ తేనెలున్ బండియంద్రంబులున్ బప్పులున్ నేతులున్ బూరెలున్ గారెలున్ గండులున్ బందులున్ మెట్టువాల్ పిట్టలున్ కోకలున్ మేకలున్ మద్యభాండంబులున్ ఇక్షుఖండంబులున్ పాయసాన్నంబులున్ వేపమింజామరల్ వెన్నగాలంబులున్ నాటితాళంబులున్ శుభ్రవస్త్రంబులున్ గంధపుష్పంబులున్ బూజగావించి యో రాజబింబాస్య యోకీరసల్లాప వేంచేయుమా నీకు దండంబు గావింతు

మేల్ మెళ్లనే జాగౌ బారి సంతోషమొప్పారగా పత్తురల్ మెత్తగా మారిమైసండబట్టింప దీర్ఘాయువుల చెంది పెంపొంది రీరీతి నేవింటినే గంటినీధాత్రి మేడపల్లిన్వయా భోగా కౌసుధాధాముడై నమ్మ యాళ్వారి సత్పుత్త్రిడన్ లక్ష్మాంబాలసద్గర్భ సంజాతుడన్ శారదా భక్తుడన్ నేను గోవిందుడన్ సంతతానందలీలన్ ప్రకాశింప నీపేర సొంపారగా దండకం బొప్పగా జెప్పితిన్ దీనిగైకొంచు పెద్దాపురీ సాదరీ మమ్ము గాపాడుమా చూడుమా లోకమాతా నమస్తే నమస్తేనమః

సమగ్రము వ్రాతమంచిది తప్పులున్నవి శైథిల్యము గ్రంథ పాతములు లేవు

పెద్దాపురమున వెలసిన సాదరీదేవియను గ్రామదేవతను స్తుతించుటగా మేడపల్లి గోవిందయ్య రచించిన దండకమిది

(c) ఆంజనేయ దండకము

ANJANĒYADANDAKAMU

Foll 24 a,—25 b

Complete

Written in praise of God Ānjanēya (Hanuman) The name of the author is not known

Beginning

శ్రీ మన్మహాయంజనీగర్భసంభూత సద్బ్రహ్మచారిత్ర కౌపీనధారీ కపీంద్రాదివంద్యా కిరీటోజ్జ్వలద్రత్నసత్కుండలా కర్ణరంగ ప్లవంగేన సందాన గీతాంగదా జాంబవంతా

End.

పంచకోశంబులున్ పంచభూతంబులున్ జూచుచున్ నిర్వికారుండవై నిర్వికల్పుండవై నిర్గుణబ్రహ్మమాత్రుండవై యొప్పు నీ దివ్యతత్త్వంబు నీసంభృతాంచత్కటాక్షంబుచేతన్ గనుంగొంటి దేవా నమస్తే నమస్తేనమః.

(వి. వి.)—

సమగ్రము వ్రాత మంచిది తప్పులు గలవు శైథిల్యము లేదు

ఆంజనేయ స్తుతిరూపమయిన దండకమిది కర్తపేరెఱుంగరాదు.

(d) సూర్య దండకము

SŪRYADAṆḌAKAMU

Foll 26 a — 27 b

Complete

Written in praise of Sun The name of the author is not known

Beginning

శ్రీ సన్మహాకశ్యపపుత్రా పవిత్రాత్మ పద్మాకరమిత్రా సు
చారిత్ర హేమ ప్రకాశా గ్రహాధీశ సంస్థావకూటీశ మందేహనాశా ప
భాకర శ్రీప తదీయంత యోగాబానమంతా పయోజాస్యసంకాశాంతా హంకి
కైరవారి పజాకూర్మహారి సితాంభోజధారి

End

విశ్వవిశ్వాత్మకా నేను సద్భక్తిచే దండకంబొక్కటిన్ జెప్పి నీకున్
సమర్పించితిన్ ప్రభాతంబునన్ లేచి నేమంబుతోడం బఠింపం జగత్పా
వనా నీ ప్రసాదంబుచే నాయురారోగ్యముల్ పెంచుదుర్గంబులుం జామ
రాందోళికాఛత్రముల్ గల్గి ప్రావీణ్యులై ధన్యులై యుందురో దేవ శ్రీ
సూర్యనారాయణా దేవ తుభ్యం నమస్తే నమస్తే నమః

(వి-వి)—

సమగ్రము వ్రాఁత మంచిది తప్పు లున్నవి సూర్యభగవా
నునిమీఁద నీ దండకము రచితమయ్యెను కర్తపేరెఱుఁగరాదు

(e) పైఁడితల్లి దండకము

PAIDITALLIDANDAKAMU

Foll 28 a,—31 b

Complete

Written in praise of the goddess known as Paiditalli The name of the author is not known

Beginning:

శ్రీమన్మహాపార్వతీలోకమాతా జగద్రక్షదాక్షాయణీ కాళికా
బాలికాసుందరీ నీలలోలాయతాక్షీ కృపాదీనవత్సాకుజప్రష్ఠశిక్షాప్ర
డానీ భవానీ శివా శాంభవీ శాంకరీ సర్వమాంగల్య శృంగారకారీ
ఉమా గౌరి భూతేశురాణీ.

End.

ఫాలప్రదేశంబునఁ జకచకఁగానున్న ముత్యాల చేర్పుకచ చుకాచ యనం దోఁచగా వేణి యాశ్రోణి మధ్యంబు గా పాదవిన్యాసముల్ సూపుచుఁ వచ్చి నీదర్శనంబిచ్చి కారుణ్యభావంబుతో నీదు మాంజేతి యాకంకణంబుల్ నినాదింపఁగా హస్తముల్ సాచి నీకేమి భీతేమి లేదంచు నాకీ వరంబిచ్చి నా చిత్తసంతాపముం దీర్పవే లోకవారాశినఁ జేర్పవే నాదునుల్లంబు రంజిల్లగా బిల్లలంజూచి శీఘ్రంబె సౌఖ్యంబు నొందించవే సర్వమంత్రాత్మికే సర్వతంత్రాత్మికే సర్వ యంత్రాత్మికే పాహితుభ్యం నమః పాహితుభ్యం నమః పాహితుభ్యం నమస్తేనమః

(వి-వి.)——

సమగ్రము వ్రాఁత మంచిది తప్పులున్నవి శైథిల్యము గ్రంధపాతములు లేవు.

ఇది సైఁడితల్లి యను గ్రామదేవత స్తుతిగా రచింపఁబడినది కర్త పేరెఱుఁగరాదు

(f) లక్ష్మీ దండకము.

LAKSHMĪDANDAKAMU

Foll 32 a,–33 a

Complete

Written in praise of Goddess Laksmi The name of the author is Kāmēsvarakavi

Beginning

శ్రీమత్సరోజాత నేత్రోరువక్షస్ స్థలావాసనోల్లాసినీ వాసరారంభ శుంభత్సయో ' త రాజతట టాక్షావలోక క్రియా మాతృలోకత్రయీ రాజ్యలక్ష్మీ మహాభోగభాగ్యైకపాత్రీ కృతేంద్రాదిదిక్పాలకాధీశ్వరీ

END :

శ్రీమన్మహావిష్ణుకాంతాలలామంబవైనట్టి నిన్నెంచి వర్ణింప నే నెంతవాఁడన్ దయ జూడవమ్మా ననుంబ్రోవవమ్మా సిరుల్ గూర్పవమ్మా దరింజేర్పవమ్మా మతుల్ నేర్పవమ్మా వెతల్ దీర్పవమ్మా మురారాతికొమ్మా వచోరీతిగైకొమ్మ కామేశ్వరాభిఖ్యవిద్వన్మనః పద్మసద్మే త్వదీయాంఘ్రిదాసం సదాపాహిమాం పాహిమాం పాహిమాం దేవితుభ్యం నమోస్తు నమస్తేనమః.

(వి-వి.)—

సమగ్రము. వ్రాత మంచిది తప్పులున్నవి [illegible] గ్రంథపాతములు లేవు

శ్రీమహాలక్ష్మీదేవిస్తుతిరూపమయిన యీదండకము [illegible] రచియించినది

R No 796

Palm leaf Size 14 × 1½ inches Fol 1[illegible] Lines [illegible] [illegible]
Mode of writing not bad Contains mistakes In[illegible]

Presented by the Mahāraja of Pithapuram [illegible] 192[illegible]–26

ఛందోవిషయము

CHANDŌVIṢAYAMU

A work on prosody dealing with Yati The name of the author is not known

Incomplete

Beginning

యతి కాండ [illegible]

'చాపలకృత్స్మరుద్గణము చంద్రుగదిర్చ్చదుతాక వాకిటన్.
ప్రబంధరాజము ॥
రమ్యత రాదినారాయణవిగ్రహ
హారి వైణవక ళాలాపహృదయ ।

నాచనసోమన హరవిలాసము ।

అగ్రజన్మ నాతో మృషాలాపమిష్టు
డాడినందుకు ఫలము జిహ్వాంచలంబు
కత్తిరించెద నీనూర కత్తిచేత
ననుచు దగ్గరజేరిన నసురజావి

ఆలాప, విలాప, అనులాప, ప్రలాప, సంలాప, అపలాప, సుప్రలాప యీ మొదలైన లాపశబ్దములు అచ్చువాల్లులు రెండును చెల్లును.

End .

పాదియుతులకు నిత్యసమాసయుతులు మొదలైన . చ్చు లక్ష్యములు వ్రాసి ప్లుతయుతులకున్ను కాకుస్వరయుతులకున్ను అచ్చులు మాత్రము లక్ష్యములు వ్రాసి యొక

(వి-వి)—

ఈ సమగ్రము ఆద్యంతములు లేవు వ్రాంత చెడ్డదికాదు తప్పులున్నవి శైథిల్యము కలదు

అసమగ్రమగుటచే గ్రంధనామము గ్రంధకర్తృనామము తెలిసికొన వీలులేకున్నది ఇందు యతివిషయము కలదు కాన ఛందో గ్రంధమనదగును. "కూచిమంచి వెంకట్రాయకవి సుకవిజన మనో రంజన భాగము" అని మొదటి పత్రము పై నంటింపబడిన కాగితముల పై వ్రాయబడియున్నది

R No 797.

Palm-leaf Size, 17½ × 1½ inches Foll 133 Lines 7 on a page Condition, injured

Presented by the Mahārāja of Pithapuram in the year 1927–28

శేష ధర్మములు

ŚĒSADHARMAMULU

This is the Telugu rendering of the same work in Sanskrit, as found in Āscaryaparva of Bhārata The author Vēnkatakavi of Pāmidipalli, who was a friend of Allamarāju Subramanyakavi, wrote this at the instance of Udutala Papayamantri and dedicated it to God Ramacandra worshipped at Lingamarthi

Beginning

ఉ. శ్రీరఘురాము మానిజన చిత్తరసరోరుహధాము బద్ధ్మని
దానకలాబ్ధిసోము ఘనదైవలలాముఁ త్రిలోకమోహనా
కారగుణాభిరాముముది . న్వయో
దారునిఁ బాపయామాత్యవదాన్యుని ధన్యునిఁ జేసిప్రోవఁగ

* * * *

వ. . . . ఉడుతలకులకలశార్ణవ పూర్ణచంద్రుండును భార్గవ సగోత్ర పవిత్రుండును నగు పాపయాభిధానప్రధానచంద్రుం డొకట నాఁడనంత శుభావహ శోభావిభాసిత నిజ సభాభవన భాగంబునం

బురోహిత హితపంథుపన్వలె ... ...
దింబు సలుపుచుం గొలువుండి యావుండు

సీ. సమిడీ పన్లవంశ పాథోధిసోమసా
మార్త్యదిశా త్రి పిద్యావిచిత్ర
సౌందర్యజితచంద్ర చంద్రమాళిక
త్రకుమారు హాసతె...
శారమాంబాలసన్లప్య సంభూతమా
తజయాళు సంగీతత ...
ధర్మదానాప్న ... యజ్ఞ
జ్ఞాతృ్యని తనయు నభ ...
దివ్య వేంకమనామసతకళ...
నమితకవితాల ... గు
ఘనసుగుణధాము వెంకట కవిరాము
నను బిలువఁ బంచి పొడగాంచి యం...

చ. ఉడుగని భక్తితోడ మధురోక్తుల మున్నుల శేషపద్మముల్
పుడమిఁ గవీంద్రు లౌననఁగఁబూని తెనుంగొనరించి తీరయి
ప్పుడు రఘురామచంద్రునకుఁ బొంగుచు నర్పణసేయుమంచుఁదా
నాడెను విడెంబుతోడ ధనమూత్న పటాదులు నాకొసంగిడఁ

*   *   *   *

క. శ్రీమహిత పాపయాఖ్య మ
హామాత్యమనోజ్ఞ నర్తితాంఘ్రికి రామ
స్వామికి లింగమపర్తి
గ్రామనివాసునకు భాసురవిలాసునకున్

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నా రచియింపఁబూనిన హరి
వంశంబునందగు నాశ్చర్యపర్వంబునందలి శేషధర్మోపాసంబునకుం
గథావిధానం బెట్టిదనిన,

మ. ప్రకటప్రక్షుభమద ప్రసూనవిటప ప్రాలంబిశాలచ్ఛది
ప్రకరాచంచలచంచలాంచితఖగారావైకగర్జద్భులా
హాకళంకాకర భూరిభూరుహ ... చా
తకసంచారము నైమిశంబనెడు కాంతారంబు వొల్పుం బుధవిన్

End

మానిని అంగజకోటి సమానసురూప మహామహిమాంచిత సచ్చరితా
సంగరభీమశరాసనదైత్య భుజంగపడంగ పసాధుహితా
లింగమపర్తి పురీవరమందిర లేఖపతిప్రముఖాభినుతా
మంగళదాయక పాపయనామకమంత్రి మణీప్సితదానపరా ।

Colophon

ఇది శ్రీమదల్లమరాజాన్వయమాలికారత్న గంగధామార్య తనూభవ చతుర్విధకవితావితానవైభవ హారితసగోత్ర పవిత్రాపస్తంబసూత్ర విద్వజ్జన విధేయ సుబ్రహ్మణ్యకవి నామధేయ ప్రణీతంబైన యాశ్చర్య పర్వంబునందలి శైవపర్వంబున నవాయాంబళ శ్రీశైల వేంకటాచల కాంచీ నగర మహాత్మ్యంబులును సింహాద్రి వర్ణనంబును శివరాత్రి వ్రతప్రభావంబును చాతుర్మాస్యైకాదశీ శ్రావణ శుక్రవారంబులును, నరకచతుర్దశీ మహిమయు కార్తికదీప మాఘస్నాన విశేషంబులును ధనుర్మాసప్రకారంబును, యో   నను కథలంగల షష్ఠాశ్వాసము

తుదియాశ్వాసపు గద్య మిట్లున్నను తక్కిన యాశ్వాసముల తుదల గద్యము లీ క్రిందితీరునఁ గలవు

Colophon

ఇది శ్రీయతిచంద్రత్రైపదేంద్రగురుకరుణాకటాక్షలబ్ధ కవితా సామ్రాజ్య సర్వతంత్రస్వతంత్ర శ్రీమదల్లమ రాజాన్వయమాలికారత్న సుబ్రహ్మణ్య కవిమిత్ర పమిడిపల్లి వెంకటకవి ప్రణీతంబైన హరిగుణోది ఆశ్చర్యపర్వంబునందలి విశిష్ట ధర్మేతిహాసంబునందు కాశీ మాహాత్మ్యంబును, వహ్న్యర్కచంద్ర పుష్కరిణుల మహిమయు గాయత్రీ యజ్ఞయజ్ఞ శిలాప్రభావంబును భీమేశ్వర వర్ణనంబును గజారణ్య మాహాత్మ్యంబును శ్రీనివాస శ్రీరంగ క్షేత్రము   బుగు తుంగభద్రా విరూపాక్ష కోటిశంకర క్షేత్రంబుల విశేషంబులునను కథలంగల పంచమాశ్వాసము సంపూర్ణము

(వి-వి)—

సమగ్రము వ్రాంత మంచిది తప్పులంతగా లేవు శైథిల్యము గ్రంథపాతములు గలవు

భారతాశ్చర్య పర్వాంతర్గతమని యెన్నికగన్న శైవధర్మమున కిది తెలుఁగు సేత ఊడుతల పాపయమంత్రి ప్రేరణమున లింగమర్తి పురమున పాపయమంత్రియే ప్రతిష్ఠించిన శ్రీ రామచంద్రమూర్తి కంకిత

ముగా అల్లమరాజు సుబ్రహ్మణ్యకవికి పుత్రుడయిన వమిడెపల్లి వెంకటకవి యీ గ్రంథమును రచియించెను విశేషములకు దాహ్మతేంం.. గా ములం గాంచునది

R No 798

Palm-leaf Size, 15¾ × 1½ inches Foll 118 Lines 7 in a pages Mode of writing is not bad Contains mistakes Slightly injured

Presented by the Mahārāja of Pithapuram in the year 1927-28

వసుచరిత్ర వ్యాఖ్య (విద్వజ్జనరంజని

VASUCARITRAVYĀKHYA VIDVAJJANARANJANI

Contains the fourth and fifth Āsvāsas complete and the sixth Āśwasa incomplete The author of this work is Sōmakavi, son of Sōmasiddhēsvara

Same work as that described under No 749 of the descriptive Catalogue of Telugu MSS

Incomplete

అసమగ్రము వ్రాతి చెడ్డదికాదు తప్పులున్నవి శైథిల్యము కలదు గ్రంథపాతములు లేవు

చతుర్థ పంచమాశ్వాసములకును, షష్ఠాశ్వాసమున 80 పద్యముల కును వ్యాఖ్య కలదు దీనిని సోమసిద్ధ మంత్రి పుత్రుడగు సోమకవి రచించెను ఇది డి నె 749 ఱ యందు వర్ణింపఁబడియే యున్నది.

R No 799

Palm leaf Size, 18 × 1⅝ inches Foll 21 Lines, 6 in a page Mode of writing is good Contains mistakes Slightly injured

Presented by the Mahārāja of Pithapuram in the year 1927-28

వేదాంతవిషయము.

VEDANTAVISAYAMU

Some of the philosophical topics as explained by Vasistha to king Dilīpa are described herein The name of the author is not known

Incomplete

Beginning

క. శ్రీమత్ర్పాపాద్రిహ్నాదయో
ద్దామగుణాభరణ దాన ధర్మాచరణా ।

ధీమహితసరస .

. . దీశ

పరమయోగి విద్యాగరిష్ఠుండు దిలీపున కిట్లనియె- -నియడిగిన యర్థంబులన్నియు నితిహాసరూప . నం జెప్పితి ఇంక నే కథ విన శిష్టంబు వేడుమనినం గరకమలంబు మొగిడ్చి యారాజ కుంజరుం డమ్ముని కుంజరున కిట్లనియె- -

అనఘాత్మమీదయ నఖిల ధర్మంబులు
ననిమీద . విశదమైన
జాతిధర్మంబులు . ధర్మనిత్యనై
మిత్తికములు ధర్మములును తీర్థ
దానవ్రతంబులు . మొదలుగ
స్వర్గ్యాగముల నట్టి కృత్య
ములు పెక్కు నరిచితి నింక
నతిశయంబగు మోక్షమందు నట్టి

మార్గమెఱుఁగ వేఁడి మద్భాగ్యవశమున
నిను దివ్యచరణ నీరజములు
గంటి నింక నాకు కౌతుకంబయ్యెడిఁ
దెలియఁజెప్పుమిపుడు దివ్యచరిత

ఏమంత్రము భవరుజలకుఁ
దామందుగ నవనిమఁత్రత పంగా
నేమూర్తి దైవములలో
దా మోక్షము నిచ్చుపరమ దర్మంబెందున్

ఈ యర్థంబంతయుఁ దేటపడ వెఱింగించి నన్నుఁ గృతార్థుఁ జేయుఁ మనిన నద్దిలీపునకు వసిష్ఠుం డిట్లనియె --

End

అట్లుగాన బ్రహ్మాండంబులు మొదలుగాఁగల ప్రపంచంబంతయు ప్రకృతియంద లయంబునొందు నద్దేవ దేవుండగు నారాయణునకు లీలార్థంబగు ప్రకృతివలన సప్త ద్వీప సాగరంబులును, దేవ మనుష్య స్థావర తిర్యగ్జాతంబులును, కుల పర్వతంబులును, పట్టణంబులును కలిగి పరిపూర్ణంబగు బ్రహ్మాండంబు ధరియించె, దానిఁ బుట్టివచ్చిన శబ్దస్పర్శ రూప రసగంధ మహాదహం

కారంబులు, స్థావర ంబులు న ంటికి ప ంబు

లై యుండు

త్రిపాద్విభూతి ప్రకా బు చెప్పి వాక్షంపు

ము, బ్రహ్మాండ పరమపద మధ్యంబున పమాకారంబై

(బ-బి)—

గ్రంథము సమగ్రముగా లేదు. మదగ, తుపలు లేవు వ్రాంత

చెడ్డది కాదు తెప్పులున్నవి కైధిల్యము చాల హెచ్చు

భగవద్విభూతి ప్రకారంబు వేదాంత మతానుసారముగా సృష్టాది క్రమము మంత్ర దేవతాది ప్రభావంబులు వర్ణింపబడుట నిది వేదాంత గ్రంథమని నిశ్చయింపనగును గ్రంథనామము, గ్రంథకర్తృ నామము తెలియుట లేదు

దిలీపమహారాజునకు వసిష్ఠ మహర్షి యీ వేదాంత విషయముల నుపదేశించినట్లున్నది

R No 800.

Palm leaf Size, 8$\frac{1}{2}$ × 1$\frac{1}{2}$ inches Foll 53 Lines 7 in a page Mode of writing is not bad Very much injured

Presented by the Mahārāja of Pithāpuram in the year 1927–28

శివభాగవతము.

ŚIVABHĀGAVATAMU

A work on the importance of devotion to Śiva

Incomplete

Beginning

సనదేల సజ్జాతి మనుజ భూషణములు

విఘ్నంబులెల్ల నిర్విఘ్నముల్ సేయు

విఘ్నేశ్వరుడు వచ్చె వేడుకతోడ

కేదారగౌళ——ఆట తాళం

భామలార యీ సామజవదనుని
భావించి సేవించరమ్మ
కామితంబులెల్లను ఘటించు
కాళిక వేడుక గన్నముద్దులపట్టి ॥భామ॥

End

అనుచు చెప్పంగ సంతోష మగ్నునమై

సంగ యోగంగ యిట్లనియె

. . .

(వి-వి)---

అసమగ్రము మొదట కొలది పత్రములు పోయి యుండవచ్చును తుది లేదు వ్రాంత చెడ్డది కాదు. శైథిల్యము మిక్కుటము

పత్రము లన్నియు శిథిలములగుట విందలి విషయము గ్రహింప కష్టము శివభక్తి ప్రతిపాదకమగు గ్రంథము

R No 801

Palm-leaf Size, 16½ × 1¼ inches Foll 14 Lines, 5 on a page
Mode of writing is not bad Contains mistakes Injured

Presented by the Mahārāja of Pithāpuram in the year 1927-28

భారతసావిత్రి

BHĀRATASĀVITRI

A Telugu rendering of the same work in Sanskrit
Same work as that described under R No 447c ante
Complete

Beginning

ధర్మరాజు ద్వారకా నగరంబుననున్న శ్రీ కృష్ణదేవునిం బిలిపించి కౌరవులకు మాకు సంధిఁజేయవలెనని ప్రార్థించి రాయబారంబును బునకు జను నప్పుడు కృపద్రోణ గాంగేయాశ్వత్థామ, కర్ణ, వికర్ణాది యోధ వీరులును

End:

ఇది భారత సారసంగ్రహంబు భారతసావిత్రి యనంబరగు ప్రాతఃకాలంబున మధ్యాహ్నంబున సాయంత్రమందున సంకటసమయంబున భయంబు తోచినవేళ భారతసావిత్రి పఠించినవారికి కార్యసిద్ధి అవునని వేదవ్యాసుండు చెప్పె. మంగళం మహా శ్రీ శ్రీ శ్రీ భారత సావిత్రి సంపూర్ణము

(బి-బి)—

సమగ్రము వ్రాత శెడ్డది కాదు తప్పులు కలవు శైథిల్యము కలదు గ్రంథపాతములు లేవు

ఇయ్యది సంస్కృత భారత సావిత్రి కాంధ్రీకరణము ఈ యాంధ్రానువాదముతోపాటు సంస్కృతభారత సావిత్రియు నీ గ్రంథమునఁగలదు ఇది ఆర్ నె 447c లో వర్ణింపఁబడియే యున్నది

గ్రంథాంతమున "భావ నామ సంవత్సర శ్రావణ బహుళ ౧ శుక్రవారం నాడు యిదుగంటి రామయ భారతసావిత్రి వ్రాశినాడు తెలివైనవారు తప్పులున్నచో యేమి వ్రాశినాడని తిట్టక దిద్దేది" అని యున్నది

R No 802

Palm-leaf Size $14\frac{1}{8} \times 1\frac{1}{4}$ inches Foll 7 Lines, 7 in a page
Mode of writing is not bad and is free from mistakes Injured
Presented by the Mahārāja of Pithapuram in the year 1927–28

పుష్పబాణ విలాసము

PUSHPABĀNAVILĀSAMU

This is a Telugu rendering of the same work in Sanskrit Pērarāja-kavi, son of Vīravāmātya and grandson of Enugu Timmakavi, is the author

Complete

Beginning

శ్లో. శ్రీమద్గోపవధూ స్వయంగ్రహ పరిష్వంగేషు తుంగస్తన
వ్యామర్దాద్గళితేపి చందనరజస్యంగేవహన్ సౌరభమ్।
కశ్చిజ్జాగర జాతరాగనయన ద్వంద్వః ప్రభాతశ్రియా-
మిభ్రాంతామపి వేణునాదరసికో జారాగ్రణీః పాతునః॥

శా శ్రీమద్దోషకులాంగనా జనఘనా శ్లేషోరువక్షోరుహా
వ్యాహారోద్ధతగంధ సౌరభయుతుండై జాగరారక్తిమ
వ్యామాక్షిద్వయుఁడై ప్రభాతసుషమా వర్ధిష్ణుఁడై వేణునా
దామోదాత్తకుఁడై యొకండు మము జారాధీశుఁడై ప్రోచుతన్

End

శ్లో కాళిదాసకృతం కావ్యం పుష్పబాణవిలాసకం।
శృత్వా ఖిలాప్తస్స్వవాంఛితార్థప్రదో హరిః॥

గీ పుష్పబాణ విలాసంబు పెల్పుమీర
కాళిదాస కృతంబైన కావ్యమెవరు
మూర్తి
వాంఛితార్థ ప్రదానంబు వరలుచుండు

మాలిని రజతగిరినివాసా రమ్యకర్పూరహాసా
భుజగవరవిహారా భూరికారుణ్యపూరా।
గజదనుజవిభంగా కామినీ సన్నుతాంగా
త్రిజగదవనశీలా దివ్యహస్తత్రిశూలా ॥

Colophon

ఇది శ్రీమదుమా మహేశ్వర కరుణాకటాక్ష వీక్షాపాత్ర యేనుగు తిమ్మకవిరాజపౌత్ర వీరయామాత్యపుత్ర వాధూలస గోత్ర పవిత్ర సకల విద్వజ్జనవిధేయ పేరరాజనామధేయ ప్రణీతంబైన పుష్ప బాణ విలాసంబను శృంగారప్రబంధంబునందే కాశ్వాసము

(వి-వి)—

సమగ్రము వ్రాఁత చెడ్డది కాదు తప్పులు లేవు శైథిల్యము కలదు గ్రంథపాతములు లేవు.

ఇయ్యది సంస్కృత భాషయందుఁగల పుష్పబాణవిలాసమున కాంధ్రకృతి. తొలుత మూల శ్లోకము, ఆ క్రింద తెలుఁగు పద్యము నీరీతిఁగలవు. దీనిని ఏనుఁగు తిమ్మకవికిఁ బౌత్రుఁడును, వీరయామాత్యుని పుత్రుఁడునగు పేరరాజకవి రచించెను.

గ్రంథాంతమున "సాధారణ నామ సంవత్సరం పుష్య శుద్ధ ౧ స్థిర వాసరముకు పుష్పబాణ విలాసము ఆంధ్ర గీర్వాణమిళితంగా ముప్పిడి సుబ్బన్న వ్రాశి యేనుగ పట్టాభిరామన్నకు శ్రీ సాంబశివార్పణంగా యిచ్చెను" అని యున్నది

R No. 803

Palm-leaf Size, 18 × 1¼ inches Foll 80 Lines 6 in a page Mode of writing is good and free from mistakes Condition, good

Presented by the Mahārāja of Pithapuram in the year 1927–28

యయాతి చరిత్రము

YAYĀTICARITRAMU

Same work as that described under No 660 of the Descriptive Catalogue of Telugu MSS

Complete in 5 Āsvāsas

(వి-వి)—

ఆశ్వాసపంచక పరిమితము సమగ్రము వ్రాంత యందముగ నున్నది తప్పులులేవు శైథిల్య గ్రంథపాతములు లేవు ఇది డి. నె 660 రున వర్ణింపబడియేయున్నది

గ్రంథాంతమున "బహుధాన సం॥ర కార్తిక శుద్ధ ౧ స్థిరవాసరం వరకు కూచిమంచి పేరరాజు గారి కుమారుడు గౌరరాజు వ్రాయడమైనది" అని యున్నది

R No 804

Palm leaf Size, 15¾ × 1 inches Foll 118 Lines, 5 on a page Mode of writing is not bad, but contains mistakes injured

Presented by the Maharaja of Pithāpuram in the year 1927–28

భగవద్గీత (సటీకము)

BHAGAVADGĪTA (SATĪKAMU)

The commentary is written by Chinnamacarya, son of Annamacarya of Tāllapāka

Complete

Beginning

డైన ద్రోణాచార్యుడా! మనసంబంధమైన వార్ల లోనూ విశిష్టులెవ్వరు వారిని తెలుసుకొనుము మన సైన్యముయొక్క నాయకులను నీకు గురుతుకొరకు వారిని జెప్పెదను

శ్లో॥ భవాన్ భీష్మశ్చ కర్ణశ్చ కృపశ్చ సమితింజయః।
అశ్వత్థామా వికర్ణశ్చ సౌమదత్తిస్తథైవచ ॥

వారెవ్వరంటేను నీవున్నూ భీష్ముడున్నూ యుద్ధమందు జయించే కృపుడున్నూ అశ్వత్థామ, వికర్ణుడున్ను, సోమపుత్రుండైన

* * * *

End

యత్రయోగీశ్వరః కృష్ణో యత్రపార్థోధనుర్ధరః।
తత్రశ్రీర్విజయోభూతి ర్ధ్రువా నీతి ర్మతిర్మమ

యోగక్షేమమందైననేమి యోగీశ్వరుండైన కృష్ణుండే పక్షమందు ధనుర్ధరుండైన అర్జునుండు వుండును, ఆదికున్ను వారికి ఒప్పిదమున్ను జయమున్ను సంపదను, నీతిన్ని ధ్రువమని నాయొక్క మనస్సున గల్గు

Colophon

ఇతి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే

* * * *

ఇతి శ్రీమత్తాళ్లపాకాన్నమాచార్యుల పుత్రుండు చిన్నమాచార్యులు చేసిన భగవద్గీతార్థం సంపూర్ణం

శ్లో॥ కాయేన వాచా మనసేంద్రియైర్వా
బుద్ధ్యాత్మనావా ప్రకృతేః స్వభావాత్।
కరోమి యద్యత్సకలం పరస్మై
నారాయణాయేతి సమర్పయామి ॥

(వి-వి)—

సమగ్రము కాని మొదటి పత్రము మాత్రము లేదు. వ్రాంత చెడ్డదికాదు తప్పులున్నవి శైథిల్య మెక్కువగా గలదు. గ్రంథపాతములు లేవు

ఈ భగవద్గీత టీకను తాళ్లపాక అన్నమాచార్యుల పుత్రుడగు చిన్నమాచార్యులు రచించెను.

R No 805

Palm-leaf Size, 14½ × 1½ inches Foll 15 Lines, 6 on a page
Mode of writing is not bad. Contains mistakes and omissons, injured

Presented by the Maharaja of Pithapuram in the year 1927–28

జాహ్నవీ మాహాత్మ్యము

JĀHNAVĪMĀHĀTMYAMU.

The portion contained herein deals with the coming of Ganges to the earth, the story of the birth of Pārvati and the burning of Kāma (the god of love), etc

This was written by Laksmanakavi and was dedicated to Somēsvara worshipped at Venturu at the instance of Nandūri Kāmarāja mantri

Incomplete

Beginning

ఉ . . . . . .

. . . .

. . . . . .

భోళికిభక్తినమ్రవిధి ముఖ్యసురాళికి లోకపాళికిన్.

మ స్తుతశీలున్ శతకోటిసంఖ్యలలిత శ్లోకప్రబంధైక శో
భితరామాయణకావ్యకల్పకుని గంభీరప్రభావున్ దపః
ప్రతనిష్ఠానియతాత్మునేకవచనబ్రహ్మావతారున్ జగ
ద్ధితబుద్ధిన్ హృదయాబ్జసీమ నతి భక్తింగొల్తుంబ్రాచేతసున్.

* * * *

గీ. ఫణికులాధీశభాషిత భవ్యభావ్య
ఫక్కికాభావనిర్ణయ ప్రౌఢమతిని
ధన్యు నాకరపల్లి కోదండరాము
సద్గురుస్వామి నతిశాంతుమదిదలంతు.

సీ. రాజశేఖర చరిత్రము రసోచితముగా
నిర్మించెనేప్రౌఢ నేర్పుమెరయ

మహితతుల్యానదీ మాహాత్మ్యమే పెద్ద
రచియించె నర్థగౌరవము గొలుప
పటుచమత్కార గుంభనమొప్ప ద్రౌపదీ
పరిణయంబె జాణప్రౌఢిగాఁగ్రా
ధ్రువ చరిత్రము మహాకవిపుంగవులు మెచ్చ
కల్పించెనే కవి కౌశలమున
అతనినతులిత కవితాకృతాభిషేకు
మత్పితామహు గురు పితామహసమాన
మాననీయవచశ్శాలి మహితశీలి
లక్ష్మణామాత్య మౌళిదలంతుమదిని

క రవితేజ పార్థివేశ్వర

రసభాంతర పరిగణ్యగుణప్రభావుండును
శ్రీవత్సమహాముని వంశాభరణుండును, విద్యావాగీ
శ్వరుండును, స్వామిద్రోహార గండ జగనొబ్బగండ రాయవేశ్యాభుజంగ
సంగరార్జున సాహస విక్రమార్క సారాతిసార్వభౌమసూచక గజాంకు
శాదిమహాబిరుదాంక విరాజమానుండును, శ్రీ
వెంటూరి పురసోమేశ్వర కరుణాకటాక్షప్రసాదలబ్ధశాశ్వతసంపత్సార
స్వతసామ్రాజ్యుండును, రాజాధిరాజపూజ్యుండును, రామయామాత్య
కుమా

డు సంతుష్టుండై సమస్తశుభములు ప్రసాదించునని సము
చితప్రకారంబున నానతిచ్చు సమయంబున శ్రీ భద్రరాజు భీమయామాత్య
పుత్రుండు సప్తసంతాన స్వతంత్రుండునగు మల్లన మతీంద్రుడు నన్ను
తిలకించి

గీ. కావ్యకుశలుండు నండూరి కామమంత్రి
సకలగుణముల పెద్ద పోషకుడు
నతనియాజ్ఞాక్రమంబున కృతిరచింపు
ప్రకటచాతుర్య లక్ష్మణసుకవివర్య'

* * * *

ఆ వినుతపిండిప్రోలు వెంకటరామ మం
త్రీశ్వరుండు సుజనహితుడు నన్నుఁ
జూచి నేర్పు వెలయ సోమేశ్వరుని పేర
కృతిరచింపుమనుచు హితము దెలిపె

* * * *

శ్రీ జాహ్నవీమాహాత్మ్యంబును నా నేర్చు తెలుఁగున త్రిలింగభాషా విశేషంబున ప్రబంధంబు రచియించుటకుఁబూని శుభకరంబుగా కృతిముఖంబున కృతీశ్వరుండగు శ్రీ సోమేశ్వరస్వామికి ప్రియభక్తుడైన నందూరి కామరాజు మంత్రీశ్వరుని వంశావతారం బభివర్ణించెద

* + * *

End

ఇట్లు ముక్కంటికంటి మంటలంబడి మిడుతవడుపునం బూడిదయై యున్న వెడవిల్తుం బొడగాంచి భయవిహ్వలులై బలభేది మొదలగు దివౌకసు లాకసముననుండి

గీ. ఓపురాంతక యోరుద్ర యోమహేశ
యో హాలాహలభంజన యో శరా .

. . . . .

. . . . . .

(వి-వి.)—

అసమగ్రము. ఆద్యంతములు లేవు వ్రాఁత చెడ్డది కాదు తప్పులు మిక్కిలిగ లేవు. శైథిల్యము కలదు. నడుమనడుమఁ జాల పత్రములు లోపించినవి

ఈ గ్రంథమును లక్ష్మణకవి నందూరి కామరాజ మంత్రి యాజ్ఞానుసారముగ వెంటూరి గ్రామముననున్న సోమేశ్వరున కంకితమిచ్చినట్లు తెలియనగును. లబ్ధ గ్రంథభాగములంబట్టి యిందు గంగానది భూమి కవతరించిన విధము పార్వతీ జననము, కామదహనము మొదలయినవి వర్ణింపఁ బడినట్లు తెలియుచున్నది

R No 806

Palm-leaf Size, 18 × 1¼ inches Foll 53 Lines, 7 on a page
Mode of writing is good, and free from mistakes. Injured

Presented by the Mahaiaja of Pithapuram in the year 1927–28

నలచరిత్ర (ద్విపద).

NALACARITRA (DVIPADA)

Same work as that describe l under R No 145 ante

Incomplete

(వి-వి)—

అసమగ్రము ఆద్యంతములు లేవు వ్రాంత తిన్ననిది తప్పులు లేవు. శైథిల్యముకలదు గ్రంథపాతములు లేవు.

పూర్వోత్తరభాగద్వయాత్మకమగు నీ గ్రంథమును చక్రపురి రాఘవకవి రచించెను

ఇది ఆర్. నె 145 రున వర్ణింపఁబడినదే యున్నది

R No 807

Palm-leaf Size, 19 × 1¼ inches Foll 54 Lines 6 and 7 on a page
Mode of writing is bad and contains omissions Slightly injured

Presented by the Maharaja of Pithapuram in the year 1927–28

తారకబ్రహ్మరామాయణము

TĀRAKABRAHMARĀMĀYANAMU

The story of Rāmāyana is herein described From the colophon found at the end of āśvāsas, it is made out that Gangākavi, son of Jaggakavi, is the author

Incomplete

Beginning.

సీ . . . .

గాలినెచ్చెలి పాదుకలు ధరింప
సమవర్తి చెంగట సందడుల్ వారింప
నసురవల్లభుడు జోహారుచెల్ప
నంబోధినాయకుం డాలవట్టము పూన
మలయానిలుండు చామరమువీవ
యక్షనాయకుడు బాయని కూర్మిఁ గీర్తింప
నీశుండు కైదండ యిచ్చుచుండ

గరుడ గంధర్వ యక్ష కిన్నర నిలింప
సిద్ధ విద్యాధరాది ప్రసిద్ధ దివ్య
జనము లిరువంకలను జుట్టుకొని భజింపఁ
దామరస సంభవుఁడు వచ్చె దైత్యు కడకు.

* * * *

End

మ. ఉరువారాశి గభీరభీరహిత చిత్తోదారదారస్ఫుర
ద్వరరామాంగ వికారకారణగుణవ్యాపార పారాశరీ
శరహృత్పద్మ విహారహారదర చంచత్తార తారా సుధా
కర డిండీర పటీర హీరశర రంగద్గార! గౌరీప్రియా!

(వి-వి)—

అసమగ్రము మొదటి 18 పత్రములు లేవు చివరిదగు పంచమా
శ్వాసపు గద్య కన్పింపదు వ్రాఁత యొకమాదిరిగ నున్నది
తప్పులు లేవు కొలఁది శైథిల్యమును, గ్రంథపాతమును గలదు.

ఇందు రామాయణకథ వర్ణింపఁబడియున్నది "ఇతి శ్రీ సాంబ
శివ కరుణాకటాక్షవీక్షణ సంలబ్ధ సరస కవిత్వ వైభవ కూచిమంచి జగ్గ
యామాత్యతనూభవ సకల విద్వజ్జనవిధేయ గంగయనామధేయ ప్రణీ
తంబైన శ్రీ తారకబ్రహ్మరామాయణంబను మహాపురాణంబునందు
. శ్వాసము" అనురీతి నాశ్వాసాంత గద్యలంబట్టి కూచి
మంచి జగ్గకవి పుత్రుఁడగు గంగయకవి దీనిని రచించినట్లు తెలియుచున్నది.
ఈ గ్రంథము శివాంకితము

గ్రంథాంతమున—

"శ్రీ వెల్లజెల్లి చంద్రశేఖరాయనమః

మన్మథ సంవత్సర ఆశ్వీజ బహుళ ౧౪ మంగళవారం శ్రీ తారక
బ్రహ్మరామాయణం ప్రతినున్న క్రమానను బుద్ధవరపు జగన్నాయకులు
సంపూర్ణంబుగా వ్రాసుకొనెను

ఆ. గీ. వ్రాత తప్పువలన వాచకు లలుగక
తప్పు కలిగెనేని తగినయెడల
వలయు నక్షరములు వర్ణంబువేయుడీ
సుకవులైనవారు సురుచిరముగ.

క నాసా పావాత్తైలియఁగ
వ్రాసుట శేదనుచు నాదు వ్రాల్జూచి మదిఁగ
వేసారక కృపజూడుఁడీ
యో సూరిజనంబులార యోరిమి మీరఁగ.

క వ్రాలా సెబ్రలు తప్పులు
చాలంగలవేను శబ్ద సంగతు లెఱుఁగ
గేలిం బెట్టక తిట్టక
పోలంగా దిద్దరయ్య బుధజనులారా ! ”

అనియున్నది

R No 808

Palm-leaf Size, 14×1⅝ inches Foll 43, Lines, 6 on a page, Mode of writing is not bad Contains mistakes Injured

Presented by the Maharaja of Pithapuram in the year 1927–28

కిరాతార్జునీయము

KIRĀTĀRJUNĪYAMU

The story of the fight between Arjuna and Śiva in the guise of a hunter, is herein described From the colophon found at the end of the āsvasas, it is made out that Vēnkatrāya, son of Visvanātha Mahakavi and grandson of Dittakavi of Venturupalli, is the author

Incomplete

Beginning:

గీ స్థలవిశేషమొ జాహ్నవీజల మహిమయొ
శివుని మంత్రప్రభావమో చెప్పనం . .
. . . .
నర్ధ నారీశ్వరాకృతి నతిశయిల్లు.

శా. అని యీరీతిని కాశికానగరమాహాత్మ్యంబు వర్ణింపుచుఁ
. . . . . నుత్సాహంబు సంధిల్లగా
గనియెఁ ధీరథరాజిరాజిత తురంగ రంగమద్వేల వే
గని రాజా . . . పొంగుచుఁ.

వ. ఈ ప్రకారంబున గంగానదిం గనుంగొని కృతనమస్కారుండై యవగాహన . . . .

* * * *

End

క నరనారాయణులనగా
నరుదారగ బదరికాశ్రమాంతరమున మీ
రిరువురును బ్రాణసఖులై
చిరకాలము ఘోరతపముచేసిన ధన్యుల్

* * * *

శ్రీ . . .

. .

అనిన ముక్కంటికరుణాకటాక్షు
మెసగ నమ్మంత్రముపదేశ మొసగినపుడు

(వి-వి.)—

అసమగ్రము మొదలు తుది లేవు ప్రతి చెడ్డది కాదు శైథిల్య మధికము తప్పులు కలవు గ్రంథపాతములు లేవు

ఇందు కిరాతవేషధారియగు నీశ్వరునకును, అర్జునకును జరిగిన యుద్ధము మొదలగు విషయములు వర్ణింపఁబడియున్నవి "ఇతి శ్రీ వెణ్ణురుపల్లి దిట్టకవి పౌత్ర విశ్వనాథ మహాకవి పుత్ర వినయవిద్యాధౌరేయ వెంకటయనామధేయ కవిప్రణీతంబైన కిరాతార్జునీయంబను మహాప్రబంధంబునందు . శ్వాసము" అను నాశ్వాసాంతగద్యలంబట్టి దీనిని రచించినయతఁడు వెణ్ణురుపల్లి వెంకటయ్యయని తెలియుచున్నది

R No 809

Palm leaf Size, 12¼ × 1⅛ inches Fol 23, Lines 6 on a page Mode of writing is good, but not free from mistakes Good

Presented by the Maharaja of Pithapuram in the year 1927-28

శ్రీరామస్తవరాజము

ŚRĪRĀMASTAVARĀJAMU

Same work as that described under R No 5 ante

Incomplete

Beginning

సీ శ్రీ వేదవేదాంత సిద్ధాంత సారసం
పణవమంత్రలయాఖ్య రాజయోగ
లక్ష్యపరానందలహరితన్మయమానస
పోనరీ భావనవిస్మయాత్మ

మంత్రోపదేశసామర్థ్యదేశికశిరో
మణి ధేనుకొండ తిమ్మగురుప్ర
సాదసాక్షాత్కార సత్యపరబ్రహ్మ
విద్యాధురంధర విజయలక్ష్మీ
సకలసామ్రాజ్యలక్ష్మిని సౌఖ్యలక్ష్మి
నిత్యలక్ష్మిని గైకొని నిర్మలముగ
శ్రితజనానందవృద్ధి లక్ష్మీకరముగ
వెలయు మల్లనయోగీంద్ర విభుని దలతు

గీ మల్లికార్జునవరమున మంజులాంశ
నారదానుగ్రహంబున నభముపలుకు
తిమ్మగురురా . . . పరాముఖ క్తియునిదియె
యుచితగుణసాంద్ర మల్లనయోగిచంద్ర.

* * * *

ఉ శ్రీగిరినాథు సద్వరముచే జనియించితి రామగొల్చితిన్
శ్రీగురుతిమ్మనారదుల శిష్యుడనై పరమాత్మ తత్త్వవి
ద్యాగురుమూర్తినై యభయదానములందితి సభ్యవారిచే
యోగరహస్య శాస్త్రములు యుక్తిగజేసితి కృష్ణమీదయన్.

మ ధరలోసద్గురుసాంప్రదాయుడగు దత్తాత్రేయయోగీంద్రుచే
పరమానందమునీంద్రు డాత్మగురుడై బ్రహ్మస్వరూపోపదే
శరమణ ధేనువకొండ తిమ్మనికినిచ్చుల్ మెచ్చుగానిచ్చియా
పురుషశ్రేష్ఠుని పూర్ణబోధను జగత్పూజ్యుండనైయుండు యి
ట్లరయన్ ముమ్మడి రాజకృష్ణ ఘనమల్లా ! ముక్తికాంతాప్రియా !

* * * *

End.

మ. శరణంబెంతపరాకు దేవయిదుగో సంసారతాపత్రయం
బురువైవచ్చెను నింకమా కెవరు దిక్కున్నారు నీవిప్పుడే
మరినన్నోమలు నూరునొంటనగు సామ్యంబౌనదెట్లన్న నెం
దరిమున్ బ్రోచితొ నేడు దబ్బరవి కృష్ణా ! ఆపదుద్ధారకా !

శా. కాళిందీనదిచెంత నీవు మురళీగానంబు సేయంగనా
వేళంగాంతలు మోహమంది పగతో వెంటాడనేమంటివో
తాళంజాల . . . .
. . . .

(వి-వి.)—

అసమగ్రము వ్రాఁత తిన్ననిది తప్పులు చాలఁగలవు గ్రంథపాతములు గలవు శైథిల్యము లేదు

ఇయ్యది ఆర్ 809 రున వర్ణింపఁబడియేయున్నది ఆ ప్రతియందు లేనిపద్యములు కొన్ని గ్రంథాదినిందుండుటయే యుందలి విశేషము

R No 810

Palm leaf Size, 15¼ × 1¼ inches Foll | 30 Lines 5 and 6 on a page, Mode of writing is good but contains mistakes Injured

Presented by the Maharaja of Pithapuram in the year 1927-28

సప్తతాళప్రదీపిక

SAPTATĀLAPRADĪPIKA

Some of the principles of the art and science of music and dance are herein described. The name of the author is not known

Incomplete

Beginning

నవవినాయక తాళచరీ.

తియత్త - తాయిత్త—తయితయి + తేయితేయిత్త తేయిత్తతై + తేయితేయిత్తతై తేయితేయిత్త + తేయితేయిత్త + తేయిత్త + తేయిత్త + తేయిత్త + తేయిత్తతై + శ్రీ.

తేయితేయిత్త తేయిత్తతై + తేయితేయిత్త + తేయితేయిత్త + తేయిత్త + తేయిత్త + తేయిత్త + తేయిత్తతై.

శ్లో. విరాటనగరే రమ్యేవసన్నంతః పురేపురా ।
ఉత్తరామర్జునః ప్రాహ నమస్కృత్యపురందరమ్ ॥
ఉత్తరేపరితుష్టోఽస్మి భక్త్యాశుశ్రూషయాతవ ।
శ్రుణుష్వేంద్రోదితాంవక్ష్యే సప్తతాళప్రదీపికామ్ ॥

End

శతేపంచాశదితిన్యాయేనతస్మిన్ చతురశ్రకాలేష్వ్యశ్రకాలస్యాపి సత్వాత్స ఏకతాళ ఇతిజ్ఞాతవ్య ఇత్యభిప్రాయః సయథా—సప్తతాళప్రదీపికా సమాప్తా . . . .

మధ్యమావతి.

తలిరుపదములకు నెఱఁగదవరదుండ
అలిగిన పనిదెలుపుము తిసరమిదుగా ।

మిశ్ర కాంభోది.

గురువరదుండు పరిపరివిధములకరుణను
ధరవెలయంగ జనులకు వరవరము

(వి-వి)—

అసమగ్రము ఆద్యంతములు లేవు వ్రాత తిన్ననిది. శైథిల్యము కలదు తప్పులున్నవి గ్రంథపాతములు లేవు

భరతతాళ స్వరూపమిందు గొంత వివరింపబడియున్నది

ఆద్యంతములందు భరతవిషయమున్నను, నడుమ ఇంద్రప్రోక్తమగు తాళలక్షణమర్జునుడు విరాటనగరమున నుత్తరకు బోధించినట్లుగానున్న నృత్తతాళ ప్రదీపికయను సంస్కృత గ్రంథము సంస్కృత వ్యాఖ్యతోగలదు

R No 811

Palm-leaf Size, 17 × 1½ inches Foll 58 Lines, 5 and 6 on a page
Mode of writing is good but contains mistakes Injured
Presented by the Maharaja of Pithapuram in the year 1927–28

(a) వైజయంతీ విలాసము

VAIJAYANTĪVILĀSAMU

Foll No 110

Same work as that described under R No 350 ante

Incomplete

(వి-వి)—

అసమగ్రము వ్రాత తిన్ననిది తప్పులు కొలదిగ నున్నవి. శైథిల్యము కలదు

ఇది ఆర్ నె 350 రున వర్ణింపబడియేయున్నది గ్రంథాంతమున "సర్వజిత్తు నామసంవత్సర ఆశ్వీజ శుద్ధ ౧౫ సరికి విప్రనారాయణ చరిత్ర పూర్వప్రతి నల్లజెర్ల వెంకన ప్రతినున్న క్రమానను, నెలకంటి సర్రాజు కుమారుడు రామయ్య ఖాసాకు సంపూర్ణముగా వ్రాశెను" అనియున్నది.

(b) కుచేలోపాఖ్యానము

KUCĒLŌPĀKHYĀNAMU

Foll No 56a, 97b

Same work as that described under R No 156 ante.

Complete

(౨-౨)—

సమగ్రము వ్రాత తిన్ననిది శైథిల్యము కలదు తప్పులు కలవు. గ్రంథపాతములు లేవు

ఇది ఆర్ నె 156 దున వర్ణింపఁబడినది గ్రంథాంతమున "సర్వజిత్తునామ సంవత్సర పుష్య శుద్ధ ౧౨ శనివారం సరికినెలకంటి సన్రాజు కుమారుడు రామయ్య లోకమెచ్చు భావానక్కరాజు కుమారుడు వెంకట్రాజు వ్రతినున్న క్రమానను తన ఖాసాకు సంపూర్ణంగా వ్రాశెను" అని యున్నది

(౦) నిజలింగ చిక్కయ్య కథ (యక్షగానము)

NIJALINGACIKKAYYAKATHA

Foll 98*a*, 118*a*

Written in the form of Yakṣagāna describing the story of Nijalinga Cikkayya, a devotee of Siva The author Nimmanātha, son of Peduparthi Parvatalinga, dedicated this to God Kālikēsvara worshipped at Cuṇḍi

Complete.

Beginning

ఉ॥ శ్రీగురుదేవు సత్కృపను చేసి సదాశివు గొల్చి సర్వవి
ద్యాకరుడైన భాసురగజాననదేవు భజించి మించి వే
వేగమె సత్కవీశ్వరుల వేడుకవారి యనుజ్ఞ చేతనే
చారు ? గణింతు జాణకవిసంఘములన్మదమందలెన్నగా

అని కృతీశ్వరుండైన కలికేశ్వరస్వామినింగూర్చి యేమనుచున్నాడు

* * * *

పుష్పకేలను యిర్రియాలను . . . . ను,
జడలు మేటను యిర్రికేలను (?) గలుగు శ్రీ కలికేశ్వరునకు
హరియు శస్త్రము అజినవస్త్రము, అసమనేత్రము
యిరవు గాత్రముగల్గు శ్రీ కలికేశ్వరునకు. ?

అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన నిజలింగ చిక్కయ్య కథ యను యక్షగానంబునకు కథాక్రమం బెట్టిదనిన—

* * * *

End

నాసమయంబున నాసదాశివుఁడు
భాసురంబైన పుష్పకము తెప్పించి
చికరన్న మొదలైన శివభక్తవరుల
నెక్కించి బ్రహ్మ . . . గొలువ,
వ్యాసవాల్మీకాదివరులు . . .
. . . .
జేరిసేవింపంగ సిద్ధులుబొగడ

* * * *

ఎలమితో లోకంబునేలుచునుండె.

* * * *

నని చతుర్దశ భువనాధీశుపేర
వినుతవేదాగమ వేద్యునిపేర
పంచవింశతితత్త్వోపాధిదేహత్ర
యాంచిత యస్తోత్ర యక్లేశరహిత
సగుణనిర్గుణ తత్త్వ సచ్చిదానంద
గగనరూపుడు చుండి కలికేశుపేర
సారశ్రీ పిడుపర్తి చతురకవిత్వ
పారాయణుండు పర్వతలింగ సుతుడు
నెరజాణుడనుపేర నిమ్మనాథుండు
చిరతర నిజలింగ చికరయ చరిత
అనుపమప్రీతిచే యక్షగానంబు
రచియించి మీకు సమర్ప . . .
ధరనొప్ప నాచంద్రతారార్కముగను

(వి-వి.)—

సమగ్రము వ్రాఁత తిన్ననిది తప్పులు చాలఁ గలవు కొలఁదిగ గ్రంథపాతములును, శైథిల్యమును గలవు

ఇందు నిజలింగ చికరయ్య యను శివభక్తుని చరిత్రము యక్షగానరూపముగ వర్ణింపఁబడినది దీనిని పిడుపర్తి పర్వతలింగసుతుఁడగు నిమ్మనాథుఁడు రచియించి, చుండి గ్రామమునఁగల కలికేశ్వరున కంకితము చేసెను.

గ్రంథాంతమున—

“ విరోధినామ సంవత్సర నిజవైశాఖ శుద్ధ ౧౦ శె రోజున నిజలింగ చిక్కయ్య కథ యక్షగానంబు సంపూర్ణంగాను, రావిపాటి శేషాద్రి ప్రతినన్న క్రమానను శ్రీ సాంబశివార్పణంగాను నెల్కంటి రామయ్య వ్రాసెను ”

అని యున్నది

R No 812

Palm-leaf Size, 14¼ × 1⅝ inches Foll 27 Lines, 7 on a page Mode of writing is not bad and free from mistakes Injured

Presented by the Mahārāja of Pithapuram in the year 1927–28

(a) రుక్మాంగద చరిత్ర

RUKMĀNGADACARITRA

Foll 1a–23a

Same work as that described under R No 128

Incomplete

Beginning

ఉ శ్రీమయ పత్రముల్ జడలఁ జెల్వగునభ్రతరంగిణీకణ
స్తోమము పుష్పముల్ ఫలము సోముఁడునై పొలుపొందు పార్వతీ
కోమలదేహవల్లి పెనఁగొన్న సమంచిత దక్షవాటికా
భీమయదేవకల్పక మభీష్టఫలంబులు మాకు నీవుతన్.

చ. కలశపయోధికన్య మృదుగండమరీచుల నీడఁజూచుచున్
తిలకము కమ్మకస్తురి ప్రదీప్తముగా గొనగోరదిద్దు ను
త్పలదళమేచకద్యుతి కదంబ శరీరుఁడు మాధవుండు ని
చ్చలు కరుణాకటాక్షముల సన్నుతితో మముఁ బ్రోచుగావుతన్.

* * * *

End

విశేషఫణిభూషణా । వినుతభక్తి సంతోషణా
ప్రశస్త మృదుభాషణా । ప్రబలదుఃఖసంశోషణా
త్రిశూలవరధారణా । త్రిపురదైత్య సంహారణా
. . . . నిశితవైరి శిక్షుండనా

Colophon

ఇతి శ్రీమత్పార్వతీశ్వరప్రసాదలబ్ధకవితాసమగ్ర పోతయామాత్య పుత్ర సకల జనానందవర్య ప్రౌఢకవి మల్లనార్య ప్రణీతంబైన రుక్మాంగదంబను మహా పుణ్యకథయందు రుక్మాంగ . . . శౌనకాది మహామునులకు . . నవనీశ్వర . పుణ్య వ్రతోపదేశంబు సేయుండని ప్రార్థించుటయు నయ్యోగీశ్వరు లేకాదశీ మాహాత్మ్యంబు . . చెరిగాచినదనుటయు, నాబాలవృద్ధ సహితం బంధు ప్రథమాశ్వాసము

(బి-బి)—

అసమగ్రము ప్రథమాశ్వాసము మాత్రము కలదు వ్రాంత చెడ్డదికాదు తప్పులు లేవు గ్రంథపాతములు శైథిల్యము మిక్కిలి కలవు

ఇది ఆర్ నె 128 రున వర్ణింపబడియే యున్నది

(b) హరిశ్చంద్రోపాఖ్యానము
HARIŚCANDRŌPĀKHYĀNAMU

Foll 26a–118a

Describes the story of king Hariscandra By Virasarabhakavi

Date of transcription—Saturday, the 1st day of bright fortnight of the month of Adhika Vaisākha in the year Sādhārana

Name of the scribe—Gangādharuni Kāmayya

Complete in 5 Āsvāsas

Beginning

వ. అనవరత శోభన పరంపరాభివృద్ధి యగునట్లుగా నారచియింపన్ బూనిన హరిశ్చంద్రోపాఖ్యానంబను మహాప్రబంధంబునకు కథాసంవిధానం బెట్టిదనిన—

ఉ. శ్రీతరుణీమనఃప్రియ దశేషవిశేషసమస్తధారుణీ
జాతలతాగుళుచ్ఛ విలసత్ప్రసవప్రబలోగ్రసౌరభో
పేతదిగంతరాళము కృపీట భవప్రభవాభిరామమై
ద్వైతవనంబు సాధువినుతంబగు నీధరణీతలంబునన్.

ఉ. ఆవనవాటియందు సముదంచిత కల్ప మహీరుహప్రభా
భూవినుత ప్రదీప్తనద పుష్పశలాటు ఫలావళీయుత
శ్రీవిభవంబు మానిసుర సిద్ధనగేశమనఃప్రమోదవీ
థ్యావళిబంధురంబగు విశాలకసాలము గల్గునెంతయున్

* * * *

End

మాలిని సలలితశుభవాదా సామగానప్రమోదా।
కలుషభయవిఘాలా ఖండితారీంద్రజాలా।
జలజరిపుకిరీటా జాహ్నవీతోయజూటా।
చలిత కరకురంగా సర్వభూతాంతరంగా।

Colophon

ఇది శ్రీమత్సదాశివ కరుణాకటాక్షలబ్ధ కవితావిధేయ వీరశరభ నామధేయ ప్రణీతంబైన హరిశ్చంద్రోపాఖ్యానంబను మహాప్రబంధము నందు సర్వంబును పంచమాశ్వాసము సమాప్తము

(వి-వి)—

సమగ్రము కాని కృత్యవతరణిక లేదు వ్రాంత మంచిది తప్పులు లేవు శైథిల్యము చాల గలదు. గ్రంధపాతములు లేవు

ఇయ్యది యైదాశ్వాసముల ప్రబంధము. ఇందు సత్యవ్రతుఁడగు హరిశ్చంద్రుని చరిత్రము వర్ణింపఁబడియున్నది. వీరశరభ కవి దీనిని రచించెను

గ్రంథాంతమున—"సాధారణ నామ సంవత్సర అధిక వైశాఖ శుద్ధ ౧ స్థిరవారంవరకు గంగాధరుని కామయ్య వ్రాసుకున్న హరిశ్చంద్రోపాఖ్యానం అయిదు ఆశ్వాసములు సంపూర్ణంగా వ్రాసుకునెను

వ్రాత తప్పువలన వాచకులలుగక
తప్పు కలిగినేని తగినయెడల
వలయు నక్షరములు వర్ణించి తెల్పుడీ
సుకవులైనవారు సురుచిరముగా"

అనియున్నది.